


TELUGU

Volume Seven

# THE Voice of Truth
# సత్యవాణి
# INTERNATIONAL


ఆశ్చర్యకరుడైన దేవుడు
పేజీ-5

క్రీస్తు దేవుడైయున్నారు
పేజీ-15

ఎవరు పాపం చేస్తారు?
పేజీ-22

అబద్ధ బోధకులు
పేజీ - 24

క్రైస్తవులు కాని కొందరు
పేజీ-67

బిడ్డలపై స్త్రీ ప్రభావము
పేజీ - 36

రెవరెండ్ ఎందుక్కాడు?
పేజీ - 56



వోయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్
పోస్టుబాక్సు నెం. 80, కాకినాడ. ఆం.ప్ర. 533 001

# The Voice of Truth International

## A Word . . .

I Corinthians 12:7-11 lists special gifts of the Holy Spirit given by the laying on of the Apostles' hands. Verse 11 says these gifts were distributed by the spirit, "...as He wills."

To whom would the Spirit have chosen to given the miraculous gift of faith? Surely, to those who by their own commitment and dedication would have naturally grown as leaders in faith.

To whom would the Spirit have chosen to give the miraculous gift of Knowledge? Surely, to those who by their own commitment and dedication would have naturally grown as leaders in knowledge by a sincere, diligent, and continual searching of God's word. The purpose of this magazine is to encourage that type of study and knowledge.

*The Churches of Christ Salute you. (Romans 16:16)*


The Voice of truth International is published by Churches of Chirst, under the non-profit World Evangelism Foundation, U.S.A.

వాయిస్ ఆఫ్ ట్రూత్ (సత్యవాణి) ఇంటర్నేషనల్

***Telugu Edition***
***Managing Editor : Joshua Gootam***
***P.O. Box-80, Kakinada.***
***A.P. - 533 001, India.***


Reader's requests for articles on particular subjects will be considered. Comments and suggestions regarding the content and appearance of the magazine will be appreciated. Our goal is to strive for excellence.


## Staff :

***Editor-In-Chief :*** J.C. Choate
***Managing Editor :*** Byron Nichols
***Layout Editors :*** Betty Burton Choate, Barbara A. Oliver
***Art Consultant :*** Steven B. Choate
***Computer Consultant :*** Bradley S. Choate
***Promotion :*** Colin McKee, Bobby Tillman, Sudhir Mendiratta, Dale Grissom, Don Hinds, Oran Rhodes, Mark Posey Buck Davenport, James Warren

## Writers :

George Akpabli
W.T. Allison
O.P. Baird
Leon Barnes
Wayne Barrier
Roay Beasley
V.P. Black
Maxie B. Boren
T. Pierce Brown
Ron Bryant
Salvador Cariaga
Jack W. Carter
David Chadwell
Frank Chesser
Betty Burton Choate
Jeril Cline
Charles E. Cobb
Glenn Collery
Willard Collins
Owen Cosgrove
Sunny David
Jerry Davidson
Hans Dederscheck
David Deffenbaugh
Clarence Deloach, Jr.
Roger Dickson
Bobby G. Dockery
Earl Edwards
Demar Elam
Reuben Emperado
Garell L. Forehand
Royce Frederick
E. Claude Gardner
R. Gnanasundaram
Mark Hall
Gary C. Hampton
Jack Harriman
W. Dauglass Harris
Ray Hawk
Gordon Hogan
Tom Holland
Wayne Jackson
Ancil Jenkins
Dan Jenkins
Jerry Jenkins
Jimmy Jividen
Dayton Keesee
Tom Kelton
Dalton Key
Michael L. King
Mack Lyon
Avon Malone
Cecil May, Jr.
Bill Mc Farland
Don McWhorter
Jane McWhorter
Hollis Miller
Wayne Miller
Tim Nichols
Bill Nicks
Fenter Northern
Don L. Norwood
Basil Overton
Frances Parr,
Max Patterson
David Pharr
Harvey Porter
G.F. Raines
Eulene Ramsey
John Thiesen
Betty Tucker
Ken Tyler
Don W. Walker
Tex Williams
Willeam Woodson

# విషయ సూచిక


**దేవుడు**

ఆశ్చర్యకరుడైన దేవుడు ........................ 5
నాస్తికుల విశ్వాసము ........................ 9
దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు? ........................ 62
దేవుని కృప ........................ 81
క్రీస్తు సృష్టింపబడెనా? ........................ 98

**ఋజువులు**

అద్భుతమైన పరిశుద్ధ గ్రంథము ........................ 11
బైబిలు పఠనం ........................ 14
యేసుక్రీస్తు దేవుడైయున్నారు ........................ 15
వారు ప్రభువు శబ్ధము వినిరి ........................ 17
ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు ........................ 18
క్రీస్తు రక్తం ........................ 88

**క్రైస్తవ జీవితం**

విశ్వాస ద్వారము ........................ 20
ఎవరు పాపం చేస్తారు? ........................ 22
మౌనంగా రాజీ ........................ 23
విశ్వాసము ద్వారా కృప ........................ 86

**హెచ్చరికలు**

అబద్ధ బోధకులు ........................ 24
తంద్రిచిత్తము జరిగించుము ........................ 26
గృహనిర్వాహకత్వము ........................ 28
క్రైస్తవులు కాని కొందరు ........................ 67
మీరు ఎవరి సంబంధులు? ........................ 71

**సంఘము**

మొదటి శతాబ్ధపు క్రైస్తవులు ........................ 30
సంఘము యొక్క ప్రాముఖ్యత ........................ 31
క్రైస్తవ ఐక్యత యొక్క శక్తి ........................ 32
సంఘమును ఎప్పుడు కించపరచవద్దు ........................ 84
మార్పులేని సంఘము ........................ 94

**క్రియలో క్రైస్తవ్యం**

విధేయులే రక్షింపబడుదురు ........................ 35

బిడ్డలపై స్త్రీ ప్రభావము ........................ 36
నీవు వినుచున్నావా? ........................ 72
మూడు, నాలుగు తరములు ........................ 38
బాలుడు నడువవలసిన త్రోవ ........................ 39
కుటుంబ విలువలు ........................ 40

**క్రైస్తవారాధన**

నీవు, నీ ఆరాధన ........................ 41
ప్రభురాత్రి భోజనం ద్వారా ఆరాధన ........................ 42
ఆరాధన ఒక అలవాటా? ........................ 44
ప్రవేశద్వారము కొరకు ప్రార్థించుడి ........................ 45
విగ్రహారాధన ........................ 64

**బైబిలు వ్యక్తులు**

ఇస్కరియోతు యూదా ........................ 47
మత్తయి అనుపేరుగల మనుష్యుడు ........................ 49
యోబు యొక్క మాదిరి ........................ 51
దేవునిచే విడిచిపెట్టబడినవారు ........................ 52

**ప్రత్యేక అంశములు :**


దేవుడు మనతో ఎట్లు మాట్లాడుచున్నారు? ........................ 54
రెవరెండ్ ఎందుక్కాదు? ........................ 56
నీ జీవితంలో ఆఖరి రోజు ........................ 57
సత్యము స్వాతంత్ర్యము ........................ 96
దేవుని రాజ్యము ........................ 61
ఇది మీకు తెలుసా? ........................ 70
రాజ్యము యొక్క విలువ ........................ 91

**Sermon Outlines**

విధవరాలి కానుక ........................ 74
ఏ అధికారము వలన నీవు...? ........................ 78
ఈనాడు ........................ 59

**Poems & Features**

Times of Stillness ........................ 10
Silent Compromise ........................ 27
What is sin? ........................ 29
My Child ........................ 46
What Christ Said ........................ 60



# *WHAT MUST I DO TO BE SAVED?*

*J.C.CHOATE*

*EDITOR -IN- CHIEF*

Regardless of what one may do in life or how good his morals may be, there is no substitute for facing the question, **"What Must I Do To Be Saved?"** and then responding to it. Paul says that one is a sinner (Romans 3:23; 5:8), and will remain accountable until he is saved from his past sins. Since he cannot save himself he must comply with the Lord's terms of pardon. God sent his Son to die to make salvation possible (John 3:16,17). Christ shed his blood that one might have forgiveness of his sins (Ephesians 1:7). It is that simple.

But again, **What Must I Do To Be Saved?** *Is there something to do?* If so, what? One way to answer this question is to go to the words of the Lord. Jesus said, *"He that believeth and is baptized shall be saved; but he that believeth not shall be damned"* (Mark 16:16). Again, he said, *"... Thus it is written, and thus it behoved Christ to suffer, and to rise from the dead the third day. And that repentance and remission of sins should be preached in his name among all nations, beginning at Jerusalem"* (Luke 24:46). Jesus further stated we must confess Him before men i fwe are to be confessed by Him to the Father (Matthew 10:32).

Another way to answer that question is to go to the inspired writers. Paul said, *"So then faith cometh by hearing, and hearing by the word of God"* (Romans 10:17). The Hebrew writer declared that *"without faith it is impossible to please God"* (Hebrews 11:6). Then Peter declared, *"... Repent, and be baptized every one of you in the name of Jesus Christ for the remission of sins, and ye shall receive the gift of the Holy Ghost"* (Acts 2:38). When Saul asked what he should do (having become a believer, confessing the Lord, and showing his penitence),

he was told, *"And now why tarriest thou? arise, and be baptized, and wash away thy sins, colling on the name of the Lord"* (Acts 22:16).

Then take a look at the 11 cases of conversion found in the book of Acts as recorded in Acts 2,3,8,9,16, and other chapters. You will see in each case that the gospel was preached, and the hearers believed, repented of their sins, confessed their faith in the Lord, and were baptized for the remission of sins.

To simplify the conditions of salvation, and to help us understand them in a logical way, the commands have been called steps. **Step 1** : hear the gospel; **step 2** : believe it; **step 3**; repent of one's sins; **step 4**; confess Christ as being the Son of God; **step 5** : be baptized for the remission of sins.


It is further explained that these steps put one into Christ and his church where he is saved from his past sins and is now a child of God (1 Corinthians 12:13; Colossians 2:14; Galatians 3:26,27).

Another way of explaining salvation is by showing the new birth, or spiritual birth, which takes place when one obeys the Lord (John 3:3-5). When the truth - God's seed - is planted in one's heart, it conceives, and lead that person to be immersed in water - baptized - *born of water and the Spirit* (John 3:5; Romans 6:3,4; 2 Corinthians 5:17), to come forth as a new creature in Christ.

The Bible teachers that Jesus died on the cross, was buried in a tomb, and was resurrected on the third day (1 Corinthians 15:1-4). Paul says in Romans 6:17, 18 that *we obey a form of that doctrine* when we die to our sins, are buried with the Lord in the waters of baptism, and are raised form that watery grave to walk in newness of life. Thus, when one obeys the Lord, in his very acts of obedience he is saying that he believes in the death, burial and resurrection of Christ, and he is figuratively re-enacting that death, burial, and resurrection. Again, read Romans 6 closely.

So then who can be saved? *Any one who is old enough to hear and understand the truth, who believes it with all of his heart, turns away from his sins, confesses Christ before men as being the Son of God, and is baptized for the remission of his sins.*

But what about the grace of God? Paul says we are saved by grace through faith (Ephesians 28:9). This means the Lord has provided salvation, and through or fatih we are to obey him so that we may be saved. In the end it will be by the grace of God that we are saved - if we are saved - since we can never obey enough commands or earn enough merit by our good works to be saved. At the same time we must remember that *even God's grace cannot save us if we refuse or fail to obey His commands.*



# WE NEED YOUR HELP

*Byron Nichols*
*Managing Editor*

We possibly need to make it more clearly undrstood that The Voice ofTruth International is not a business venture or enterprise - IT IS A WORK OF THE CHURCH. And like most any other work of the church, this particular work needs the help and cooperation of many.

Let me share with you some ways that you can assist in the progress of this work.

1. **Write and let Bro. Joshua Gootam know of how the magazine has helped you or others.** It is important for us to know in what way(s) the magazine is important to you. This helps us to know what we are doing that is helpful and needed.

2. **Offer your suggestions for ways that we can improve the magazine.** Obviously we cannot please everyone totally, but we want to provide the kind of publication that you desire and that will further the cause of Christ. If there are changes that could be made which would bring about improvement, we would like to know of them. Please bear in mind that cost is always a factor in our decisions. We cannot afford to increase our expenses, and we would love to be able to reduce them.

3. **Encourage your congregation to support this work.** A growing number of congregations are seeing the need to help in this special effort

to proclaim the word of God around the world, but the assistance of many more is needed. Just Rs. 25.00 per month is a great help and encouragement. We can even make copies of each issue available to congregations for their own use when they become regular monthly supporters. Write or call about this.

4. **Show the magazine to committees on missions, outreach, and visitation.** Encourage those involved to ask that the congregation get a supply of each issue for use in those areas of work. This magazine is of such a nature that it can be and is being used quite effectively in a number of different ways.

5. **Pray for this work.** Please pray fervently for those of us who are directly involved with, and responsible for, this very special teaching endeavor. Pray for our writers; they are so very important. Pray for all who have access to the magazine, that they will be receptive to God's Word. Pray that many, many more will also be able to receive TVOTI soon, so that they too may have the opportunity to benefit eternally from this work. Pray that many more congregations and individual Christians will become active participants in this venture. Pray both privately and publicly for this work. Public prayers have the benefit of not only asking God's blessing, but also of bringing the matter to the attention of all those who hear the prayers.

6. **Tell others about TVOTI.** Take advantage of any opportunity to inform others, Christians or non-christians, about the magazine. This is certainly not the only good work being done by the church today, but I honestly believe that it is indeed a good work, one that is providing quality teaching material which is helping a great many people, and one that is deserving of being publicized so that more and more folks are made familiar with it.

**Please prayerfully select one or more means of using your Christian influence in behalf of this worthy effort to proclaim Christ to the multitudes.**

# ఆశ్చర్యకరుడైన దేవుడు

## (The Amazing God)

*Joshua Gootam*



దేవుడు ఆశ్చర్యకరుడు, వయస్సు లేని వాడు, సర్వాంతర్యామి, మరియు సర్వశక్తిమంతుడు, సర్వజ్ఞుడు ఆయనకు పరిధులు లేవు. యెషయా 40 : 25,26 వచనాల్లో ఆయన తన్ను గూర్చి ఇట్లు చెప్పుకొనుచున్నారు. "నీవు ఇతనితో

సమానుడవని మీరు నన్నెవనికి సాటి చేయుదురు? అని పరిశుద్ధుడడుగుచున్నాడు. మీ కన్నులు పైకెత్తి చూడుడి, వీటిని ఎవడు సృజించెను? వీటి లెక్క చొప్పున వీటి సమూహములను బయలుదేరజేసి వీటన్నిటికిని పేరులు పెట్టి పిలుచువాడే గదా. తన అధికశక్తి చేతను, తనకు కలిగియున్న బలాతిశయము చేతను ఆయన ఒక్కటియైనను విడిచి పెట్టడు".

మానవునివలే దేవుడు కూడ అనిశ్చయుడు, అస్థిరుడై యుంటే ఈ ప్రపంచము భయంకరమైనట్టి దైయుండును. అందుకే "నేను మీ మధ్య పరిశుద్ధ దేవుడను గాని మనుష్యుడను కానని" ఆయన సెలవిచ్చు చున్నారు (హోషేయ 11:9). "సైన్యముల కధిపతియగు యెహోవా పరిశుద్ధుడు, పరిశుద్ధుడు, పరిశుద్ధుడు. సర్వలోకము ఆయన మహిమతో నిండియున్నది'' (యెషయా 6:3). ఆయన పరిమితి లేనివాడు, నిత్యుడు, మార్పు జెందని వాడు గనుక ఆయన సృష్టించిన సృష్టికి ప్రత్యేకంగా యుండువాడు.

దేవుని గూర్చి ఆలోచించడం, ఆయనను ధ్యానించడం కంటే మానవుడు చేయగలిగిన ఉత్కృష్టమైన పని మరి యొకటి ఉండదు. దేవుడు ఆశ్చర్యకరుడు గనుక ఆయనను గూర్చి యున్న సంగతులన్నిటిలోను ఆయన తత్వం ప్రతిబింబించుచున్నది.

## ఆశ్చర్యకరమైన కుమారుడు

యేసుక్రీస్తు దేవుని ఆశ్చర్యకరుడైన కుమారుడు. ఆయన సాటిలేనివాడు. మత్తయి 16:16లో క్రీస్తును గూర్చి పేతురు ఒప్పుకొన్నది ఖచ్చితం. యధార్థం. "నీవు సజీవుడవైన దేవుని కుమారుడైన క్రీస్తువు" అని పేతురు ఆయనను గూర్చి ఒప్పుకొనెను. ఈ మాటలు మోషేను గూర్చి గాని, ఏలియాను గూర్చిగాని, బాప్తిస్మమిచ్చు యోహానును గూర్చి గాని చెప్పబడలేదు. వారు మానవ మాత్రులే గాని సజీవుడగు దేవుని కుమారుడైన క్రీస్తు కారు. నజరేయుడైన యేసుక్రీస్తు ఒక్కడే దేవుడి అద్వితీయ కుమారుడైన క్రీస్తు.

యేసుక్రీస్తు ఎంతో ఆశ్చర్యకరుడు. ఆయన ఎన్నడు ఒక పుస్తకమైనను వ్రాయలేదు. ఆయన వంగి నేలమీద ఏదో వ్రాసినట్లే రికార్డు ఉన్నది గాని ఆయన ఒక పుస్తకం గాని, పత్రికగాని వ్రాయలేదు. అయినను ప్రపంచములో యున్న గ్రంధాలయాలన్నీ ఆయనను గూర్చి వ్రాయబడిన పుస్తకాలతో నిండియున్నవి. ఆయనఎన్నడు ఒకపాటనుగాని, పద్యాన్ని గాని వ్రాసియుండలేదు. అయినను ఆయనను గూర్చి వ్రాయబడినన్ని పాటలు, కీర్తనలు, పద్యాలు, మరెవనిని గూర్చి వ్రాయబడి యుండలేదు. ప్రపంచంలోని కోట్లాది పద్యకారులకు, కవులకు, ఆయన జీవనం

ఒక మనోహర కథనం, కావ్యం. ఆయన ఎన్నడు వైద్యం చేయలేదు. అయినను ప్రపంచంలోని వైద్యులందరికంటే ఆయన విరిగిపోయిన జీవితాలను, ముక్కలైన హృదయాలను స్వస్థపర్చారు.

ఆయన ఎన్నడు ఒక రాజకీయ పార్టీని స్థాపించలేదు. అయినను అనేక దేశాలు, ప్రజలు ఆయన చిత్తాన్ననుసరించి నడుచుకొనుటకు ప్రయత్నించుచున్నారు. ఆయన ఒక ప్రముఖ దేశాధినేత గాని, సైన్యాధిపతి గాని కారు. అయినను ఈ ప్రపంచంలో ఆయన నామము నెరుగని వారెవరును లేరు. యిది ఆశ్చర్యం కాదా? ఎందరో మహాత్ములు ఈ పుడమికి వచ్చి వెళ్ళారు. గాని యేసుక్రీస్తు నామం ఒక్కటే సజీవంగా నిలిచి ఉన్నది నిలిచి యుంటాది. హేరోదు ఆయనను చంపలేకపోయాడు. అపవాది ఆయనను పరాభవం చేయలేకపోయాడు. మరణం ఆయనను మ్రింగలేకపోయింది. సమాధి ఆయనను పట్టజాలకపోయింది. ఆయనే నిత్యుడు. పరిపూర్ణుడు. పరమాత్ముడు.

## సాటిలేని వాడు

యేసుప్రభువు ఒక్కడే సాటిలేనివాడు. సాటిలేని దేవుని కుమారుని ఆదర్శంగా జేసికొని జీవించు మానవుడు ధన్యుడు. నీ జీవితంలో ఆయనకు చోటిచ్చి చూడు. నీ జీవితం గొప్ప మార్పు జెందుతాది. నీలో ప్రేమ, సంతోషం సమాధానం ప్రతిబింబిస్తాయి. క్రీస్తును వెంబడించిన తరువాత అపో. పౌలు తన జీవితంలో కలిగిన విశిష్టమార్పును గూర్చి ఇట్లు చెప్పుచున్నాడు. "నేను క్రీస్తుతో కూడ సిలువ వేయబడి యున్నాను. ఇకను జీవించువాడను నేను కాను. క్రీస్తే నాయందు జీవించుచున్నాడు. నేనిప్పుడు శరీరమందు జీవించుచున్న జీవితము నన్ను ప్రేమించి నా కొరకు తన్నుతాను అప్పగించుకొనిన దేవుని కుమారుని యందలి విశ్వాసము వలన జీవించుచున్నాను" (గలతీ 2:20).

## ఆశ్చర్యకరమైన గ్రంథం

బైబిలు ఆశ్చర్యకరమైన దేవుని గ్రంథము. పరిశుద్ధాత్మావేశము వలన అది వ్రాయబడింది. దేవుని ఆశ్చర్యకరమైన కృపవలన అది నేటికిని నిష్కల్మషంగా మానవులకు దాచబడింది. లభించుచున్నది. బైబిలు వలననే ఒకానొక దినమందు మానవులందరు తీర్పుతీర్చబడుదురు. "నన్ను నిరాకరించి నా మాటలను అంగీకరింపని వానికి తీర్పు తీర్చువాడొకడు కలడు. నేను చెప్పిన మాటయే అంత్యదినమందు వానికి తీర్పు తీర్చును" అని యేసుప్రభువు చెప్పారు (యోహాను 12:48). బైబిలును ఎవడు నాశనము చేయజాలడు. "ఆకాశమును భూమియు గతించును గాని, నా మాటలు ఏమాత్రమును గతింపవు" అని ఆయన

చెప్పెను (మత్తయి 24:35). బైబిలు మార్పు జెందనిది (కీర్తన 119:89). అది విశ్వాసము జనింపజేయును (యోహాను 20:30,31). అసత్యాన్ని ఖండించును (2తిమో: 4:2) అది మానవుని మార్గదర్శి. (తీతు 2: 11,12) దేవుని ఆజ్ఞను తిరస్కరించువాడు శిక్షనొందును. ఆజ్ఞ విషయమై భయభక్తులు గలవాడు లాభము పొందును (సామె 13:13).

దేవుడు ఆశ్చర్యకరుడు, ఆయన కుమారుడైన యేసుక్రీస్తు ఆశ్చర్యకరుడు, రక్షకుడు, ఆయన యిచ్చిన బైబిలు గ్రంథం ఆశ్చర్యకరమైన గ్రంథం దేవుడు మానవులకు వ్రాయించి యిచ్చిన గ్రంథం. మనం పాపముల నుండి విముక్తి పొందాలంటే బైబిలు గ్రంథంలోని మాటలకు లోబడాలి. యేసు ప్రభువని, రక్షకుడని, దేవుని కుమారుడని విశ్వసించాలి. మన పాపముల విషయమై మార్పు మనస్సు పొందాలి. ఆయనను గూర్చి మనుష్యుల యెదుట ఒప్పుకోవాలి. పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మం పొందాలి. ఆశ్చర్యకరుడైన దేవుని మరణ పర్యంతము నమ్మకంతో వెంబడించాలి.

*- జాషువా గూటం*



## I Sanctify Myself for You...

...if, my friend, between your
God and you
Stands me and my frail
grasping of the truth
How sternly I must match,
And guard my soul from sin,
Be pure from deep within,
Must learn His will,
And do His will,
And walk each step with Him
So He will hear my prayers for you
And help me share His truth.

If, between His love and you,
I stand,
How careful I must be
To cling to both your hands
And help you see
Your God though me,
I would not - oh, I cannot-
Divide you as a wall
And blind your eyes
And keep your heart too far away
To hear His call.
For your dear sake
I sanctify myself,
Sure that each step I take
Draws you nearer to Himself.

Oh, Friend, I'm longing for that day
- That happy day -
When you will be His son
And we can bow as one
Before our God.

- Betty Burton Choate
(John 17:19)

# నాస్తికుల విశ్వాసము

## (Belief of Athiests)

*Basil Overton*



దేవుడుంటే వున్నాడు. లేకపోతే లేదు! దేవుడున్నాడో లేదో వారికి తెలియదని అనాత్మవాదులు చెబుతారు. దేవుని ఉనికి అవునో కాదో యని నిర్ణయించుకొనే మానవశక్తిని అనాత్మవాదులు యొక్కయు నాస్తికుల యొక్కయు తలంపులు న్యాయసమ్మతి కావని నా భావము.

దేవుడు లేదని విశ్వసించే వానిని నాస్తికుడంటారు. అయితే నాస్తికుడు ఏదో ఒకటి నమ్ముచున్నాడు! అతని రకమైన విశ్వాసం వేరు.

1) దేవుడు లేదని నాస్తికుడు నమ్ముతాడు. దేవుడు లేదని నాకు తెలుసని అతడంటే తాను చాల క్లిష్టస్థితిలో యుంటాడు. దేవుడు లేదని తనకు తెలుసునన్నావాడు సమస్తమును ఎరిగిన వాడైయుండాలి. అతనికి తెలియనిది ఏదైనా ఒక్కటివుంటే అది దేవుని ఉనికియే కావచ్చును! గనుక దేవుడు లేడని నాస్తికుడు నమ్మితే నమ్మవచ్చును. గాని సమస్తమును ఎరుగకుండా దేవుడు లేడని తనకు తెలుసని ఎవడు చెప్పజాలడు!

2) పదార్థము (Matter) ఎల్లప్పుడు ఉన్నదని, ఒక జ్ఞానియైనవాడు లేకయే దానికదే ఇక్కడ వున్నదని నాస్తికుడు నమ్మును. నాస్తికుడు ఏమినమ్మినా పదార్థము అన్ని జీవరాసులను, క్రమబద్ధమైన సమస్త సంగతులను కలుగజేసెనని అతడు నమ్మును.

3) నిర్జీవమైన పదార్థము జ్ఞాని మెదడు లేకయే సజీవమైనదని, ఆ పదార్థములు కొంతభాగము సజీవమగుటయే గాక అది

దానికదే స్పృహకల్పించుకొనెనని మెదడు కలిగిన మానవునిగా తయారయెనని నాస్తికుడు నమ్మును.

4) యేమీలేని కాలమొకటున్నదని నాస్తికుడు నమ్మును. అట్లయితే శూన్యము నుండి ఏదో కొంత కలిగెనని అతడు నమ్మవలసివచ్చును! అట్టి దానిని నాస్తికుడు కూడ నమ్ముటకు వెనకాడును!

5) ఈ విశ్వములో యున్న క్రమము, సమైక్యము సమతుల్యము మొ॥నవి జ్ఞాని లేకుండగానే కల్గెనని నాస్తికుడు నమ్మవలసి వచ్చును.

6) జ్ఞానము లేని పదార్థము నుండి సమస్త జ్ఞానము కలిగెనని నాస్తికుడు నమ్మును. జ్ఞానాన్ని సృజించిన సృష్టికర్త అజ్ఞానియని, తెలివి, స్పృహలేని పదార్థమని అతడు నమ్మబలుకును.

అందుకే "దేవుడులేడని బుద్ధిహీనులు తమ హృదయములో అనుకొందురు" అని దావీదు పలికాడు. అది ఆశ్చర్యము కాదు!

– బేసిల్ ఓవర్టన్

## TIMES OF STILLNESS

When the rush of life o'ertakes me,
And my soul for quiet seeks,
When my mind is full of pressures
That pursue me through the week,
I have a little haven
Where I find my heart's content,
And the quiet that surrounds me there
Is truly heaven sent.


For we all need times of stillness;
To relax and just unwind,
And let go of small resentments
That clutter up the mind,
So, I seek the soothing quiet,
To my haven, safe I trod,
And alone there in the silence,
I feel very close to God!

*– Jean E. Moore*

# అద్భుతమైన పరిశుద్ధ గ్రంథము

## (The Bible is wondeful)

*Roy Beasley*



బైబిలు అద్భుతమైన గ్రంథము. అది క్రైస్తవ మతానికి బలమైన పునాది. మానవ హక్కుల విషయంలో మార్గ్నకార్టావంటిది. అది అమాయకత్వము నుండియు, మూఢత్వము నుండియు స్వతంత్రము కల్పించుచున్నది. అది మానవ ఆత్మలను బంధముల నుండి తొలగించునది. బైబిలునకు సంబంధించి 4 వ్యక్తులు ముఖ్యముగా కనబడుచున్నారు. వారెవరనగా "జాన్ విక్లఫ్" బైబిలు అనువాదకుడు, "జాన్‌హన్" బైబిలు చదువుట హక్కుగా భావించి హతసాక్షియైనవాడు. జోషనీస్ గూటెన్‌బర్గ్ మొదటిసారిగా బైబిలు బోధకుని మర్మాన్ని చెప్పినవారు.

దైవ సంబంధిత అనుభవాన్ని కలిగిన బైబిలు నిజముగా ఒక అద్భుత గ్రంథము. దీనిని దేవుని చేత పరిశుద్ధులుగా ఎంచబడినవారు. పరిశుద్ధాత్మచేత ప్రేరేపింపబడి వ్రాసిరి. (2 పేతురు 1:21) లేఖనములన్నియు దైవావేశము వలన కల్గినవి

(2 తిమోతి 3:16).

బైబిలు నిత్యము క్రొత్తదనాన్ని కలిగి యుండి అద్భుతమైనదానిగా కనబడుచున్నది. బైబిలు చదివి దానిలోని సత్యాన్ని గ్రహించు నపుడు మానవుడు అలసిపోడెందుకు? ఎందుకంటే అది తరగని సంపదలు కలిగిన ఒక గని వంటిది. అది ఎప్పటికీ ఎండని ఒక జలధార వంటిది. అది ఏలియాకు ఆహారము నిచ్చిన విధవరాలి యొక్క నూనెయు పిండియునై యున్నది. కొన్ని వందల సంవత్సరముల నుండి దాని నుండి వెలకట్టలేనటువంటి సంపదలను మానవుడు పొందుచున్నప్పటికీ అది యింకనూ క్రొత్తదనాన్ని కలిగి నూతనముగ కనబడుచున్నది. అది మరే యితర పుస్తకము లేదా గ్రంథముగానీ చదువబడలేనంత సూక్ష్మముగా చదువబడినది. దానిమీద వేలకొలది వ్యాఖ్యానములు వ్రాయబడినవి. దానిలో నున్న పుస్తకముల నుండి కోట్లకొలది ప్రసంగములు చేయబడినవి. ఆదిమ బైబిలు ఎప్పటికీ తరగనటువంటి ఒక గని వంటిది. అది జీవము కలిగిన ఒక రొట్టె వంటిది. దానిని ప్రతీరోజు ఎన్ని ముక్కలుగా కోసి కోసి మనము తిన్నప్పటికీ అది తరుగక యింకనూ మిగిలి ఉంటుంది. మానవుని క్రియలు నిష్ప్రయోజనములై పనికి రాకుండా పోవచ్చును గాని బైబిలు నందున్న క్రియలు అక్షరాలా జరుగును.


సమైక్యతను చూపుటలో బైబిలు అద్భుతమైన గ్రంథముగా నున్నది. అది వ్రాయబడడానికి కల్పించబడ్డ ప్రత్యేకమైన పరిస్థితులు కూడా సమైక్యతను చూపుతూ అద్భుతముగానున్నది. బైబిలు సుమారు రెండు ఖండముల మీద కనీసము మూడు భాషలలో వ్రాయబడినది. అది పూర్తిగా వ్రాయబడడానికి సుమారు 1600 సంవత్సరముల కాలంలో 40 మంది విభిన్న గ్రంథకర్తలు పనిచేయవలసి వచ్చినది. అది రకరకములైన పరిస్థితులలో వ్రాయబడెను. గుడారములలో, ఎడారులలో, పట్టణాలలో, భవంతులలో, కందకములలో, అపాయకరమైన పరిస్థితులలో, సంతోషకరమైన పరిస్థితులలోను వ్రాయబడినది. ఐనప్పటికీ బైబిలునందలి వివిధ భాగములను కలిపినప్పుడు ఎటువంటి అమరికలు లేకుండా ఒక భాగముతో మరి యొకటి సంబంధము కలిగి యుండెను. ఇది ఎట్లు సంభవము? లేదా ఎట్లు ఎలా సాధ్యము? దానికి ఒకటే సమాధానము కలదు. "దేవుడే దీనికంతటికీ మూలకారణమై యున్నందున ఇది సాధ్యపడినది.

ప్రపంచములో బైబిలుకు గల పలుకుబడిని గమనించినపుడు అదికూడా అద్భుతముగానే తోచుచున్నది. బైబిలుకున్న పలుకుబడి చేత మానవుడు ఉన్నతమైన స్థాయికి చేరుకొనగలిగాడు. బీదలను అణగద్రొక్కుట, బానిసత్వమనేది పూర్తిగా తగ్గిపోయినవి. స్త్రీలకు ప్రాముఖ్యత

కల్పించబడినది. నీతి, నిజాయితీలు పెరిగినవి. నియంతృత్వము తొలగించబడినది. విద్యావకాశములు కల్పించబడినవి. నిరక్షరాస్యత నిర్మూలించబడినది. నాగరిక ప్రపంచాన్ని తయారు చేయుటలో మనుష్యులందరూ చేసిన కృషి కంటే బైబిలే ఎక్కువ కృషి చేసెను. సంగీత సంబంధమైన వాటి విషయములలో బైబిలు యొక్క పలుకుబడిని తొలగించి చూచినప్పుడు ఆ సంగీతము నిర్వీర్యముగా కనబడును. అదే విధముగా కావ్య సంబంధమైన వాటి విషయములలో బైబిలు పలుకుబడిని తొలగించి చూచినప్పుడు ఆ కావ్యము సొంపులేని కావ్యముగా కనబడును. చిత్రకళయందు బైబిలు పలుకుబడి లేనప్పుడు ఆ చిత్రకళ నిస్తేజముగా ఉండును. బైబిలు సిద్ధాంతముల మీద ఆధారపడిన గ్రంథములను తొలగించినపుడు నాగరికత క్షీణించిపోవును. అదే విధముగా బైబిలు మీద ఆధారపడి, వ్రాయబడిన గ్రంథములను గ్రంథాలయముల నుండి తొలగించినపుడు మంచి గ్రంథపఠనము మనకు లేకుండా పోవును. అందుచేత బైబిలు చాలా అద్భుతమైనది. దానియొక్క ప్రభావము సంఘములో చాలా ఎక్కువగా నున్నది.

దావీదు ఇట్లనుచున్నాడు. "నీ ఉపదేశము వలన నాకు వివేకము కలిగెను. తప్పు మార్గములన్నియు నాకసహ్యాములాయెను. నీ వాక్యము నా పాదములకు దీపమును నా త్రోవకు వెలుగునైయున్నది. నీ వాక్యములు వెల్లడి అగుట తోడనే వెలుగు కలుగును. అవి తెలివి లేనివారికి తెలివి కలిగించును". (కీర్తన 119 : 104, 105, 130)

- రోయ్ బీస్లే



# బైబిలు పఠనం
## (Bible Study)

*Tom Kelton*

పాపముతో పోరాడుచు నీ జీవితంలో నిరాశనెదుర్కొనుచున్నావా? నీవు పొందే విజయాల కంటే అపజయాలే ఎక్కువా? బహుశా నీవు ఉపయోగించే ఆయుధం సరియైనది కాదేమో! పాపమును దేవుని వాక్యంతో మనం ఎదుర్కొనకపోతే దాన్ని ఎన్నడు జయించలేము!

ఎఫెసీ 6వ అధ్యాయంలో పౌలు వర్ణించిన ఆయుధాలు ఒక్కటి తప్ప అన్నీ సంరక్షణ ఆయుధాలే. ఆ ఒక్కటీ ఆత్మ ఖడ్గమనే దేవుని వాక్యమే (ఎఫెసీ 6:17).

శోధనను, పాపమును జయించునదేమిటి? అది చివరకు దేవుని వాక్యమే. అందుకే, "నీ యెదుటనేను పాపము చేయకుండునట్లు నా హృదయములో నీ వాక్యము ఉంచుకొనియున్నాను" అని కీర్తన కారుడు వ్రాసాడు (కీర్తన 119:11). పాపముపై ప్రయోగించవలసిన ఆయుధం దేవుని వాక్యం. మనం సత్యాన్ని ఎరిగే కొలదీ పాపాన్ని ఎదుర్కొనుటకు బలవంతుల మవుతాం.

నీ మనస్సును దేనితో నింపుతావో అది నీ ప్రవర్తనలో చివరకు కనబడును. మత్తయి 23:24 యిట్లు చెప్పుచున్నది. "హృదయమందు నిండి యుండు దానిని బట్టి నోరు మాట్లాడును. సజ్జనుడు తన మంచి ధన నిధిలో నుండి సద్విషయములు తెచ్చును. దుర్జనుడు తన చెడ్డ ధననిధిలో నుండి దుర్విషయములు తెచ్చును". నీ హృదయాన్ని దేవుని వాక్య సత్యముతో నింపితే పరిశుద్ధత, సత్ ప్రవర్తన సాధ్యమగును. కాని విషయాలతో నీ హృదయాన్ని నింపితే కాని ఫలములు అది ఫలించును. దేవుని వాక్యముతో నింపబడని హృదయం యొక్క ఫలితమెట్లుండునో యేసు ఇట్లు వివరించారు. "మనుష్యుల హృదయములో నుండి దురాలోచనలును జారత్వములును దొంగతనములును నరహత్యలును. వ్యభిచారములును, లోభములును, చెడుతనములును కృత్రిమమును కామ వికారమును మత్సరమును దేవదూషణయు అహంభావమును అవివేకమును వచ్చును. ఈ చెడ్డవన్నియు లోపలి నుండియే బయలు వెళ్లి మనుష్యుని అపవిత్రపరచును" (మార్కు 7:12-23).

– టామ్ కెల్టాన్

# యేసుక్రీస్తు దేవుడై యున్నారు

## (Jesus Christ is Deity)

*E. Claude Gardner*

నజరేయుడైన యేసు ఎవరు? ఆయన ఈ లోకంలో పరిచర్య చేయుచుండినప్పుడు ప్రజాభిప్రాయం ఆయనను గూర్చి భిన్న రీతులలో యుండేది. "వారు - కొందరు యిర్మీయా అనియు లేక ప్రవక్తలలో ఒకడనియు చెప్పుకొనుచుండిరి" (మత్తయి 16:14). ఆధునికంగా ఆయన ఒక గొప్ప బోధకుడనియు, సత్పురుషుడనియు, ఆదర్శమూర్తి యనియు ఒక ప్రవక్తయనియు ఆయనను గూర్చిన భావాలున్నాయి - (ద్వితీ 18 : 15-18), ఆయన ఒక ప్రముఖ మతస్థాపకుడనియు, కేవలం మానవ మాత్రుడేయనియు కొందరు చెబుతారు.

ఇవి యిట్లుండగా ఆయనను గూర్చిన సరియైన జవాబును అపొస్తలుడైన పేతురు మనకు యిచ్చాడు. "నీవు సజీవుడగు దేవుని కుమారుడవైన క్రీస్తువు"! (మత్తయి 16:16). ఈ మంచి ఒప్పుకోలు చేసినందుకు యేసు అతనిని అభినందించారు. "నీవు ధన్యుడవు. పరలోకమందున్న నా తండ్రి ఈ సంగతి నీకు బయలు పరచెనే గాని నరులు నీకు బయలు పరచలేదు" (మత్తయి 16:17).

కుమారుడైన క్రీస్తు దేవుడేయని తండ్రి ఎవ్విధమైన రుజువు యిచ్చారు? ఆయన తన గ్రంథమైన బైబిలులో ఆ రుజువుయిచ్చారు. యేసు తాను దేవుడనని చెప్పుకొన్నారు. "నేనును నాతండ్రియు ఏకమై యున్నాము" (యోహాను 10:30). "ప్రధాన యజకుడు పరమాత్ముని కుమారుడవైన క్రీస్తువునీవేనా? అని అడుగగా యేసు అవును నేనే" అని జవాబిచ్చెను (మార్కు 14 : 61-62).

రాబోవు మెస్సీయను గూర్చిన ప్రవచనములన్నియు నెరవేర్చుట ద్వారా క్రీస్తు దేవుడనని నిరూపించెను. ఆయన పునరుత్థానుడైన తరువాత తన శిష్యులకు కనబడి "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడిన వన్నియు నెరవేరవలెనని నేను మీ యొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరిన వారితో చెప్పెను" (లూకా 24:44).

చరిత్రలో సాటిలేని జీవన మార్గమును క్రీస్తు ప్రసాదించెను. ఆయన బోధలు ఎవడు ఎన్న చేయనట్టివి (యోహాను 7:46). ఆయన కొండమీద చేసిన ప్రసంగము నేటికిని గొప్ప ప్రసంగమై యున్నది. దానిలోని సూత్రములను మించి ఎవడు నేటికిని బోధింపజాలడు. ఆయన ఆ ప్రసంగమును

ముగించినప్పుడు "జన సమూహములు ఆయన బోధకు ఆశ్చర్యపడుచుండిరి. ఏలయనగా ఆయన వారి శాస్త్రులవలె గాక అధికారము గల వాని వలె వారికి బోధించుచుండెను" (మత్తయి 7 : 28-29).

క్రీస్తుతన పరిపూర్ణ జీవితం ద్వారా తాను ప్రభువని నిరూపించెను. ఆయన మాట వలన గాని క్రియ వలన గాని ఎన్నడు పొరబాటు పడలేదు. "ఆయన పాపము చేయలేదు, ఆయన నోటను ఏ కపటము కడబడలేదు" (1 పేతురు 2:22). ఆయన శత్రువులు ఆయనను పడగొట్టాలని పలు విధాల కుట్రపన్నారు గాని ఆయన పరిపూర్ణుడు గనుక ఎల్లవేళలా ఆయనే జయించెను. పిలాతు ఆయనను విమర్శించి ఆయన యందు ఏదోషమును కానరాదని చెప్పెను (లూకా 23 : 4).

దృశ్యమైనట్టియు అదృశ్యమైనట్టియు లోకముపై తనకున్న శక్తిని నిరూపించునట్టి అద్భుతములను క్రీస్తు చెప్పెను. ఆయన గ్రుడ్డివారిని, కుంటివారిని బాగుచేసెను. చనిపోయిన వారిని లేవదీసెను. సముద్రమును నిమ్మళించెను, జన సమూహములకు అద్భుతంగా ఆహారము పెట్టెను. దయ్యములను వెళ్లగొట్టెను, అనేక మహత్కార్యములను చేసెను.

ఆయన అట్టిగొప్ప కార్యములను చేసినప్పుడు చూచిన వారు గొప్ప అద్భుతము జరిగినట్లు ఎన్నడు కాదనలేదు. సరిగదా కొందరు దయ్యముల అధిపతి శక్తిని బట్టి ఆయన అట్టి కార్యములు చేయుచున్నాడని చెప్పసాగిరి (మత్తయి 12:22-27). యేసు యదార్థముగా అట్టి అద్భుతాలు చేసెనని ఆయన శత్రువులు కూడా ఒప్పుకొన్నారు. "కాబట్టి ప్రధాన యాజకులును పరిసయ్యులును మహాసభను సమకూర్చి - మనమేమి చేయుచున్నాము? ఈ మనుష్యుడు అనేకమైన సూచక క్రియలు చేయుచున్నాడే" యని చెప్పుకొన్నారు (యోహాను 11:47). తాను దేవుడనని నిరూపించడానికే యేసు అనేక అద్భుతములు చేసెను. "మరియు అనేకమైన యితర సూచక క్రియలను యేసు తన శిష్యుల యెదుట చేసెను; అవి యీ గ్రంథమందు వ్రాయబడి యుండలేదు గాని యేసు దేవుని కుమారుడైన క్రీస్తు అని మీరు నమ్మునట్లును, నమ్మి ఆయన నామమందు జీవము పొందునట్లును యివి వ్రాయబడెను" (యోహాను 20 : 30-31).

యేసు సిలువ వేయబడి సమాధి చేయబడెను. గాని ఆయన సశరీరుడుగా మూడవ దినమున తిరిగి లేచెను. యేసు క్రీస్తు శరీరమును బట్టి దావీదు సంతానము గాను మృతులలో నుండి పునరుత్థానుడైనందున పరిశుద్ధమైన ఆత్మను బట్టి దేవుని కుమారుడుగాను ప్రభావముతో నిరూపించబడెను" (రోమా 1:7)

— క్లాడ్ గార్డనర్

# వారు ప్రభువు శబ్ధము వినిరి

## (And they heard the Voice of the Lord)

*Hollis Miller*

ఆదాము హవ్వలు పాపము చేయగా దేవుడు ఆదామును "నీ వెక్కడ వున్నావు?" అని ప్రశ్నించెను. ఆదాము భౌతికంగా ఎక్కడ వున్నాడో అని కాదు గాని అతడు చేసిన ఘోర కృత్యము యొక్క పర్యవసానంగా ఆదాము ఎక్కడ వున్నాడో అతడు తెలిసి కొనాలని వేయబడిన ప్రశ్న అది. "ఆదామా,నీవు నాయొద్ద నుండి తొలగి పోయావు, నీవు భరింపరాని ఫలితాన్ని పాపమును మరణమును నీవు కోరి తెచ్చుకొన్నావు" అని దేవుని ఉద్దేశ్యము.

దేవుడు ఆదామును అడిగిన ప్రశ్నను ప్రతి మానవుడు ఎదుర్కోవాలి. దానిని మానవుడు సరిగ్గా ఎదుర్కొను కాలము అతని జీవితాన్ని దేవుని చిత్త ప్రకారము నడిపించలేడు. ఏలయనగా ఆదామువలె మనమును పాపముచేసి దేవునిపై తిరుగు బాటు చేసి మరణాన్ని మన గుమ్మముల యొద్దకు తీసికొనివచ్చాము. అయితే దేవుడు తన స్వహస్తాలతో సిలువ ద్వారా తన కృపను మనకందించుచున్నారు. నిజంగా దేవుడు "మనందరి దోషములను ఆయనపై మోపెను" (యెష 53:6).

నేడు మీరాయన శబ్ధమును వినిన యెడల మీ హృదయములను కఠినపరచు కొనకుడియని కీర్తనకారుడు వ్రాసాడు (కీర్త 95:7). ఈ హెచ్చరిక ఎంత ప్రాముఖ్యమైన దంటే హెబ్రీ పత్రిక లేఖకుడు ఈ తరము వారికి దానిని మరల పునరుద్ఘాటించాడు (హెబ్రీ 3:7).

అందరును పాపము చేసారని, నీతిమంతుడెవరును లేరని పౌలు చెప్పాడు (రోమా 5:12, 3:10). ప్రతివాడు పౌలు యొక్క హెచ్చరికను అంగీకరించక పోవచ్చును. దేవుని యెదుట అపరాధము చేసినట్లు ఎవడు అంగీకరించడో వాడు విమోచనను కోరుకోడు. పెంతెకొస్తు దినాన్న తమహృదయములో నొచ్చుకొనిన వారే "సహోదరులారా, మేమేమి చేతుమని" అడిగారు (అపో.కా. 2:37)

వాతవేయబడిన హృదయము గలవాడు తీవ్రమైన పరిస్థితిలో యున్నాడు. దేవుని స్వరమును వినియు కూడ ఆయన నుండి తొలగి పోవువాని హృదయం కఠినపరచ బడుట కారంభించబడును. అట్టిది నీకు సంభవించకుండునుగాక. నేడు మీరాయన శబ్ధమును వినిన యెడల ఆయనవైపు తిరగండి!

– హోలిస్ మిల్లర్

# ఆశ్చర్యముగా చేయబడిన మానవుడు

## (Fearfully And wondefully made)

*Jack Exum*



మానవ శరీరముతో పోల్చబడుటకు సాటియైన అద్భుతములు ఈ లోకములో ఏవియూ లేవు. మానవుని విజ్ఞానము, యంత్రములు సాధనముల యొక్క మెరుపంతయు మానవ శరీర అరమరకలో ఇట్టే వెలని పోవును. మానవుని అస్థిపంజరములో చెవిలోని యెముకలను మినహాయించి ఉక్కును మించి మన్నగల 200 ఎముకలున్నవి. ప్రతి కీలులోను అతి బిగువుగా అమర్చబడి దానిలో తయారు చేయబడే నూనెలో అవి తిరుగుచు యుండును.

సామాన్యముగా ప్రతీ మానవుడు రోజుకి 2,500 కేలరీల శక్తిని తన శరీరములో తయారు చేయును. ఇది 25 కప్పుల కాఫీ తయారు చేయుటకు సరిపడే వేడి. మెదడులో ఒక తాపక్షమ నిర్ధారకము (Thermostat) యున్నది. అది నీ శరీరము లోని ప్రతి భాగముతోను సంబంధము కలిగియున్న నరములతో తయారు చేయబడినది. శరీరములో ఒక భాగము వేడెక్కిపోయినా లేక చల్లబడిపోయినా కంట్రోలు కేంద్రమునకు సిగ్నలు ద్వారా వెంటనే తెలియజేయబడును. తద్వారా చర్మములోని రక్తనాళములు వేడినిచ్చుటకో లేక చల్లదనము చేయుటకో వ్యాపకమగును. లేదా సంకోచించును. ఎక్కువ చల్లదనము కావలసివచ్చినప్పుడు చెమటపట్టును. దేవుడు నీకిచ్చిన ఎయిర్ కండిషన్ పద్ధతి కంటె శ్రేష్ఠమైన పద్ధతిని ఏమానవుడు కనిపెట్టలేదు.

నీ శరీరములోని ఆశ్చర్యకరమైన విద్యుచ్ఛక్తి పద్ధతి నొకమారు గమనించుము. అది ఊహాతీతమైనది. మానవుని మెదడులో 100 లక్షల నరముల కణములున్నవి. ఈ ప్రతి కణములోని న్యూట్రాను ఒక్కొక్కటి 0.07 వోల్టుల శక్తితో పనిచేయును. నీ కళ్ళు 300000 "ప్రైవేట్ టెలిఫోన్ లైన్లతో" మెదడుకు అతికించ (కనెక్ట్ చేయ) బడినవి.

పూలజాడీలోని పూలగుత్తిని నీ వొకమారు చూడగానే నీ మెదడు ఒక్కొక్క పువ్వుయొక్క సైజు, ఆకారము, రంగు, రంగుల పరివర్తనము, వాసన మొదలగు వాటిని గూర్చి కొన్ని వేల ప్రత్యేక వర్తమానముల నందు కొనును.

మానవుడు తయారుచేసిన అతి సున్నితమైన యాంత్రిక హస్తము దేవుడు నీకిచ్చిన హస్తము దగ్గర ఎందుకు పనికి రాదు. దేవుడు తయారు చేసిన చేయి వాద్యములను వాయించును. యంత్రములను నడుపును. చిత్రములను చిత్రీకరించును. అతి సున్నితమైన ఆపరేషన్లు చేయును. దేవుడిచ్చిన చేయి ఆశ్చర్యకరమైన ఒక పరికరము.

నీకన్ను మానవునికి తెలిసిన బహు వెలగల ఒక కెమెరా. ఏ కెమెరాలో లేని ఆంతరంగిక అడ్జస్ట్‌మెంటులతోను, ఆటోమేటిక్ పద్ధతిలోను అది తయారు చేయబడినది. ప్రతి కన్నులోను పదికోట్ల నరముల కణములున్నవి. అవన్నియు పరిపూర్ణ ఏకత్వముతో పనిచేయుట వలన నీవు దగ్గరగా యున్న వాటిని, బహు దూరముగా యున్నవాటిని, వాటి వాటి స్వాభావిక రంగులలో చూడగలుగుచున్నావు.

నీ చెవులు 1500 శృతులు గల శ్రావణ యంత్రములు, మామూలు పియానాలో 88 శృతులు మాత్రమే యున్నవి. మానవ చెవి ఎంత సున్నితమైనదంటే అతినిశ్శబ్దముగా యున్న (Sound proof) గదిలో రక్తనాళముల నుండి రక్తము ప్రవహించు శబ్దమును నీవు నిజముగా వినవచ్చును.

గుండె నిజముగా పనిచేసే ఒక యంత్రము. నీ శరీరములో ఒక లక్షమైళ్ళ రక్తనాళములున్నవి. అయినను నీ గుండె వీటన్నిటి గుండా రక్తమును ప్రవహింప జేయుచునే యున్నది. సామాన్య మానవుని గుండె రోజుకి ఒక లక్షసార్లు కొట్టుకొనును. అయినను ప్రతి సెకనులో 16వ భాగము మట్టుకది విశ్రమించును. అనగా సగటున నీ గుండె రోజుకి ఆరుగంటలు లేదా సామాన్యమానవుని జీవితంలో 20 సంవత్సరములు అది విశ్రమించును.


అన్నిటికంటే గొప్పది మానవుని మేధస్సు. అది వర్ణణాతీతమైనది. అది ఆలోచించుటకు, జ్ఞాపకముంచుకొనుటకు, యోచించుటకు, వివేచించుటకు శక్తిగలది. దానిలో జ్ఞాన వివేకములు, అంతరాత్మ భావములు మొదలగునవి ఇమిడి యున్నవి. దేవుడు తనకుతానే నివసించగల చోటు అది. దేవుని ఆశ్చర్యచకిత సృష్టి మానవుడు!

అందుకే దావీదు మహారాజు ఇట్లనుచున్నాడు "నా అంతరింద్రియములను నీవే కలుగజేసితివి. నా తల్లి గర్భమందు నన్ను నిర్మించిన వాడవు నీవే. నీవు నన్ను కలుగజేసిన విధము చూడగా భయమును ఆశ్చర్యమును నాకు పుట్టుచున్నవి" (కీర్తన : 139 : 13,14).

– జేక్ ఎక్సమ్

# విశ్వాస ద్వారము
## (The Door of Faith)

*O.P. Baird*



ఒక యింటిద్వారము ఆ యింటిలోనికి ప్రవేశింపజేయును. విశ్వాసము ఒక ద్వారము వంటిది. అది దేవుని కృపకు ప్రవేశము ననుగ్రహిస్తాది. అపో. పౌలు ఈ సంగతిని రోమీయులకు వ్రాసిన పత్రికలో మనకు తెలియజేయుచున్నాడు. "కాబట్టి విశ్వాస మూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి మన ప్రభువైన యేసుక్రీస్తు ద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము" (రోమా 5:1).

దేవుడు పరిపూర్ణ నీతి గలవాడు గనుక ఆయన పాపమును సహించరు. దేవునిచే

క్షమింపబడని పాపులందరు ఆయన కృపకు వెలుపలయున్నారు. ఆయన కృపలో యున్నవారు తమ పాపముల క్షమాపణను పొందినవారు.

అందరును పాపము చేసినవారే. దేవుని క్షమాపణ పొందనివారు ఆయన కృపలో ప్రవేశించే మార్గమును తెలిసికొనాలి. దేవుడు తెరచిన ద్వారము గుండా వారు ప్రవేశించాలి. ఆద్వారమే విశ్వాసము. దేవుని కృపలో ప్రవేశింపజేసే ద్వారము క్రీస్తులో కూడ ప్రవేశింప జేయును.

విశ్వాసమనగా యేమిటో, విశ్వాసము ద్వారా దేవుని కృపలో ప్రవేశించుట ఎట్లో మనం తెలిసికొనాలి. విశ్వాసమనగా యేసుక్రీస్తు దేవుని కుమారుడని నమ్ముట మాత్రమే కాదు. ఆయన చెప్పిన యావత్తు చేయాలి. ఆయనకు అయిష్టమైన దేదీ చేయకూడదు.

యేసుప్రభువు నందు విశ్వాసముంచితేనే సరిపోదు. ఆయన చెప్పిన రీతిగా చేస్తేనే కృపలో ప్రవేశం లభిస్తాది. క్రొత్త నిబంధనలో విశ్వసించిన వారు విధేయత చూపుట ద్వారా కృపలో ప్రవేశించిన సందర్భాలను చదవాలి. అట్టివాటిలో మొదటిది అపొ.కా. రెండవ అధ్యాయములో మనకు కలదు.

అపొ.కా. 2వ అధ్యాయములోని ప్రజలు ముందు క్రీస్తును నిరాకరించారు. ఆయనను సిలువవేయమని బొబ్బలుపెట్టారు. గాని యేసు మరణాన్ని జయించి తిరిగి లేచారు. దేవుని కుమారుడనని నిరూపించారు. యెరూషలేములో గుమిగూడిన గొప్ప జనసమూహానికి అపొ. పేతురు జరిగిన సంగతిని గూర్చి వివరించాడు. యేసు మరణం నుండి లేచి పరలోకమునకారోహణుడయ్యెనని వారు నమ్మారు. వారు హృదయములో నొచ్చుకొని "మేమేమి చేతుమని?" అడిగారు. అందుకుపేతురు, "మీరు మారు మనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తునామమున బాప్తిస్మము పొందుడి; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు" అని చెప్పెను. (అపొ.కా. 2:38). "కాబట్టి అతని వాక్యము అంగీకరించినవారు బాప్తిస్మము పొందిరి. ఆ దిన మందు ఇంచుమించు మూడువేలమంది చేర్చబడిరి" (2:41-42).

వారికి క్రీస్తు నందు విశ్వాసముండెను గనుక అతని వాక్యము నంగీకరించిరి. విశ్వాస ద్వారముగుండా వారు దేవుని కృపలో ప్రవేశించిరి. "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే రక్షింపబడియున్నారు. ఇది మీ వలన కలిగినది కాదు, దేవుని వరమే" (ఎఫెసీ 2:8)

– ఓ.పి.బైర్డ్

# ఎవరు పాపం చేస్తారు?

## (Who commits sin?)

Don W. Walker

మనం యోహాను వ్రాసిన రెండవ పత్రిక, మూడవ పత్రిక చదువునప్పుడు ఈ సూత్రం మంచికి చెడుకి ఎట్లు వర్తిస్తాదో చూడగలం. ఈ రెండు సందర్భాలను ఇప్పుడు చూద్దాం. 2 యోహాను 9-11 వచనాల్లో ఇట్లున్నది.

"క్రీస్తు బోధయందు నిలిచియుండక దానిని విడిచి ముందునకుసాగు ప్రతివాడును దేవుని అంగీకరింపనివాడు; ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు. ఎవడైనను ఈ బోధను తేక మీ యొద్దకు వచ్చిన యెడల వానిని మీ యింట చేర్చుకొనవద్దు ; శుభమని వానితో చెప్పవద్దు. శుభమని వానితో చెప్పువాడు వాని దుష్టక్రియలలో పాలివాడగును".

అబద్ధ బోధను చేయు వానితో సహవసించిన యెడల అతడు చేయు అబద్ధబోధను బట్టి మనం అపరాధుల మవుతాము. ఇప్పుడు మరోప్రక్క చూద్దాం. 3వ యోహాను 6-8లో ఇట్లున్నది.

"వారు నీ ప్రేమను గూర్చి సంఘము ఎదుట సాక్ష్యమిచ్చిరి. వారు అన్యజనులవలన ఏమియు తీసికొనక ఆయన నామము నిమిత్తము బయలుదేరిరి గనుక దేవునికి తగినట్టుగా నీవు వారిని సాగనంపిన యెడల నీకు యుక్తముగా ఉండును. మనము సత్యమునకు సహాయకుల మవునట్టు అట్టివారికి ఉపకారము చేయ బద్ధులమై యున్నాము".

దేవుని చిత్తమును జరిగించుచు ఆయనతో సహవాసము కలిగి యుంటే ఆయన చిత్తము జరిగించు వారందరితోను మనం ఏకీభవించుదుము. భక్తిహీనులతో సహవాసము కలిగియుంటే వారి దుష్టక్రియలలో పాలివారమగుదుము.

1 థెస్స 5:22లో పౌలు ఇట్లు చెప్పుచున్నాడు. "ప్రతి విధమైన కీడుకు దూరముగా ఉండుడి''. ''వెలుగు సంబంధులవలె నడుచుకొనుడి. నిష్ఫలమైన అంధకార క్రియలలో పాలివారై యుండక వాటిని ఖండించుడి" (ఎఫెసీ 5:11). అబద్ధ బోధతో మనం సహవసింపకూడదు. దానిని ఖండించాలి. అది మన బాధ్యత.

– డాన్ వాకర్

# మౌనంగా రాజీ

## (Silent Compromise)

*Jimmy Jividen*



నీ విశ్వాసం కొరకు నిలబడకపోవడం పిరికితనం. ఏదైనా ఒక సంగతి యదార్థం, సత్యం అని నీవు నమ్మితే దాన్ని తప్పక చెప్పు. మౌనం వహించిన మెజారిటీ ధైర్యం కలిగి తమ నమ్మికను గూర్చి నిలబడకపోతే దేనిని మార్చలేరు.

మౌనంగా రాజీని పాటించిన కొందరు యూదులను గూర్చి యోహాను ఇట్లు వ్రాసాడు. "అయినను అధికారులలో కూడ అనేకులు ఆయన యందు విశ్వాసముంచిరి గాని సమాజములో నుండి వెలివేయబడుదు మేమో యని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా అపేక్షించిరి" (యోహాను 12:42-43).

ఈ యూదుల అధికారులు యేసు నందు విశ్వాసముంచిరిగాని వారు మౌనముగా యుండి తమ విశ్వాసాన్ని నీరుగార్చేసారు. పరిసయ్యుల వలన సమాజములో నుండి వెలివేయబడుటకు వారు ఇష్టపడలేదు. తమ విశ్వాస విషయంలో రాజీపడ్డారు. మౌనంగా యుండిపోయారు. భయపడిపోయారు.


అసత్యం ప్రబలుతూ యుండాలంటే సత్యము నెరిగిన వారు మౌనం వహిస్తే చాలు!

- జిమ్మీజివిడెన్

# అబద్ధ బోధకులు

## (False Teachers)

*Wayne Barrier*



అబద్ధ బోధకులను గూర్చి బైబిలు పదేపదే హెచ్చరించుచున్నది. పౌలు ఎఫెసులోని సంఘపెద్దలను అట్టివారిని గూర్చి ఇట్లు హెచ్చరించాడు! "దేవుడు తన స్వరక్త మిచ్చి సంపాదించిన తన సంఘమును కాయుటకు పరిశుద్ధాత్మ మిమ్మును దేనియందు అధ్యక్షులనుగా ఉంచెనో ఆయావత్తు మందను గూర్చియు మీమట్టుకు మిమ్మును గూర్చియు జాగ్రత్తగా ఉండుడి. నేను వెళ్లిపోయిన తరువాత క్రూరమైన తోడేళ్లు మీలో ప్రవేశించునని నాకు తెలియును; వారు మందను కనికరింపరు మరియు శిష్యులను తమ వెంట ఈడ్చుకొని పోవలెనని వంకర మాటలు పలుకుమనుష్యులు మీలోనే బయలు దేరుదురు". (అపొ.కా20: 28-30).

సంఘములో నుండియే బయలు వెడలిన అబద్ధ బోధకులు మొదటి శతాబ్దములో సమస్యగా తయారైరి. ఈనాడు కూడ వారొక సమస్యగానే యున్నారు. వారు స్వార్థపరులు, అధికార వాంఛ కలిగిన

మోసగాండ్రు. సాతాను యొక్క అనుచరులు. ఆయా స్థానిక సంఘాల్లో లేనిపోని వింత సిద్ధాంతాలను ప్రవేశపెట్టి శిశ్యులను గజిబిజి చేయుచున్నారు.

మొదటి శతాబ్ధపు క్రైస్తవులను అపో. పేతురు కూడ అబద్ధ బోధకులను గూర్చి హెచ్చరించాడు : "మరియు అబద్ధ ప్రవక్తలు ప్రజలలో ఉండిరి. అటువలెనే మీలోను అబద్ధ బోధకులుందురు. వీరు తమ్మును కొనిన ప్రభువును కూడ విసర్జించుచు, తమకు తామే శీఘ్రంముగా నాశనము కలుగ జేసికొనుచు నాశనకరమగు భిన్నాభిప్రాయము లను రహస్యముగా బోధించుదురు. మరియు అనేకులు వారి పోకిరి చేష్టలను అనుసరించి నడుతురు. వీరిని బట్టి సత్యమార్గము దూషింపబడును. వారు అధిక లోభులై కల్పనా వాక్యములు చెప్పుచు మీ వలన లాభము సంపాదించుకొందురు. వారికి పూర్వము నుండి విధింపబడిన తీర్పు ఆలస్యము చేయును. వారి నాశనము కునికి నిద్రపోదు" (2 పేతురు 2 :1-3).

"వీరు నీళ్ల లేని బావులును, పెనుగాలికి కొట్టుకొని పోవు మేఘములునైయున్నారు. వీరి కొరకు గాఢాంధకారము భద్రము చేయబడి యున్నది. వీరు వ్యర్థమైన డంబపు మాటలు పలుకుచు, తామే శరీర సంబంధమైన దురాశలు గలవారై తప్పు మార్గము నడుచువారిలో నుండి అప్పుడే తప్పించు కొనిని వారిని పోకిరి చేష్టలచేత మరలు కొల్పుచున్నారు. తామే భ్రష్టత్వమునకు దానులై యుండియు, అట్టివారికి స్వాతంత్ర్యము ఇత్తుమని చెప్పుదురు. ఒకడు దేనివలన జయింపబడునో దానికి దాసుడగును గదా" (2 పేతురు 2 : 17-19).

బైబిలును శ్రద్ధగా చదువని క్రైస్తవులను అబద్ధ బోధకులు సునాయాసంగా ఆకర్షించుదురు. వారు డాంభికంగా మాట్లాడుదురు. తమకే అంతా తెలుసన్నట్లు మాట్లాడుదురు.


అబద్ధ బోధకుని గుర్తించుటలో మనం జాగ్రత్త కలిగియుండాలి. మనం విఫలులమైతే అనేకులు నశిస్తారు. అబద్ధ బోధకుని యొక్కయు అంతని వెంబడించు వారి యొక్కయు పరిస్థితిని పేతురు ఇట్లు వర్ణించాడు. "వారు నీతి మార్గమును అనుభవ పూర్వకముగా తెలిసికొని, తమకు అప్పగింపబడిన పరిశుద్ధ ఆజ్ఞ నుండి తొలగిపోవుట కంటె ఆ మార్గము అనుభవ పూర్వకముగా తెలియక యుండుటయే వారికి మేలు. కుక్క తనవాంతికి తిరిగినట్లును, కడుగబడిన పంది బురదలో దొర్లుటకు మళ్లినట్లును అను నిజమైన సామెత చొప్పున వీరికి సంభవించెను" (2 పేతురు 2 : 21-22)

– వేయిన్ బేరియర్

# తండ్రి చిత్తము జరిగించుము

## (Do the Father's will)

Don L. Norwood



**మత్తయి 7:21 ; యాకోబు 2:10-12; యాకోబు 1:18-21**

మత్తయి 7:21-23లో తండ్రి చిత్తము నెరుగక, దాని ప్రకారము చేయక యుండిన వానికి క్రైస్తవుడైనను నిష్ప్రయోజనమని యేసు చెప్పెను. క్రీస్తును, ఆయన అపొస్తలులును పరిశుద్ధత్మావేశముతో చేసిన బోధలే దేవుని చిత్తమని మనం ఎరుగాలి (హెబ్రీ 1: 1-2; యోహా 14:26 16:13 ; 2 పేతురు 1:20, 21 ; 1 పేతురు 1 : 10-12). నేటి మానవజాతికి క్రొత్త నిబంధనలో దేవుని సంపూర్ణ చిత్తము బయలుపరచబడియున్నది (2 తిమో 3 : 16-17)

ఇశ్రాయేలు రాజైన దావీదు ఎల్లప్పుడు దేవునిచిత్తాన్ని జరిగించుటకు ఆసక్తి కలిగియుండెను. (1 రాజులు 14:8 ; 15:5). దావీదు పొరబాట్లు చేసాడు, పాపం చేసాడు, నిజమే. అతడు మారు మనస్సు పొందినప్పుడు దేవుడతని క్షమించారు. అతడు దేవునికి యిష్టపూర్వకముగా యుండాలని ప్రయత్నించాడు.

క్రైస్తవులమయినను నీవు నేను కూడ దావీదువలె యుంటాము. కొన్ని సార్లు పొరబాట్లు చేస్తాము. యిది శారీరక బలహీనతవలన జరుగును (రోమా 7:14-25 ; 8:1-4; గలతీ 5:13-18). దావీదు వలె మనం దేవుని చిత్తాన్ని తెలిసికొని దానిని జరిగించడానికి ఎదురు చూడాలి (కొలస్స 3 : 1-4). దావీదు చనిపోయిన వెయ్యి సంవత్సరాల తరువాత కూడ “అతడు నాయిష్టానుసారమైన మనుష్యుడు” అని లేఖనములు అతని గుర్చి చెప్పుచున్నాయి (అపొ.కా. 13:22).

క్రైస్తవుల నుండి దేవుడు కోరు కొన్ని సంగతులను గమనిద్దాం. సంఘారంభము నుండి క్రైస్తవులు దేవుని నారాధించుటకు ప్రతి ఆదివారమున కూడుకొనవలెను. మరియు ప్రభువు యొక్క మరణ సమాధి పునరుతాన

ములను జ్ఞాపక ముంచుకొన వలెను. (అపొ.కా. 2:42, 20:7; మత్తయి 26:26-29 ; 1 కొరింథీ 11: 23-30). క్రైస్తవులు ఈ ఆరాధన కూటములకు బుద్ధి పూర్వకముగా గైర్హాజరైతే వారు బుద్ధిపూర్వకముగా పాపము చేసిన వారగుదురు (హెబ్రీ 10:23-30). బుద్ధి పూర్వకముగా పాపము చేస్తే మనలను శుద్ధి చేయు క్రీస్తు రక్తము నుండి వేరుపరచబడిన వారమవుదుము (హెబ్రీ 10:26 ; 1 యోహాను 1:5-7).

దేవుని వాక్యము వినుట వలన విశ్వాసము కలుగును. విశ్వాసము లేకుండా దేవుని కిష్టులై యుండుట అసాధ్యము (రోమా 10:17; హెబ్రీ, 11:6). అందువలన క్రమముగా మనం దేవుని వాక్యమును వినకపోతే మన విశ్వాసం బలహీనమగును, అబద్ధ బోధను గుర్తింపకపోదుము (1 యోహాను 4: 1-6).

ప్రభురాత్రి భోజనంలో పాలు పొందక పోతే, ప్రభువును జ్ఞాపకం చేసికొన్నవారము కాదు. ఆరాధనకు వెళ్లుటకు నిర్లక్ష్యం చేసి మన ఆత్మీయ జన్మహక్కును కోల్పోకూడదు (హెబ్రీ 2: 1-4; 12:11-17). ఈ లేఖన భాగాలను చదువు.

– డాన్ నార్వుడ్

## Silent Compromise

It is cowardly not to stand up for your convictions. If you believe a thing is right and true, by all means, say so! The silent majority cannot change things unless they have the courage to stand up and be counted.

John speaks of a group of Jewish leaders who practiced silent compromise:

*"Nevertheless many even of the rulers believed in Him, but because of the Pharisees they were not confessing Him, lest they should be put out of the synagogue" (John 12:42).*

Those Jewish leaders believed in Jesus but they compromised their faith by saying nothing. They did not want the disapproval of the Pharisees or to be cast out of the synagogue, so they kept silent. They were afraid.


All it takes for error to prevail is for those who know the truth to say nothing.

- Jimmy Jividen

# గృహనిర్వాహకత్వము

**(Stewardship)**

*W. Douglas Harris*



గృహనిర్వాహకుడు యితరుల ఆస్థిని, ధనాన్ని, పనులను పర్యవేక్షించువాడు. మంచి గృహనిర్వాహకుడు నమ్మకమైన దాసుడు. తన యజమాని యొక్క క్షేమాన్ని కోరుచు అతని పనులను చక్కబెట్టు వాడు. దేవుని యెడల మనకున్న బాధ్యత అట్టిదే. మనకు అప్పగింపబడిన దానంతటికీ మనం లెక్క అప్పగించవలసి యున్నది.

గృహనిర్వాహకమున్న చోట యాజమాన్యం కూడా వుంటాది. మనకు కలిగినదంతా దేవునిదే. అందువలన దేవునికి బాధ్యులం. దైవ సృష్టివలె మనం దేవుని సొత్తయిన వారం (ఆది 1:26). "మీరు మీసొత్తు కారు. విలువ పెట్టి కొనబడినవారు గనుక మీ దేహముతో దేవుని మహిమ పరచుడి" యని పౌలు చెప్పాడు (1 కొరింథీ 6:19). నిజానికి మనకు చెందినదేదీ లేదు (కీర్తన 24:1). మన సమయం, తలాంతులు, ధనము వగయిరా దేవుని సేవార్థమై వినియోగించుటకు ఆయన

"మరియు గృహ నిర్వాహకులలో ప్రతివాడును నమ్మకమైన వాడై యుండుట అవశ్యము" (1 కొరింథీ 4:2).

దేవుని యెదుట తమ గృహ నిర్వహకత్వపు బాధ్యతలను ఎరిగిన వారు చాల తక్కువమంది యున్నారు. పైన జెప్పిన లేఖన భాగమును మనం కొంత ఆలోచించుట మంచిది.

వాటిని మనకిచ్చారు. సమయం చాల విలువైనది. అది అతిత్వరగా గతించిపోవును (యాకోబు 4 : 13-14 ; 1:17) సమస్త యీవులు పై నుండియే వచ్చును (1 తిమో 6:7). నా ఆస్థి, నా ధాన్యము, నా పొలము, నాకొట్లు అని బుద్ధిహీనుడైన రైతు ఆలోచించాడు, గాని దేవుడు ఈ రాత్రే నీ ప్రాణము నడుగుచున్నారు. ఇవన్నీ ఎవరి వగును? అని ప్రశ్నించారు (లూకా 12:16-20).

మన బిడ్డలు, బంధువులు, మిత్రులు, యిళ్లు, భూములు, ఆయా వస్తువులు, ఆశీర్వాదములు, చివరకు కృప కూడ మనకు ఎరువు ఈయబడినవి. అవి మనకీయ బడినవని తలంచడం దురదృష్టం. అయితే ఎరువు ఈయబడినది వాపసు ఇచ్చేయాలనే సరికి మనకు కోపం రావడం సహజం. మనం గృహనిర్వాహకులమేగాని యజమానులవలె ప్రవర్తిస్తాం. అందువలన మన క్రియలకు లెక్క అప్పగింపబాధ్యులం.

గృహనిర్వాహకంలో 1) నమ్మకత్వము (1 కొరింథీ 4:2) 2) విధేయత (ద్వితీ 10:12, 13; 11:26-28; మత్త 7:21-23) 3) దేవునికే ప్రధమ స్థానము ఇచ్చుట ఇమిడియున్నవి (మత్తయి 10:37-39 ; లూకా 5:10-11)

*- డగ్లస్ హేరిస్*

## What is sin?

*"Sin" is out-of-fashion these days! Hardly ever is it mentioned anymore. Instead, people are said to be "sick" or to have a "disease," and their wrongs are excused away.*

*But sin has not vanished. In fact, the world's tolerant and permissive attitude toward sin has encouraged its rampant growth, so that it eats humanity's heart like a cancer. And, like cancer, it must be cut away from our souls if we are to live, spiritually.*

*What is sin? "... sin is the transgression of the law" (1 John 3:4). Not only is it sin when citizens violate the civil law (Romans 13:1,2), but sin is the violation of God's moral and spiritual laws, as written in the Bible. From the beginning of man's existence, these moral and spiritual laws have been true.*

*God forbids lying, stealing, laziness, adultery, homosexuality and other sensual immorality, greed, abuse, murder- and He calls these things sins, saying that all who do such things, "shall have their part in the lake which burns with fire and brimstone, which is the second death"* (Revelation 21:8).

# మొదటి శతాబ్దపు క్రైస్తవులు

## (The first century Christians)

*Kenneth McClain*


మొదటి శతాబ్దపు క్రైస్తవులు క్రీస్తు సంఘ సభ్యులు, దేవుని ఆరాధించుట కొరకు ప్రతి ఆదివారమున కూడు కొనేవారు (అపొ.కా. 20:7). ప్రభు రాత్రి భోజనంలో పాలు పొందేవారు (అపొ.కా. 2:42 ; 1 థెస్స 5:17), దేవుని పని కొరకు కానుక లిచ్చేవారు (1 కొరింథీ 16:2 ; 2 కొరింథీ 9:6-7). దేవుని వర్తమానం వినేవారు (అపొ.కా. 2:42 ; 20:7).

ఒండొరుల నుండి స్వాతంత్ర్యము కలిగిన స్థానిక సంఘముల ద్వారా ఈ క్రైస్తవులు కలిసి పనిచేసేవారు, కలిసి ఆరాధించేవారు. వారిని నడిపించుటకు గాను కేంద్రీయ ఆర్గనైజేషన్ యేదీ లేదు. ప్రతి స్థానిక సంఘము సంఘ పెద్దలతో నడిపింపబడేది (అపొ.కా. 14:23 ; ఫిలిప్పీ 1:1 ; తీతు 1:5). స్థానిక సంఘములు క్రీస్తుతో గల సార్వజనిక సంబంధము వలన కలుపబడి యుండేది. క్రీస్తే ప్రతిస్థానిక సంఘము యొక్క శిరస్సు.

మొదటి శతాబ్దపు సంఘ సభ్యులవలె మనం వుండాలంటే వారు ప్రకటించిన వర్తమానాన్నే ప్రకటించాలి - క్రీస్తు యొక్క మరణ సమాధి పునరుద్ధానములను ప్రకటించాలి. ప్రజలు యేసు నందు విశ్వాసముంచి ఆ విశ్వాసాన్ని ఒప్పుకోవాలి. పాపమునుండి మారుమనస్సు పొంది పాపక్షమాపణ నిమిత్తం బాప్తిస్మము పొందాలని బోధించాలి. (అపొ.కా. 2:38). మొదటి శతాబ్దపు క్రైస్తవుల వలే ఈ నాడు కూడ మనుష్యులు యేసుకులోబడాలి. అప్పుడే ఆయన వారిని తన సంఘముతో చేర్చుకొంటారు (అపొ.కా. 2:47).

నిజ క్రైస్తవుల మయితే కొత్తనిబంధన మాదిరిని, బోధలోను, ఆరాధనలోను ఆర్గనైజేషన్‌లోను, జీవితంలోను పునరుద్ధరించాలి. క్రీస్తు సంఘము యొక్క ధ్యేయం నాడు, నేడు ఒక్కటే! నశించిన దానిని వెదకి రక్షించుటే అది!!

– కెన్నెత్ మెక్లెయిన్



# సంఘము యొక్క ప్రాముఖ్యత

## (The Importance of the Church)

*William Woodson*



సంఘము యొక్క ప్రాముఖ్యతను లేఖనములు దిగువ రీతిగా చూపించుచున్నవి. నీ జీవితంలో దాని విలువను గమనించుము.

**1) సంఘము దేవునికి ప్రాముఖ్యమైనది :** దానిని ఆయన అనాదిలో సంకల్పించెను. అది ఆయన "క్రీస్తు యేసు నందు చేసిన నిత్య సంకల్పము" (ఎఫెసీ 3:11). అది ప్రవక్తల ద్వారా క్రమముగా బయలుపరచబడి యేసుక్రీస్తు యొక్క పరిచర్యలో పూర్ణముగా బయలుపరచబడెను. సంఘాన్ని సంకల్పించి, నెరవేర్చిన దేవునికి అది చెందును. దాని ప్రాముఖ్యత ఇందులో వ్యక్తమగుచున్నది.

**2) సంఘము యేసుక్రీస్తుకు ప్రాముఖ్యమైనది:** సంఘము స్థాపించబడునట్లు ఆయన మరణించెను. క్రీస్తు రక్తముతో సంఘము కొనబడెను (అపొ.కా. 20:28 ; ఎఫెసీ 5:25-26). ఆయన సంఘమునకు శిరస్సు (కొలస్స 1:18 ; ఎఫెసీ 1:22). దేవునికి మానవుని మధ్యవర్తి ఆయనే. ఆయన ద్వారానే సమాధానము సాధ్యమగును (1 తిమో 2:5; ఎఫెసీ 2:16) ఈ లోకాంతము వరకు ఆయన సంఘమును పాలించును (1 కొరింథీ 15:24-28). సంఘము క్రీస్తుకు అత్యంత ప్రాముఖ్యమైనది.

**3) దేవుని ప్రజలకు సంఘము ప్రాముఖ్య మైనది :** వారు దేవునితో సమాధాన పరచబడినవారు (ఎఫెసీ 2:16). వారు సజీవుడైన సత్యదేవుని సేవింతురు ; క్రీస్తు రాక కొరకు ఎదురుచూతురు (1 థెస్స 1:9, 10). సంఘములో క్రీస్తు నందలి నిరీక్షణనిలిచి యుండును (1 పేతురు 1:3). సంఘములో దేవుని సారూప్యములోనికి ఎదిగి యుండే లాగున సాధ్యమగును (2 కొరింథీ 3:18). దేవునికి క్రీస్తుకు సంఘము అతి ప్రాముఖ్యమైనది గనుకను, అది మన జీవితంలోను ప్రాముఖ్యమైనదే గనుకను, దానిని గూర్చి మనం ఎల్లవేళలా ఆసక్తి కలిగి యుండాలి. సంఘకృషిని విజయవంతం చేయాలి!

– విలియం వుడ్సన్

# క్రైస్తవ ఐక్యత యొక్క శక్తి

## (The Power of Christian Unity

*- Reuben Emperado*

ఐక్యతను గూర్చిన యభిప్రాయం క్రొత్తదేమీ కాదు. అది మానవుని తలంపుకాదు. ప్రభువైన యేసుక్రీస్తుకు అది చాల ఇష్టమైన తలంపు. యేసు చేసిన ప్రార్థనలన్నింటితో ఆయన అనుచరుల ఐక్యతను గూర్చి చేసిన ప్రార్థన తీవ్రమైనది. ఐక్యత బైబిలు భాషయైయున్నది. దానిని గూర్చి క్రొత్త నిబంధన లేఖకులు, ఆదిమ క్రైస్తవులు ఎక్కువ బోధించిరి (ఎఫెసీ 1:9-10; 1 కొరింథీ 1:10; ఫిలిప్పీ 1:27).

ఈ లోకంలో ఎక్కువ ఆందోళన, అనైక్యత పోరాటములున్నవి. వెలుగుశక్తులకును అంధకార శక్తులకును మధ్య నిత్య పోరాటము జరుగుచునే యున్నది. దేవునికి మానవునికి మధ్య సంఘీభావము లేక, గొప్ప అగాధమున్నది. ప్రతి మానవునిలోను అంతర్యుద్ధము సంభవించుచున్నది. శరీరానికి ఆత్మకు మధ్య పోరాటము జరుగుచునే యున్నది. నైతిక తలంపులతోను పాపము తలంపులతోను మానవుడు సతమతమవుచున్నాడు. ఈ లోకం, మానవజాతి విడిపోయి యున్నారు. క్రీస్తు లేకుండా ముక్కలై యున్నారు. క్రీస్తు ఒక్కడు మాత్రమే ఈ లోకాన్నంతటినీ ఏకము చేయగలరు.

ఆదియందు దేవుడు ఈ విశ్వాన్ని కలుగజేసెను. అప్పుడు గందరగోళం యేమీ లేదు. దానిలో అందమున్నది. ఏకత్వమున్నది. సంఘీభావమున్నది. గాని దానిలో పాపము ప్రవేశించినప్పుడు లోకంలో యున్న అందం అంతా, ఐక్యత, శాంతి అంతా పటాపంచలై పోయింది. పాపము తరువాత మరణం ప్రవేశించెను. ఈ సృష్టి అంతయు భరింపరాని పాపభారముచే మూలుగుచున్నది. ఈ లోకంలో ఏకత్వము, క్రమము తిరిగి ప్రతిష్ఠించడానికి క్రీస్తు వచ్చెను. దాన్ని ప్రకటించి, నిరూపించి, కొనసాగించడం ఆయన సంఘము యొక్క బాధ్యతయై యున్నది.

క్రొత్త నిబంధనలో యోహాను సువార్త 17వ అధ్యాయము ప్రాముఖ్యమైనది. మన ప్రభువు సిలువపై మరణించక ముందు చేసిన ప్రార్థన అక్కడ యున్నది. దానిలో ఆయన పలు సంగతులను గూర్చి ప్రార్థించారు. ఆయన తనను మహిమ పరచుటను గూర్చి ప్రార్థించెను. (1వచనం) తన 11మంది అపొస్తలుల ఏకత్వాన్ని గూర్చి ప్రార్థించారు

(11,12 వచ). ఆ శిష్యులను ప్రతిష్ట చేయు నిమిత్తం ప్రార్థించారు (17వచ), శిష్యుల యొక్క సంతోషం కొరకు ప్రార్థించారు (13వచ), మరియు భవిష్యత్తులో శిష్యులయ్యే వారందరి ఐక్యత కొరకు ప్రార్థించారు. (20-23 వచ).

క్రీస్తు శిష్యుల యొక్క ఏకత్వాన్ని గూర్చి ఇప్పుడు తెలిసికొందాము (20-26వచ). 20వ వచనంలో యేసు తన శిష్యులను గూర్చి భవిష్యత్తులో శిష్యులుగా కాబోయే వారిని గూర్చి ప్రార్థించారు. ఆయన యిట్లు పలికెను: "మరియు నీవు నన్ను పంపితివని లోకము నమ్మునట్లు తండ్రీ నా యందు నీవును నీ యందు నేనును ఉన్న లాగున, వారును మన యందు ఏకమై యుండవలెనని వారి కొరకు మాత్రము నేను ప్రార్థించుట లేదు, వారి వాక్యము వలన నా యందు విశ్వాసముంచు వారందరను ఏకమై యుండవలెనని వారి కొరకును ప్రార్థించుచున్నాను" (20,21 వచ).

నీవు క్రైస్తవుడవైతే, నీ పేరు యోహాను 17లో యున్నది. అపొస్తలుల వాక్యము ద్వారా విశ్వాసులైన వారి పేర్లు అందులో ఇమిడి యున్నవి. యేసు మన కొరకు ప్రార్థించు చుండెను. ఆయన మన ఐక్యత కొరకు ప్రార్థించెను.

ఈ ఏకత్వానికి కేంద్రం ఎవరు? యేసు క్రీస్తు. క్రీస్తునందలి విశ్వాసము మనందరినీ దేవుని యొద్దకు క్రీస్తు యొద్దకు నడిపించినది. మనం బాప్తిస్మము పొందినపుడు క్రీస్తు శరీర మైన సంఘముతో మనం చేర్చబడ్డాము (అపొ.కా. 2:47; 1 కొరింధీ 12:13). దేవుడు భూమిపై కోరునట్టి పరలోక ఏకత్వము విశ్వాసము వలన సాధ్యమగును.

క్రీస్తులో ఏకత్వమంటే ఆయన వాక్యము లో నిలిచియుండాలి. "క్రీస్తు బోధ యందు నిలిచియుండక దానిని విడిచి ముందుకు సాగు ప్రతివాడును దేవుని అంగీకరింపని వాడు, ఆ బోధయందు నిలిచి యుండువాడు తండ్రిని కుమారుని అంగీకరించువాడు" (2 యోహాను:9), క్రీస్తు బోధయందు విశ్వాస ముంచువాడు ఆయన వ్యక్తిత్వము నందు విశ్వ సించువాడు (లూకా 6:46).

దేవుని వాక్యము మానవుని కలుపుతాది గాని మానవుని బోధ వానిని విడదీస్తాది. మానవులు తమ అభిప్రాయములనే గొప్పగా ఎంచుకొన్నప్పుడు విశ్వాసుల మధ్య వారు భేదాభిప్రాయముల నేర్పరచుతారు. మనం దేవుని వాక్యము చొప్పున మాత్రమే నడుచు కొనినప్పుడు దేవుడు కోరు ఏకత్వం సాధ్యం.

క్రైస్తవ ఐక్యతలో గొప్ప శక్తి యున్నది. "ఇద్దరి కష్టము చేత ఉభయులకు మంచి ఫలము కలుగును గనుక ఒంటిగాడై యుండుట కంటే ఇద్దరు కూడి యుండుట మేలు. వారు పడిపోయిన ఒకడు తనతోటి వానిని లేవనెత్తును; అయితే ఒంటరి గాడు పడిపోయిన యెడల వానికి శ్రమయే

కలుగును. వాని లేవనెత్తువాడు లేకపోవును. ఇద్దరు కలిసి పండుకొనిన యెడల వెట్ట కలుగును. ఒంటరివానికి వెట్ట ఎలాగు పుట్టును? ఒంటరియగు ఒకని మీద మరియొకడు పడిన యెడల ఇద్దరు కూడి వాని నెదిరింప గలరు; మూడు పేటల త్రాడు త్వరగా తెగిపోదుగదా?" (ప్రసంగి 4:9-12).

క్రైస్తవులు ఏకమై యుండుట వలన కలుగు మేలును గుర్తించండి. ఒంటరిగా యుండుటకంటే ఇద్దరు కూడియుండుట మేలు అని జ్ఞానియైన సాలొమోను చెప్పాడు. మన కష్టానికి మంచి ఫలితం ఐక్యత సాధించును.

మత్తయి 18:19లో ఏకత్వము వలన మన ప్రార్థనలకు బలము చేకూరునని ప్రభువు చెప్పారు: "మరియు మీలో ఇద్దరు తాము వేడుకొను దేనిని గూర్చియైనను భూమిమీద ఏకీభవించిన యెడల అది పరలోక మందున్న నా తండ్రి వలన వారికి దొరుకునని మీతో చెప్పుచున్నాను."

దేవుని ప్రజలు ఏకభావము ఏకతాత్ప ర్యము కలిగి యుండినప్పుడు దేవుడు వాని విజ్ఞాపన విని వారడిగినది యిత్తునని వాగ్దానం చేసారు. ఏకత్వములోయున్న శక్తి ఎంత గొప్పదో!

క్రీస్తు శరీరంలో ఏకత్వము వలన అభివృద్ధి సాధ్యమగును. సహోదరుల ఐక్యత కలిగి యుండుట వలన వారు సంఖ్యాపరం గాను ఆత్మీయంపరంగాను అభివృద్ధి చెందుదురు. అపొస్తలుల కార్యముల గ్రంధములో ఈ వాస్తవం వక్కాణించబడింది. ఆదిమ శిష్యులు తమ దైనందిన సహవాసంలో ప్రార్థనలోను, బైబిలు పఠనంలోను కలిసి యుండిరని చెప్పబ డింది. వారు సమిష్టిగా యుండి తమ భౌతిక సంగతులను ఒండొరులతో పంచుకొనిరి. తద్వారా వారు మానవుల దయను దేవుని దయను పొందిరి (అపొ.కా. 2:42-47). మరియు ప్రతి దినము రక్షింపబడినవారు క్రీస్తు శరీరముతో చేర్చబడుచుండిరి. ఐక్యత వలన దేవుడు మహిమ పరచబడును. ప్రజలు క్రీస్తువైపు ఆకర్షింపబడుదురు (యోహాను 17:21). మన మధ్య ఐక్యతయుండుట వలన సువార్త వ్యాపించును. క్రీస్తు నిరూపింప బడును. ఐక్యతే సువార్త.

సమాధాన సువార్త ప్రకటించే బాధ్యత సంఘానిదే (2 కొరింథీ 5:18-21). తిరుగు బాటు చేయు ప్రతివానిని ఐక్యతలో సమకూ ర్చుటకు సువార్త దేవుని శక్తియైయున్నది. పాపిని దేవుని యొద్దకు నడిపించే శక్తి అదొక్కటి మాత్రమే.

ఆత్మ కలిగించు ఐక్యతను కాపాడు కొనుటకు మనందరము తీవ్రముగా ప్రయత్నించెదము గాక! (ఎఫెసీ 4:3).

– రూబెన్ ఎంపెరాడో.

# విధేయులే రక్షింపబడుదురు

## (Only the obedient will be Saved)

*- Rick Cunningham*

"ఒకసారి రక్షింపబడితే నిత్యమూ రక్షింప బడినట్లే"యని కొందరు తలస్తారు. ఒకడు నిజంగా రక్షింపబడితే, దేవుని ఆత్మ కలిగిన వాడైతే అతడు పడిపోలేడని వారు వాదిస్తారు. అతడు పడిపోతే నిజానికి అట్టివాడు రక్షింపబడిన వాడు కాదు.

పైన చెప్పబడిన సిద్ధాంతం పచ్చి అబద్ధం. ప్రజలు రక్షింపబడి, తప్పిపోయి, మరల స్థిరపరచబడట సాధ్యమే. నిజానికి రక్షింపబడిన తరువాత లోకము వైపు తిరుగరాదని పరిశుద్ధాత్ముడు మనలను హెచ్చరించుచున్నాడు.

"నేడు మీరాయన శబ్దము వినినయెడల అరణ్యములో శోధన దినమందు కోపము పుట్టించినప్పటి వలె మీ హృదయములను కఠిన పరచుకొనకుడి. నలువది సంవత్సర ములు నా కార్యములు చూచి మీ పితరులు నన్ను పరీక్షించి శోధించిరి. కావున నేను ఆ తరము వారి వలన విసిగి వీరెల్లప్పుడును తమ హృదయాలోచనలలో తప్పిపోవు చున్నారు. నా మార్గములను తెలిసికొనలేదు గనుక నేను కోపముతో ప్రమాణము చేసినట్టు వారు నా విశ్రాంతిలో ప్రవేశింపరని చెప్పితిని. సహోదరులారా జీవము గల దేవుని విడిచిపోవునట్టి విశ్వాసములేని దుష్ట హృదయము మీలో ఎవని యందైనను ఒకవేళ ఉండునేమో అని జాగ్రత్తగా చూచుకొనుడి" (హెబ్రీ 3:7-12).

మన క్రియలు, మాటలను బట్టి దేవుడు మనలను అంగీకరించునో లేదో తెలియ నగును. "ఒకడు నన్ను ప్రేమించిన యెడల వాడునా మాటగైకొనునని" యేసు చెప్పెను (యోహా 14:23). పరిశుద్ధాత్ముడు అపొస్తలులకు ఆబోధను జ్ఞాపకము చేసెను (యోహాను 14:26).

మిత్రుడా, నీ క్రియలెట్లున్నను రక్షణ స్థిరమని తలంచవద్దు. మనం రక్షింపబడా లంటే ప్రభువుకు తప్పక లోబడాలి. దీనికి భిన్నమైనది ప్రభువు బోధకాదు.

*- రిక్ కన్నింగమ్.*



# స్త్రీ యొక్క విలువ! బిడ్డలపై ఆమె ప్రభావము

## (Her Power Over Her Children)

*- Betty Burton Choate*



రాహేలు తన భర్తయైన యాకోబును చూచి "నాకు గర్భఫలము నిమ్ము; లేనియెడల నేను చచ్చెదననెను" (ఆది.కా. 30:1). తన అక్కయైన లేయా పిల్లలను చూచి రాహేలు బహుగా అసూయపడెను. తనకొక కుమారుని యిమ్మని ఆమె దేవునికి తీవ్రముగా ప్రార్థించెను. అప్పుడామె గర్భవతియై కుమారుని కని దేవుడు నా నింద తొలగించె ననుకొనెను. మరియు ఆమె యెహోవా నాకు మరియొక కుమారుని దయచేయును గాక అనుకొని అతనికి యోసేపు అను పేరు పెట్టెను" (ఆది.కా. 30:22-24).

బెన్యామీను పుట్టేసరికి యోసేపు వయస్సు ఎంతో మనకు తెలియదు. గాని బెన్యామీను పుట్టగానే రాహేలు మృతి బొందెను. ప్రాణము పోవుచుండగా ఆమె అతనికి బెనోని అని పేరు పెట్టెను. అనగా దుఃఖ పుత్రుడని యర్థము. అయితే బాల్య దశలో యోసేపుకు ఎట్టి తర్ఫీతు ఇయ్యబడెనో చెప్పబడలేదు.

యాకోబే అతని తన దగ్గర ఉంచుకొని దేవుని గూర్చి బోధించెనా? యోసేపుకే కాదు అతడు తన కుమారులందరికి దేవుడు తనతో ఎట్లు మాట్లాడెనో చెప్పియుండును. అతడు తన అన్నయైన ఏశావు యొక్క ఉగ్రత నుండి పారిపోవుచు ఒక రాతిని తలగడగా చేసికొని

నిద్రించు చున్నప్పుడు కనిన కలను గూర్చి అతడు వారికి వివరించి యుండును. అతడా కలలో ఆకాశమునకు భూమికి వేయబడిన నిచ్చెనను, దానిపై దూతలు ఎక్కి దిగుచు న్నట్లు ఆ కలలో చూచెను. మరియు యెహోవా దానికి పైగా నిలచి - "నేను నీ తండ్రియైన అబ్రహాము దేవుడను, ఇస్సాకు దేవుడనైన యెహోవాను" అని అతనికి తెలియ జేసెను (ఆది.కా. 28:13). అతడు దేవుని దూతతో రాత్రంతా ఏలాగు పెనుగులాడాడో తత్ఫలితముగా తనకుకుంటి తొడ ఎట్లు కలిగెనో వారికి చెప్పెను.

అయితే యోసేపు ప్రవర్తనకు, లేయాకుమారుల ప్రవర్తనకు గల వ్యత్యాసమును మనం చూచునప్పుడు, రాహేలు యొక్క ప్రార్థన జీవితంలో గల విలువను మనం చూడవచ్చును. ఆమె ఒక కుమారునికొరకు ఇంచుమించు ఏడు సంవత్సరములు ప్రార్థించెను. తాను గొడ్రాలై యుండుటను బట్టి ఆమె బహుగా దుఃఖిం చెను. గాని కుమారుని కొరకు ప్రార్థించెను. ఆశ పడెను. చివరకు ఆమె తల్లియైనప్పుడు తన ఆత్మీయ బాధ్యతను చక్కగా నిర్వర్తించెను. యాకోబుకు కలిగిన 12మంది కుమారులు, ఒక కుమార్తెలలో సజీవమైన విశ్వాసము గల వ్యక్తిని ఒక్కడినే మనం చూసాము. అతనికి మాత్రమే రాహేలు ఉపదేశించియుండెను. గనుక యోసేపు యొక్క పరిపూర్ణ విశ్వాసము తన తల్లి యొద్ద నుండి కలిగెనని మనం గ్రహించుకోవచ్చును.

మానవ తత్వాన్ని మనం ఎరుగుదుము గనుక, యాకోబు కూడా తాను ప్రేమించిన భార్యకే తన హృదయాన్ని విప్పి చెప్పియుం డును. దేవుడు చెప్పిన పలుకులన్నియు, ఎదిగిన విశ్వాసమంతయు అతడామెతో పంచుకొని యుండును. బాలుడైన యోసేపు యాకోబు కనిన కలలను గూర్చి, తల్లి చేసిన ప్రార్థనలను గూర్చి పదేపదే అడుగుచు పెరుగుచు యుండేవాడని మనం అనుకో వచ్చును.

యోసేపు యొక్క యౌవనహృదయంలో విశ్వాస పలుకులు, పాఠములు బలముగా నాటుకొనెను. అవన్నీ అతడు ఐగుప్తులో పరదేశిగా యున్నపుడు అతనికి బలాన్ని సమకూర్చాయి. అతనిపై అపనిందలు వేయబడ్డాయి. బానిసయై యుండెను. చెరసాలలో వేయబడెను. అయినను దేవుడ తనితో యున్నట్లు యోసేపు ఎన్నడు మరువ లేదు. తన కుట్రదారుల నందరిపై విజయాన్ని సాధించేలాగున దేవుడతనికి సహాయం చేసెను. (ఆది.కా. 45:7-8).

నేటి ప్రపంచములో తల్లులుగా యున్న వారు బిడ్డలకు తమ మాటల ద్వారా, విశ్వాస క్రియల ద్వారా, మంచి మాదిరి ద్వారా బోధించాలి. తద్వారా వారు రేపటి భావి జీవితాన్ని ధైర్యంగా ఎదుర్కొన గలరు.

- బెట్టీ బర్టన్ ఛోట్

# మూడు, నాలుగు తరములు

## (The 3rd and 4th Generation)

*- David Tarbet*

నిర్గమ 20:5లో దేవుడు, "నన్ను ద్వేషించు వారి విషయములో మూడు నాలుగు తరముల వరకు తండ్రుల దోషమును కుమారుల మీదికి రప్పించుదును" అని చెప్పిన మాటను గూర్చి తరచు ఆలోచించేవాడను. దేవుడు తన కోపాన్నిమూడు, నాలుగు తరముల వరకే పరిమితం చేయడంలో ప్రాముఖ్యత యున్నది. దాన్ని ఆయన 6,7 లేక 10 తరముల వరకు కొనసాగించక పోవడం విశేషం.

నిజానికి విశేషంమేమంటే, మూడు నాలుగు తరముల వారు ఒకే సమయంలో జీవిస్తూ యుంటారు. వీరు ఒకరినొకరు ప్రభావితులను చేస్తుయుంటారు. ఒక తరము వారి పాపపు జీవితం ఆ తరములో యున్న వారందరిలో కనబడతాది. పిల్లలు తమ తలిదండ్రులను, మనుమలు తమ తాతలను,ముని మనుమలు తమ ముత్తాతలను మాదిరిగా ఎంచుతారు. ప్రతితరము వారు తమకు ముందున్న తరము వారి దుష్ప్రవర్తనను అనుకరిస్తారు. ఈ తరముల వారు ఇట్లు ఒకరినొకరు అనుకరించుటచే దేవుడు తన కోపాన్ని మూడు నాలుగు తరముల వరకు కొనసాగించడం యుక్తమే.

దుష్ ప్రవర్తన పిల్లల మీద, మనుమల మీద, ముని మనుమల మీద ఇంత పలుకుబడి కలిగియుంటే, నీతి గల ప్రవర్తన కూడ శక్తివంతమైన ప్రభావము కలిగియుం డును. తలిదండ్రులు తమ ఆత్మీయ జీవితం యొక్క మాదిరి పిల్లలు తమతో జీవించునంత కాలము మట్టుకే ఉంటాదని తలంచడం తీవ్రమైన పొరబాటే. వాస్తవమేమంటే, పిల్లలు పెద్ద వారైనను సరే తలిదండ్రుల యొక్క మంచి ప్రభావం వారిపై ఎల్లప్పుడు ఉంటాది. తాతల యొక్క మంచి పేరు తమ మనుమలపై ప్రభావం చూపదా? అట్లే ముత్తాతలు కూడాను!

అందువలననే మనందరం ప్రభువుకు ఆయన సంఘానికి ఎల్లప్పుడు నమ్మకంగానే జీవిస్తూ యుండాలి. మనం నెలకొల్పే మాదిరి మన బిడ్డలను, మనుమలను, ముని మనుమలను కూడా సత్ప్రవర్తన కొరకు పురికొల్పాలి. ఇంకోమాటలో తలిదండ్రుల యొక్క బాధ్యత ఎన్నడు ముగింపుకు రాదు. వారు మంచికో చెడుకో తమ బిడ్డలను ప్రభావితులను చేస్తూనే యుంటారు. అందువలన అంతము వరకు నమ్మకముగా యుండుము. నీ విశ్వాసమును బట్టి నేర్పు పాఠములు నీవు వెడలిపోయిన తరువాత కూడా పని చేస్తూ యుంటాయి!

*- డేవిడ్ టార్బెట్*

# బాలుడు నడువవలసిన త్రోవ నేర్పుము

**(Train Up a Child)**

*- Jack Harriman*

"బాలుడు నడువ వలసిన త్రోవను వానికి నేర్పుము. వాడు పెద్ద వాడైనప్పుడు దాని నుండి తొలగిపోడు" అని జ్ఞానియైన సొలొమోను చెప్పాడు (సామె 22:6).

బాలుడు నడువవలసిన త్రోవను నేర్పుము అనుటలో అతడు పయనించడానికి సరియైన మార్గము, సరికాని మార్గములున్నా యని దానియర్థము. అతడు సరియైన మార్గములో పయనించాలంటే దాన్ని గూర్చి అతనికి నేర్పాలని దాని భావము. "బాలుని హృదయములో మూఢత్వము స్వాభావిక ముగా పుట్టును. శిక్షాదండము దానిని వానిలో నుండి తోలివేయునని" కూడా సొలోమోను చెప్పాడు (సామె 22:15). ఏలయనగా "బెత్తమును గద్దింపును జ్ఞానము కలుగ జేయును. అదుపులేని బాలుడు తన తల్లికి అవమానము తెచ్చును" (సామె29:15).

మన బిడ్డలు సరియైన మార్గములో పయనించుటకు నేర్పాలంటే, ఆ మార్గమును మొదట మనం ఎరిగి యుండాలి. "గ్రుడ్డివాడు గ్రుడ్డి వానికి త్రోవ చూపిన యెడల వారిద్దరు గుంటలో పడుదురు గదా!" (మత్త 15:14). సరియైన మార్గం మనము ఎరుగకపోతే మన బిడ్డలకు దాన్ని గూర్చి ఎట్లు శిక్షణ ఇయ్య గలం?

మన బిడ్డలను సరియైన మార్గములో పయనింపజేయాలంటే, ఆ మార్గమున మనమే పయనిస్తుయుండాలి. "తల్లి ఏలాగో, పిల్లా అట్లే; "తండ్రి ఎట్లో, కుమారుడు అట్లే" అనే నానుడి వాస్తవమే. ధనము, భోగము జీవితంలో ప్రధానములని మనం నేర్పిస్తే వాళ్ళు అట్లే నమ్ముతారు. ఆత్మీయ సంగతుల కంటే భౌతిక సంగతులే ప్రాముఖ్యమని మనం నేర్పితే వాళ్ళు అదే నిజం అనుకొంటారు.

మన బిడ్డలు సరియైన మార్గంలో పయనించాలంటే వాళ్ళకు శిక్షణ ఇయ్యాలి. దేవుని గూర్చి, మానవుని గూర్చి సరియై భావాలను మనం వారి మనసులలో నింపి లేనియెడల వారు దైవభయం, జ్ఞానం లేనివారై నశిస్తారు (హోషేయ 4:6). మంచి సంగతులను పదే పదే వారికి ఉపదేశించాలి అప్పుడు వారు నేర్చుకొంటారు. ఒకసారి చెబితే సరిపోదు, చెప్పి చేయించాలి. పిల్లలు తలిదండ్రుల అధికారము క్రిందయున్నంత కాలము వారికి నేర్పించే బాధ్యత తలిదండ్రులదే.

నీకు మార్గము తెలుసా? ఆ మార్గములో నీవు పయనించు చున్నావా? నీ బిడ్డలకు దాన్ని నేర్పుచున్నావా?

– జేక్ హేరిమన్

# కుటుంబ విలువలు
## (Family Values)

*- John Gipson*



తలిదండ్రుల ప్రేమ యొక్క ప్రాముఖ్యత చాటే సమయం యిది. యౌవన స్త్రీలు తమ శిశువులను ప్రేమించాలని వృద్ధ స్త్రీలు వారికి నేర్పాలి (తీతు 2:4). వారికొక వసతి, వస్త్రములు, ఆహారము యిస్తే చాలదు. వారిని సున్నితంగా ప్రేమించే బాధ్యత మనది. కొంత మంది పిల్లలకు తమ తలిదండ్రుల నుండి లభించవలసిన ప్రేమ, అభిమానములు లభించవు.

అయితే తలిదండ్రులను సన్మానించ డానికి పిల్లలు నేర్చుకోవాలి (నిర్గమ 20:12). దేవుడు పిల్లలపై తమకిచ్చిన అధికారాన్ని జ్ఞానం గల తలిదండ్రులు గుర్తిస్తారు. తమ బాధ్యతలను నిర్వర్తిస్తారు. క్రమశిక్షణ లేని పెరుగుదల మంచిది కాదు. క్రమశిక్షణ లేకుండా బిడ్డలను గాలికి వదిలేస్తే వారు సజ్జనులు కాలేరు.

బిడ్డలు తమ కియ్యబడిన శిక్షణను బట్టే తయారవుతారని ఎరిగి జ్ఞానియైన సొలోమోను ఇట్లు వ్రాసాడు. "బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము; పెద్దవాడైనప్పుడు వాడు దాని నుండి తొలగిపోడు" (సామె 22:6). తలిదండ్రులు ఎట్టి వారైనను బిడ్డలను క్రమశిక్షణలో పెంచుట సాధ్యమే. అందు వలనే, బాలుడు నడువవలసిన త్రోవను వానికి నేర్పుము; నీవును దానిలో నడువుమని ఒకాయన అన్నారు.

యిద్దరు వ్యక్తుల వలన ఈ లోకంలో ఒక శిశువు జన్మిస్తాడు. అదే యిద్దరి వలననే బాలునికి ఈ లోకంలో కావలసినదంతా లభిస్తాది. అందువలన బిడ్డలను తగురీతిగా పెంచుటలో తల్లి, తండ్రి కూడా సమయం వెచ్చించాలి.

బిడ్డల యెడల మన బాధ్యత తను నెరవేర్చుట కంటే ఎన్ని గొప్పపనులు సాధించిన ఏమి ప్రయోజనము? నీ బిడ్డ శ్రేష్టమైన సంగతులను పొందనర్హుడని గుర్తుంచు కొనుము

– జాన్ గిప్సన్

# నీవు, నీ ఆరాధన

## (Worship and You)

*- Bill McFarland*

కలిసి ఆరాధించుటలో కలిగే శక్తి మనందరకూ అవసరమే. మనము ప్రేమ చూపుటకును సత్కార్యములు చేయుటకును, దేవుని వైపు తిరిగి యుండుటకును అవసరమైన శక్తి దానిలో యున్నది.

మన కూటములలో నిజమైన సహవాసము, ఆత్మీయ ఆరాధన యుండాలని మనం కోరుకొనుట సహజమే. అర్ధ రహితమైన ఆచారకర్మలు దేవుని ఘనపరచవు. ఆయన బిడ్డలను ప్రోత్సహించవు. మనం ఆయనకు ఆత్మీయ బలులనర్పించే అనుభవం పొందాలి. మనం చేసే ఆరాధన ఆత్మీయంగా యుండాలంటే మనం యేమి చేయాలి?

**ఆరాధనకు ముందు సిద్ధపడు:** దేవుని సాన్నిధ్యంలో యుంటూ ఆయనకు ఘనత మహిమలు చెల్లించడం సిద్ధపడకుండా సాధ్యపడదు. హృదయంలో లేనిదానిని అది దేవునికి అర్పింపజాలదు. సాత్వికముతోను, కృతజ్ఞతతోను, స్తుతితోను ముందుగా దానిని నింపు. నీ దేవునికి నీ హృదయాన్ని కుమ్మరించుటకు ముందుగా సిద్ధపడు.

**ఆరాధనలో పాల్గొను:** ఆరాధనయనే మాట చురుకైనది. నీ ఆరాధనను ఇంకొకరు చేయజాలరు. నీ హృదయాన్ని పరీక్షించుకో. తీవ్రముగా ప్రార్థించు. స్తుతి చెల్లిస్తూ నీ స్వరాన్ని ఎత్తు. దేవుని వాక్యం ధ్యానించు. దాన్ని గ్రహించుకో. దేవుని దగ్గరకు రా. ఆరాధనలో చురుకుగా పాల్గొనకుండా ఇవన్నీ చేయుట అసాధ్యం.

**ఆరాధనానంతరం అనుసరించు:** నీవు చేసిన ఆరాధన వలన నీకు మేలు కలగాలి. నీ నాలుకను అదుపులో యుంచుకో. ఈ లోక మాలిన్యము అంటకుండా చూచుకో. నిస్సహాయుల యెడల, పేదల యెడల దయ కలిగి యుండు. అట్లు చేయుటలో నీ విశ్వాసము నిష్ఫలము కాదని నిరూపిస్తావు. జీవించడానికి ఆరాధన నిన్ను సిద్ధపరచెనని, ఆరాధన కొరకు జీవితం నిన్ను సిద్ధపరచెనని నీవు కనుగొందువు.


ఆరాధన ఆనందదాయంకంగా యుండాలంటే దానిలో నీవే కీలకమైన వాడవు. ఈ విషయంలో తమ పాత్రను ప్రతివారు అంగీకరించుదురు గాక!

*- బిల్ మెక్ ఫార్లెండ్*

# ప్రభు రాత్రి భోజనం ద్వారా ఆరాధన

## (Worship in Communion)

*- David W. Chadwell*



ఒకడు క్రైస్తవుడు కాగానే అతడు కొత్తగా జన్మించిన వాడవుతాడు. భౌతిక జన్మకు ఆత్మీయ జన్మకు చాలా పోలికలున్నాయి. భౌతిక జన్మలో పుట్టగానే శిశువు ఆ కుటుంబ సభ్యుడవుతాడు. ఆత్మీయ జన్మలో, ఆత్మీయ శిశువు దేవుని కుటుంబములో, క్రీస్తు సంఘములో నూతన సభ్యుడవుతాడు.

బాప్తిస్మము ద్వారా నూతనముగా జన్మించిన తరువాత క్రైస్తవుడు యేసుక్రీస్తుతో వ్యక్తిగత సంబంధము నేర్పరచు కొంటాడు. అతడు పొందు సమస్త ఆత్మీయాశీర్వాదములు క్రీస్తు ద్వారా పొందుతాడు (ఎఫెసీ 1:3). తన ఆత్మీయ జీవితం కొరకు అనుదినం అనుక్షణం క్రైస్తవుడు క్రీస్తుపై ఆధారపడియుండాలి. దాన్ని జ్ఞాపకం వుంచుకొనుట కొరకు క్రీస్తువారు మనకు ప్రభురాత్రి భోజనాన్ని యిచ్చారు.

### ప్రభురాత్రి భోజన ప్రయోజనం

క్రైస్తవులుగా యుండుటకు నిశ్చయించు కొనినవారు ప్రభురాత్రి భోజనం యొక్క ప్రయోజనాన్ని గ్రహించుకోవాలి. ప్రభురాత్రి భోజనాన్ని గూర్చి ఇయ్యబడిన హెచ్చరికలను జాగ్రత్తగా మన్నన చేయాలి. ప్రభురాత్రి భోజనయొక్క నిజ ఉద్దేశ్యంయేమిటి?

**1. త్యాగపూరితముగా యేసు తన శరీరాన్ని మరణం మట్టుకు బలిగా అర్పించె నని ప్రభురాత్రి భోజనం మనకు జ్ఞాపకం చేయును** (మత్తయి 26: 26-29, మార్కు 14:22-25; లూకా 22:14-20; 1 కొరింథీ 11:24, 25). రొట్టెను తినునప్పుడు క్రైస్తవులు క్రీస్తుయొక్క పాపరహిత శరీరాన్ని

జ్ఞాపకం చేసి కొందురు. ద్రాక్షరసాన్ని సేవించునప్పుడు ఆయన పరిశుద్ధ రక్తాన్ని జ్ఞాపకం చేసికొందురు.

1 కొరింథీ 11:23-24లో ప్రభురాత్రి భోజనం యొక్క ప్రయోజనం తెలియజేయ బడింది.

**2. ప్రభురాత్రి భోజనము నాచరించుట వలన క్రైస్తవుడు క్రీస్తునందున్న తన విశ్వాసాన్ని ప్రకటించును. ఆయన మరణమును ప్రచురించును.** (1 కొరింథీ 11:26). క్రీస్తు శరీరధారియై వచ్చెనని ఆయన ప్రాణాన్ని పాపుల కొరకు బలి యిచ్చెనని ప్రభురాత్రి భోజనం చాటును.

**3. ప్రభురాత్రి భోజనం ద్వారా క్రీస్తు జీవించుచున్నారని, ఆయన మరల తిరిగి వచ్చునని మన విశ్వాసాన్ని లోకానికి ప్రకటింతుము:** దేవుడాయనను మృతులలో నుండి లేపెను. ఆయన మరల తప్పక వచ్చును! ప్రభురాత్రి భోజనం ద్వారా క్రైస్తవుడు వెనుకకు తిరిగి ఆయన మరణాన్ని చూచును. ముందుకు తిరిగి ఆయన రెండవ రాకకు ఎదురు చూచును.

**4. ప్రభురాత్రి భోజనంలో పాల్గొనుట ద్వారా క్రైస్తవుడు మిగతా క్రైస్తవులతో గల బంధాన్ని మిక్కుటముగా ప్రకటించును (1 కొరింథీ 11:33).** ఆరాధనలో అతడు ప్రభువుతో తనకు గల ప్రత్యేక సంబంధాన్ని, యితర క్రైస్తవులతో గల సహవాస బంధాన్ని ఉద్ఘాటించును. ప్రభురాత్రి భోజనంలో క్రైస్తవుడు వ్యక్తిగతంగా క్రీస్తుతో సహవాసము కలిగియుండును. సంఘపరంగా సంఘమంతయు క్రీస్తుతో సహవాసాన్ని కలిగియుందురు.



ప్రభురాత్రి భోజనం ప్రాముఖ్యమైనది. దాన్ని అయోగ్యముగా ఆచరిస్తే క్రీస్తు మరణం విషయంలో ఒకడు అపరాధియగును. ఆత్మీయ బలహీనతను అది సూచించును (28వ). అందువలన ఒకడు తన్నుతాను పరీక్షించు కొనవలెను. దాన్ని ఆచరించు వ్యక్తిగత క్రైస్తవులు వ్యక్తిగతంగా క్రీస్తుతో సహవసించకపోతే సంఘపరమైన ఆత్మీయ ఆరాధన అసంభవమగును!

– డేవిడ్ చాడ్వెల్

# ఆరాధన ఒక అలవాటా?

## (Worship, a Habit?)

*- Ron Stough*


ఆరాధనకు క్రమముగా రాని క్రైస్తవులను మనం ప్రశ్నిస్తే, "నేను ఆరాధనకు రావాలి గాని, ఆ అలవాటు తప్పిపోయిందని" సాధారణంగా వారు జవాబిస్తారు. మరలా ఏదో ఒక రోజు ఆరాధనకు వస్తాం అని వారు చెబుతూయుంటారు.

ఉదయాన్నే పళ్ళు తోముకొనడం, వ్యాయామం చేయడం ఎటువంటి అలవాట్లో అట్లే ఆరాధనకు వెళ్ళుట కూడా ఒక అలవాటని కొందరనుకొంటారు. ఆరాధన మన జీవితంలో ఒక భాగమని మనం తలంచకపోతే ఆ 'యలవాటు నుండి తొలగిపోయే ప్రమాదమున్నది.'

ఈ విశ్వానికంతటికీ కర్తయైన దేవుని ఘనపరచడం మహిమ పరచడం ఆరాధన యొక్క ముఖ్య ఉద్దేశ్యం. మన జీవితంలో ప్రతిదినంలోను భక్తి, శ్రద్ధలు దీనికవసరం. దేవునితో మనం ప్రతిదినం గడుపుచు ఆయనతో సన్నిహితంగా జీవిస్తుయుంటేనే ఆయనను ప్రతి ఆదివారం సహజముగా కూడి ఆరాధించగలం. ఘన పరచగలం. యేసును మన కొరకు సిలువపై బలియిచ్చిన ప్రేమను మనం పూర్తిగా గ్రహించుకొన్నపుడు మాత్రమే ఆరాధన మనకు దొరికిన గొప్ప భాగ్యమని ఎంచగలం.

"మన దేవుడైన యెహోవాను ఘన పరచుడి. ఆయన పాద పీఠము ఎదుట సాగిల పడుడి. ఆయన పరిశుద్ధుడు" అని కీర్తనకారుడు వ్రాసాడు (కీర్తన 99:5). మనం పరిశుద్ధ దేవుని సేవించుచున్నాము! మన సృష్టికర్తతో ఆత్మీయ సహవాసము కలిగి యుండుటకు మన ఆత్మలు తృష్ణగొని యున్నవి. మనం ఆయన స్వరూపమందు చేయబడినవారము. ఆ తృష్ణను మనం అత్యాసక్తితో పెంపారు చేయాలి. అప్పుడు దావీదువలె, "యెహోవా మందిరమునకు వెళ్ళుదమని జనులు నాతో అనినప్పుడు నేను సంతోషించితిని" అని చెప్పగలం.


- రాన్ స్టౌ



# ప్రవేశద్వారముల కొరకు ప్రార్థించుడి

(Pray for open Doors)

*- Dayton Keesse*



"నేను బంధకములలో ఉంచబడుటకు కారణమైన క్రీస్తుమర్మమును గూర్చి నేను బోధింప వలసిన రీతిగా ఆ మర్మమును వెల్లడి పరచునట్లు వాక్యము చెప్పుటకు అనుకూల మైన సమయము దేవుడు దయచేయవలెనని మా కొరకు ప్రార్థించుడి"యని అపొ.పౌలు వ్రాసాడు. (కొలస్స 4:2-4).

దీని విశిష్టతయేమిటి? పౌలు చెరసాల లో యుండియు సువార్త ద్వారములు తెరవ బడుటకు ఇంకా ప్రార్థించుచున్నాడు. అయితే బందీలు కాని అనేక మంది సువార్తికులు ఇట్టి ప్రవేశ ద్వారముల కొరకు ప్రార్థించరు.

రెండు, క్రీస్తు యొక్క మర్మము వెల్లడి పరచునట్లు ఆ ద్వారములు తెరువబడాలని పౌలు కాంక్షించాడు. అతడు బందీగా యున్నది అందువలననే. అతడు చెరసాలకు వెళ్ళడానికి హేతువైన దానిని గూర్చియే ప్రార్థించాలని ఎవరు అడుగుదురు? పౌలు అడిగాడు!

యెరూషలేము మొదలుకొని ఇల్లూరికు వరకు సువార్త బోధించినవాడు ఇంకా ఎక్కువ ద్వారముల కొరకు ప్రార్థించాడు (రోమా 15:19). ఎవరికైనా విశ్రాంతి అవసరమైతే, అతడు నిశ్చయంగా పౌలే, ఆసియలోను, యూరపులోను స్థానిక సంఘములను నెలకొల్పిన తరువాత క్రీస్తు సువార్తను ఇంకా ఇతరులకు బోధించాలని కాంక్షించాడు.

"నేనైతే మరియొకని పునాది మీద కట్టకుండు నిమిత్తము... క్రీస్తు నెరుగని చోట్లను సువార్తను ప్రకటింపవలెనని మిక్కిలి ఆశగలవాడనై ఆలాగున ప్రకటించితిని" అని అతడు చెప్పాడు (రోమా 15:21).

కొత్త నిబంధనలో సగము భాగము మట్టుకు వ్రాసిన పౌలు తాను బోధింపవలసిన రీతిగా వాక్యము బోధింపగల్గునట్లు ప్రార్థించాలనికోరాడు. యిది ఆశ్చర్యము! (కొలస్స 4:4). సత్యాన్ని బోధించుటకు అతనికి దేవుని సహాయం అవసరమయితే, నీకు నాకు అది మరి ఇంకా ఎంత అవసరం? (యాకో 1:5, 1 పేతురు 3:15-17).

తెరువబడిన ద్వారములు అనేకములు న్నాయని పౌలు యొక్క ప్రార్థన వలన మనం గ్రహించుకోవచ్చు. తప్పిపోయిన కుమారునికి బుద్ధివచ్చినప్పుడు తాను చేయవలసినది చేసాడు (లూకా 15:17-21). నపుంసకుడు తాను చదువు చున్నది గ్రహింపకుండినప్పుడు ఫిలిప్పు యొక్క సహాయాన్ని ఆసక్తితో అంగీకరించాడు (అపొ.కా. 8:29-39).

తెరువబడిన ద్వారాలు ఎక్కడున్నాయో దేవునికి తెలుసు (యోహాను 2:25; హెబ్రీ 4:13). "ఎవడైనను ఆయన చిత్తము చొప్పున చేయ నిశ్చయించుకొనిన యెడల ఆ బోధ దేవుని వలన కలిగినదో, లేక నాయంతట నేనే బోధించు చున్నానో వాడు తెలిసికొనునని" యేసు చెప్పెను (యోహాను 7:17). సువార్త బోధించు అవకాశము కొరకు నీవు ఈ మధ్య ప్రార్థించావా?

– డేటన్ కిస్సీ

## My Child

Don't walk and talk,
Think and look
Like the world does;
Be distinct,
Be separate,
Dare to be different,
Examine yourself
According to your gifts.
The Lord will bless;
I know He loves you.
He only loaned you to me
For a little while;
He knew I would love you
More than life;
My heart and soul grew
Because of you.
As a child you obeyed,
You honored my rules;
The Lord gave us His rules,
His instructions,
His directions,
They are written in His book;
His book is a letter to you
As an adult.
If you fail to honor and obey Him
I will have failed.

- Alemia Spradley

# ఇస్కరియోతు యూదా

## (Judas Iscariot)

- *Bill Dillon*



### యూదా యొక్క పొరబాటు

మృతులైనవారు, ఇంకా జన్మించని వారు మాత్రమే పొరబాట్లు చేయరు! కొన్ని పొరబాట్లు స్వల్పమే, వాటిని తేలికగానే సరిచేయవచ్చును. కొన్ని పొరబాట్లు తీవ్రం. వాటి పర్యవసానం జీవితాంతము వరకును, నిత్యము ఉండును. క్రీస్తును విసర్జించడమనేది మానవుడు చేసే ఘోరమైన పొరబాటు. ఇస్కరియోతు యూదా ఈ పొరబాటు చేసాడు. నాశనమొందాడు.

## యూదాయొక్క ఆరంభము

యూదా బాగానే ఆరంభించాడు. అతడు ప్రభువు యొక్క సన్నిహితుడు. అపొస్తలుల యొక్క ఖజానాదారుడు కూడాను. అతడు క్రీస్తుచే ఎంపిక చేయబడ్డాడు. అతనికి అనేక తరుణాలు ఇయబడ్డాయి. అతడు సువార్తలలోయున్న గొప్ప ప్రాముఖ్య సంఘటనలను సందర్భాలను తిలకించాడు. గాని యూదా తన హృదయం లోనికి అపవాదిని ప్రవేశింపనిచ్చాడు. అతడు తన ప్రభువును అప్పగించడానికి నిశీధ రాత్రిలో బయటకు పోయాడు (యోహాను 13:26-30).

## యూదా యొక్క స్వభావము

యోహాను 12లో యూదా యొక్క స్వభావము మనకు కొంత అర్థమవుతాది. "యూదా దొంగయైయుండి తన దగ్గర డబ్బు సంచి యుండినందున అందులో వేయ బడినది దొంగలించుచువచ్చెను" (యోహాను 12:6). యూదాకు ఏమైనా సదుద్దేశ్యము లున్నట్లు లేఖనాల్లో ఎక్కడా చెప్పబడలేదు. అతడులోభి, దురాశపరుడు. "ధనాశ సమస్త కీడులకు మూలమని" పౌలు చెప్పాడు (I తిమోతి 6:10). దుర్నీతి వలన సంపాదించే ధనాన్ని గూర్చిన ఆశ అతనిలో తీవ్ర మయినది. అందువలన మానవ జాతియొక్క అతి శ్రేష్టమైన మిత్రుని అతడు అప్పగించేసాడు.

## యూదాయొక్క మూల్యము

యూదా మన ప్రభువును ముప్పది వెండి నాణెములకు అమ్మివేసాడు. గాని అతని పొరబాటుయొక్క అసలైన మూల్యము అది కాదు. ఆ డబ్బునుండి అతడు పొందిన లాభం శూన్యం. ఆ క్షణం నుండి జీవితంలో అతడనుభవించిన సంతోషం మృగ్యం. తదుపరి జీవితంలో అంతకన్నా ఘోరం. అతని అపరాధమునుండి బయటపడడానికి అతడు ఆత్మహత్య నెన్నుకొన్నాడు (అపొకా. 1:17, 18). "పరలోక ద్వారాన్ని స్పృశించి నరకానికి పోయిన వాడని" అతని గూర్చి చెప్పవచ్చును.

నేడుకూడ మానవులు యేసును అప్పగించుచున్నారు. మనం ఆయన మాటలను నిరాకరించునపుడాయనను అప్పగించు చున్నాము. జీవితంలో నిర్లక్ష్యంగా సంచరిస్తే ఆయనను నిరాకరించుదుము.

కొందరు తాముచేసిన పొరబాట్లను సరిదిద్దుకోడానికి ఈ లోకంలోయున్న ధనం అంతా ఇవ్వజూస్తారు. గాని అప్పటికే వారు చాల ఆలస్యం చేసిన వారవుతారు. నేడే సువార్తకు నీవు ఎందుకు లోబడకూడదు? (మార్కు 16:16).

*- బిల్ డిల్లాన్*

# మత్తయి అను పేరుగల మనుష్యుడు

## (A man named Mathew)

*- Leon Cole*



బైబిలులోని వ్యక్తులను గూర్చి తెలిసికొనుట వలన బైబిలును మనం బాగా గ్రహించుకోగలం. యేసు సుంకపుమెట్టు దగ్గరవున్న ఒక మనుష్యుని చూచి "నన్ను వెంబడించుము" అని చెప్పగా అతడు లేచి ఆయనను వెంబడించెను (మత్తయి 9:9). అతని పేరు మత్తయి.

మత్తయి లేవీ అని కూడా పిలువబడెను (మార్కు 2:14; లూకా 5:27). అతడు యేసు యొక్క శిష్యుడవుతాడని అనేకులు తలంచియుండరు. అతడు సుంకరి. రోమా ప్రభుత్వముకొరకు పన్ను వసూలు చేసేవాడు. అతని దేశస్థులతని దేశద్రోహిగాచూసేవారు. నిజానికి సుంకరులు అవినీతి, దురాశల వలన అపరాధులు. వారు రోమా ప్రభుత్వ ఉద్యోగస్థులు గనుక వారు తమ యజమానులకు, తమకు కూడా సరిపడేలాగున ప్రజలనుండి పన్ను వసూలు చేసేవారు.

మత్తయి వెలివేయబడినవాడు.

స్నేహితులెవరు లేరు. ఇతర సుంకరులే అతని అనుచరులు. అతడు సమాజ మందిరము దగ్గర ఆరాధన చేయుటకు బహిష్కరింప బడినవాడు. దేవాలయములోపల ప్రవేశించడానికి సుంకరులు భయపడేవారని లూకా 18:13ను చదువుటవలన గ్రాహ్యమగుచున్నది. రొమ్ముకొట్టుకొనుచు ప్రార్థన చేయుచున్న సుంకరిని గూర్చి చదువునప్పుడు మనకు మత్తయి జ్ఞాపకం వస్తాడు. "దేవా పాపినైన నన్ను కరుణించుమని" అతడు ప్రార్థించాడు. ప్రజలు ఏలాగు అతన్ని అంగీకరించుట లేదు గనుక దేవుడైనా అంగీకరిస్తాడో లేదో యనే భావం అతనిలో కన్పడుచున్నది.

పాపపుకూపములో యుండి సువార్తచే పిలువబడినవారు అనేకులున్నారు. దీనికి కొరింథీయులు ఒక ఉదాహరణ (I కొరింథీ 6:9-11). పాపములో యున్నవారు నిరాశజెందనవుసరం లేదు. యేసు అట్టివారినే రక్షించుటకు వచ్చెను.

యేసు సుంకపుమెట్టునొద్దకు వచ్చినప్పుడు మత్తయికొక తరుణము దొరికెను. వెలివేయబడిన వానికొక మంచిపని, వెండి బంగారములకంటె శ్రేష్టమైన బహుమానము అర్పించబడెను. కైసరు చక్రవర్తి కంటె శ్రేష్టమైన వానికి అతడు సేవ చేయవచ్చును. క్రీస్తు అతని వెదకుచుండెను! ఇందులో మనకొక గొప్ప పాఠమున్నది. మనం ప్రభువును వెంబడించాలంటే మనం కూడ నశించిన దానిని వెదకాలి.

మత్తయి లేచి వెంటనే యేసును వెంబడించెను. అతడీ తరుణాన్ని పోగొట్టుకొంటే వేరొకటి ఎన్నడు రాకపోవచ్చును. యేసును వెంబడించుటలో ప్రస్తుతాన్నే ఎక్కువ పరిగణించాలి. మత్తయి సమస్తమును విడిచిపెట్టెను. యేసును సేవించుటలో అతనికి యేదీ అడ్డురాదు. అతని నిర్ణయానికి అతడెన్నడు సిగ్గుపడలేదు. అతడు ప్రభువుకు విందు చేసాడు. మిగతా సుంకరులను కూడా ఆహ్వానించాడు. అతడు తనపాత జీవితానికి అంతము పలుకుచు నూతన జీవితాన్ని పండుగ చేసుకొన్నాడు. రక్షకుని మాటలు వినడానికి మిత్రులకు అవకాశం కల్పించాడు.

యేసు "మత్తయి అను ఒక మనుష్యుని చూచినందువలన" ఇదంతా జరిగెను. యితరులు ఒక వెలివేయబడిన వానిని చూచిరి. నశించినవారిని రక్షకుడు వెదకి కనుగొనడం ఆశ్చర్యం. దేవుని కృప యొక్క ఆశ్చర్యాలను మనం నిజంగా జ్ఞాపకం చేసికోవాలి. మనుష్యులు తమ పాపపు జీవితాన్ని విడిచి క్రీస్తులో నూతన సృష్టి కావాలని కృపతో వారికి తెలియ జేద్దాం.

*- లియాన్ కోల్*

# యోబు యొక్క మాదిరి

## (The Example of Job)

*- Jack W. Carter*

సహనము, ఓర్పును గూర్చి తలంచునపుడు సాధారణంగా మనం యోబును జ్ఞాపకం చేసుకొంటాము. అతడు ఓర్పుకు మంచి మాదిరిగా మనకున్నాడు.

అవును, అనేక విధాలుగా యోబు చాల ప్రత్యేకముగా వున్నాడు. దేవుని యందలి అతని భక్తిని మనం తప్పక అనుకరించాలి. తన పిల్లల యెడల అతనికున్న శ్రద్ధను గూర్చికూడ మనం తెలిసికొని అనుకరించాలి. నిస్సహాయుల యెడల అతని దాక్షిణ్యము, కష్టకాలంలో దేవుని దూషించడానికి అతడు నిరాకరించడం వగయిరా అతని విశిష్ట గుణాలను మనకు తెలియ జేయుచున్నాయి.

యోబు గ్రంథంలో నేను ప్రత్యేకంగా గుర్తు పెట్టుకొన్న కొన్ని వచనాలు దిగువ వున్నాయి. అతనిలో అనుకరించదగిన అనేక లక్షణాలు నాకగుపడుతున్నాయి. నీవేమనుకొను చున్నావు?

"ఆయన పెదవుల ఆజ్ఞను నేను విడిచి తిరుగలేదు. ఆయన నోటిమాటలను నా స్వాభిప్రాయముల కంటె ఎక్కువగా ఎంచితిని" (యోబు 23:12).

"నేను నా కన్నులతో నిబంధన చేసికొంటిని కన్యకనునేనేలాగు చూతును?" (యోబు 31:1).

యోబు గ్రంథం చివరి భాగంలో దేవుడు యోబును గద్దిస్తారు. తాననుభవించు చున్న శ్రమలను గూర్చి దేవుని ప్రశ్నించుటలో యోబు మితిమీరాడు. గద్దింపు తరువాత అతడు కోపించుట కంటె ఇట్లన్నాడు : "నన్నునేను అసహ్యించుకొని ధూళిలోను బూడిదలోను పడి పశ్చాత్తాప పడుచున్నాను" (యోబు 42:6).


దేవుడే రైటు. యోబు తప్పు. యిది తాను గ్రహించుకొని యోబు ఒప్పుకొన్నాడు. అతని విశ్వాసము బలమైనది. అట్టి లక్షణాలు ఈ రోజుల్లో మనం ఎవరిలో చూస్తాము? యోబునుండి మనం అనేక పాఠాలు నేర్చుకోవచ్చును. యోబు గూర్చి ఆలోచించునప్పుడు ఓర్పు ఒక్కదానిని గూర్చే ఆలోచించవద్దు. గొప్ప విశ్వాస వీరులవలె అతని జీవితంలో మనం అనుకరించదగిన అనేక సంగతులున్నాయి.

*- జేక్ కార్టర్*

# దేవునిచే విడిచిపెట్టబడినవారు

## (Abandoned by God)

*- Bobby Dockery*



"ఈ హేతువు చేత వారు తమ హృదయముల దురాశలను అనుసరించి తమ శరీరములను పరస్పరము అవమాన పరచుకొనునట్లు దేవుడు వారిని అపవిత్రతకు అప్పగించెను... మరియు వారు తమ మనస్సులో దేవునికి చోటియ్యనొల్లక పోయిరి. గనుక చేయరాని కార్యములు చేయుటకు దేవుడు భ్రష్టమనస్సుకు వారినప్పగించెను" (రోమా 1:24, 28).

బైబిలు అంతటిలో అతితీవ్రమైన వచన మొకటి రోమా 1:26లో కనబడుచున్నది. తమ జీవితములను పాపమునకు, తుచ్ఛమైన దురాశలకు అలవాటు చేసికొన్న వారిని దేవుడు అట్టివాటికి వారి నప్పగించెనని అపొ. పౌలు పైనుదహరించిన లేఖన భాగములో రెండు మారులు ఉదహరించాడు.

ఎంత భయంకరమైన పరిస్థితియో! దేవునిచే విసర్జింప బడుట! ఈ దుఃఖపరిస్థితికి ఆ ప్రజల ప్రవర్తనే కారణం. వారు మొదట దేవుని విసర్జించారు గనుక దేవుడు వారిని

విసర్జించారు. వారు దేవునికి చోటియ్యక సమస్తమైన దుర్నీతిచేతను, దుష్టత్వము చేతను, లోభము చేతను, ఈర్ష్యచేతను నిండుకొని మత్సరము, నరహత్య కలహము కపటము వైరమను వాటితో నిండుకొని యుండిరి. వారు కొండె గాండ్రును. అపవాదకులును, దేవద్వేషులను, హింసకులును, అహంకారులను, బింకములాడు వారును చెడ్డ వాటిని కల్పించువారును తల్లిదండ్రులకు అవిధేయులను, అవివేకులును మాటతప్పు వారును అనురాగరహితులును, నిర్దయులునై యుండిరి. (రోమా 1:29-31).

**1. పాపము వాస్తవము** : ఈ ప్రజల జీవితంలో పాపము ఒక గొప్ప వాస్తవము. అందువలననే వారు విడిచి పెట్టబడ్డారు. వారు దేవుని నియమాలను విసర్జించుటయేగాక తమ స్వంత నియమాలను బట్టి ప్రవర్తించుటలో అపరాధులయ్యారు. వారిపాపము వారిని దేవుని ఉగ్రతకు గురిచేసింది (రోమా 1:18).

**2. పాపము నాశనం చేయును** : పాపము చేయువానిని పాపము నాశనం చేసే విధానం దుఃఖకరం. నిర్లక్ష్యంగా పాపము చేయుట వలన వారు జ్ఞానులమనుకొనుచు బుద్ధిహీనులైరి (రోమా 1:22). పాపము మనోభావాలను కలుషితం చేయును. అట్టివారు భ్రష్టమనస్సు గలవారని పౌలు చెప్పాడు (రోమా 1:26,28). పాపము శరీరాన్ని నాశనం చేయును. పాపము చేయు వారు తమ శరీరాలను తామే అవమానపరచు కొందురని పౌలు చెప్పాడు (రోమా 1:24).

**3. పాపము దేవునికి మానవునికి మధ్య అగాధము సృష్టించును** : పాపము యొక్క గొప్ప విషాదం యేమంటే అది మానవునికి దేవునికి గల సంబంధమును కేవలం పాడుచేయును. దేవునియొక్క పరిశుద్ధ తత్వానికి బొత్తిగా వ్యతిరేకమైనది పాపము. అది దేవుని అధికారముపై చేయు తిరుగుబాటు. మారు మనస్సు పొందనివారు తిరుగులేకుండా దేవుని నుండి సంపూర్తిగా వేరుచేయబడుదురు. అట్టివారిని గూర్చి యెషయా ఇట్లు ఉద్ఘాటించాడు : "రక్షింపనేరక యుండునట్లు యెహోవా హస్తము కురుచకాలేదు. విననేరకయుండునట్లు ఆయన చెవులు మందము కాలేదు. మీ దోషములు మీకును మీ దేవునికిని అడ్డముగా వచ్చెను. మీ పాపములు ఆయన ముఖమును మీకు మరుగుపరచెను గనుక ఆయన ఆలకింపకున్నాడు" (యెషయా 59:1-2).

నీవు పాపములో జీవించుచున్నట్లయితే దేవుని నుండి వేరైనవాడవు. నీవు విసర్జింపబడకుండాలంటే దాని విషయమై నీవు చర్య తీసికొనుట అత్యవసరం దేవునిచే విడిచి పెట్టబడుట ఎంత భయంకరమో!

– బాబీ డోక్రీ.

# దేవుడు నేడు మనతో ఎట్లుమాట్లాడుచున్నారు?

(How Does God Speak to us today?)

*- John Thiesen*



మనం వినేలాగున దేవుడు నేడు మనతో మాట్లాడునా? తమ జీవితంలో దేవుడు వారితో నేరుగా గాని లేదా ఏదో అసాధారణమైన రీతిలో గాని మాట్లాడునని అనేకులు ఎదురు చూస్తుయుంటారు.

బైబిలులో అనేక మంది వ్యక్తులు పరలోక వర్తమానాన్ని ఒక దూత ద్వారా గాని లేదా దేవుని స్వరం ద్వారా గాని విన్నారనుట వాస్తవమే. అబ్రాహాము, ఇస్సాకు, యాకోబు, మోషే, సమూయేలు, దావీదు, ఏలియా, యెషయా మొదలగువారు దేవుని బయల్పాటును నేరుగా పొందారు. క్రొత్త నిబంధనలో యేసే దేవుని కుమారుడని వక్కాణించే శబ్దము మూడుసార్లు రికార్డు చేయబడింది. యేసుక్రీస్తు పరమునకెళ్లి పోయిన తరువాత తార్సువాడైన సౌలు ఆయనను చూడగలిడెను ఆయన స్వరము వినగలిగెను.

బైబిలు నందు ఇట్టి సందర్భాలుండుట వలన దేవునితో సహవాసము కలిగియుండాలంటే సహజంగా ఆయన స్వరం వినాలని అనేకులు తలంచుదురు.

మనకాలంలో దేవుడు మనతో మాట్లాడే విధానాన్ని మార్చివేసెనని వారికి తెలియదు. క్రీస్తుకుముందు దేవుడు పలు విధంగా మాట్లాడెను. "పూర్వకాలమందు నానా సమయములలోను నానావిధములుగాను మన పితరులతో మాట్లాడిన దేవుడు ఈ దినముల అంతమందు కుమారుని ద్వారా మనతోమాటలాడెను" (హెబ్రీ 1:1,2). దేవుడు మనపితరులతో ప్రవక్తలద్వారా మాటలాడెను. వారు దేవుని వర్తమానమును వివిధ రీతులుగా స్వప్నముల ద్వారాను దర్శనముల ద్వారాను, దూతల ద్వారాను, కొన్నిసార్లు స్వరము వినుట ద్వారాను పొందిరి. గాని ఇప్పుడు మనకాలంలో దేవుడు ప్రవక్తల ద్వారా మాటలాడుట లేదు. ఆయన తన కుమారుని ద్వారానే మాట్లాడుచున్నారు.

## దేవుని బయల్పాటు పరిపూర్ణము

ఈ చివరి యుగంలో దేవుని యొక్క చివరి వర్తమానికుడు క్రీస్తే. ఆయన దేవుని బయల్పాట యొక్క పరిపూర్ణతను మనకనుగ్రహించెను. మనం ఇంకో వర్తమానము కొరకు కనిపెట్టనవసరం లేదు. ఆయన కడవరి వర్తమానము సార్వజనికంగా లభించుచున్న క్రీస్తుయొక్క క్రొత్త నిబంధనలో మనకు భద్రపరచబడియున్నది.

ఈ సత్యాన్ని ఎరిగిన తరువాత దేవుడు తానేర్పరచుకొనిన ఏకైక కుమారుడైన క్రీస్తు ద్వారా కాకుండా, ఆయా వ్యక్తులతో ఎందుకు నేరుగా మాట్లాడును? దేవుడు పక్షపాతికాడని బైబిలు చెప్పుచున్నది. ఈ రీతిగా ఒక వ్యక్తిని ఆయన రక్షింపగోరితే ఆయన పక్షపాతి కాడు గనుక అందరితోను ఆయన మాట్లాడాలి. అయితే ఆయన నేరుగా ఆయా వ్యక్తులతో మాట్లాడుచున్న కాలంలోనే ఆయన ప్రజలందరితోను మాట్లాడలేదు గాని ప్రవక్తల ద్వారా తన వర్తమానాన్ని అందరికి ఆయన తెలియ జేసెను.

నేడు దేవుడు నీతో మాట్లాడగోరు చున్నారు. ఆయన వాక్యమును నీవు చదివి ధ్యానించితే, ఆయన మానవ జాతికంతటికి, నీకు ఇచ్చిన వర్తమానాన్ని వినగలవు. బైబిలును చదువు!!

– జాన్ థీసెన్



*"ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనా నందించుచున్నాను". ఈయన మాట వినుడి (మత్తయి 3:17; 17:5)*

# రెవరెండ్ ఎందుక్కాదు?

## (Why not Reverend?)

*- Dennis R. Smith*

క్రీస్తు సంఘ బోధకులు రెవరెండ్ అను బిరుదుతో ఎందుకు పిలవబడరోయని అనేకులు ఆశ్చర్యపడ్డారు. దానికి జవాబు బైబిలులోనే యున్నది.

మొదటిగా, భూమి మీద ఎవనికైనా, ఏ మనుష్యునికైనా ఈ పదము వర్తింపజేయ బడినట్లు బైబిలులో ఎక్కడాలేదు. బోధకుడు, సువార్తికుడు, సేవకుడు, దాసుడు అను పదములు దేవుని వ్యాక్యాన్ని ప్రకటించువానికుపయోగింపబడ్డాయి. గాని రెవరెండ్ అనుపదము ఇంగ్లీషులో దేవునికి మాత్రవే ఉపయోగింపబడింది. కీర్తన 111:9లో ఇట్లున్నది : "ఆయన తన ప్రజలకు విమోచనము కలుగజేయువాడు. తననిబంధన ఆయున నిత్యముగా ఉండనిర్ణయించు వాడు. ఆయన నామము పరిశుద్ధమైనది పూజింపదగినది. ("Holy and Reverend is His name"). ఈ పదము బైబిలులో ఒకే ఒక్కసారి వినియోగింపబడినందునను, అది దేవుని నామముకొరకే వాడబడినందునను, ఆ పదము మహాపరిశుద్ధుడైన దేవునికే వాడబడవలెనని క్రీస్తు సంఘము విశ్వసించును. ఇదేమంత పెద్ద సమస్య కాదని కొందరనుకొనవచ్చును. గాని ఆ పదాన్ని చులకనగా వాడేయడంవలన బైబిలును గాక మానవ కల్పిత పద్ధతుల ననుసరించు మతశాఖల పద్ధతులు ఏలాగు వ్యాపించియున్నయో గమనించుకోవచ్చును.

మతసంబంధముగా ఈ పదాన్ని ఒక బిరుదుగా వాడుట వలన బోధకులను ఒక ప్రత్యేక తరగతిగా పరిగణించుచున్నట్లగు పడుచున్నది. 'రెవరెండ్లను' సామాన్య సభ్యుల నుండి అది వేరు చేయుచున్నది. యిదికూడ దైవసంకల్పం కాదుగాని మానవ కల్పితమే. సువార్తకులోబడి దాన్ని బోధించుటకు ఉయోగించుదానిని మిగతా క్రైస్తవులతో వేరుచేసే పద్ధతి యేదీ క్రొత్త నిబంధనలో కానరాదు (2 థెస్స 2:14). ఇంకోమాటలో క్రైస్తవుడైనవాడు అతడు బోధకుడైనా, సామాన్య సంఘసభ్యుడైనా, మిగతావారికంటే పైగా యున్న వాడుకాదు. అందువలన దేవుని వాక్యాన్ని అనుసరించు క్రీస్తు సంఘస్థులు దేవునికి చెందిన ఘనతను తమకు ఆపాదించుకొనరు. రెడరెండ్లని పిలువబడరు.

– డెన్నిస్ స్మిత్

# నీ జీవితంలో ఆఖరి రోజు
## (The Last Day of your Life)

*- Bobby Dockery*



తన అంతము సమీపించియున్నదని ఎరిగి, యెహోషువ ఇశ్రాయేలీయుల నుద్దేశించి కొన్ని సంగతులు వారికి చెప్పాడు. "ఇదిగో నేడు నేను సర్వలోకుల మార్గమున వెళ్ళుచున్నాను." అని అతడు చెప్పాడు (యెహోషువా 20:14). దేవుడు వారికి చేసిన మేళ్ళన్నిటిని అతడు వారికి జ్ఞాపకం చేసాడు. దేవునికి నమ్మకముగా యుండక పోతే వారికి నాశనం సంభవిస్తాదని వారికి అతడు చెప్పాడు. (యెహో 23:15,16). "కాబట్టి మీరు యెహోవా యందు భయభక్తులు గలవారై ఆయనను నిష్కపటంగా సేవించుడి"యని యతడు వారిని హెచ్చరించాడు (యెహో 24:14).

నీ జీవితంలో ఒక రోజు ఆఖరి రోజని నీకు తెలిస్తే ఆ రోజును ఎట్లు గడుపుతావు? యిది చాలా తీవ్రమైనది. ఈ దిగువ సంగతులను ఆలోచించుము :

1. నీ ఆఖరి రోజు ఎప్పుడు వచ్చునో నీకు తెలియదు. మన ఆఖరి దినాన్ని గూర్చి మనలో ఎవరికి తెలియదు. ఆ రోజు వస్తాదని మనకు తెలుసు. గాని అది ఎప్పుడు వచ్చునో తెలియదు. మన భవిష్యత్తు మనకు తెలియదు. రేపటిని గూర్చిన గ్యారంటీ మనకు యేమీలేదు. మనజీవితం కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరి వంటిది. (యాకోబు 4:14). అందువలననే మనము సర్వలోకుల మార్గమున పోవు దినం కొరకు సిద్ధపడి యుండాలి (2 కొరింథీ 6:2).



2. నీ ఆఖరి రోజు బహుశా ఈ రోజుకంటె వేరైనది కాదు. నీ జీవితములో ఆఖరి రోజు ఈ రోజు వలెనే, మామూలుగానే బహుశా యుండవచ్చును. ఈ రోజు ఏమి చేయచున్నావో, బహుశా ఆ రోజు కూడ అదే చేస్తూ యుండవచ్చును.

ఈ రోజు నీవు ఎట్లు గడిపావు? యిది అసలైన ప్రశ్న. ఈ రోజును నీవు ఎట్లు గడిపావు, మేలు కొరకు, కీడు కొరకా? యితరులకు సహాయం చేసావా? లేక వారిని గాయపరచావా? వ్యక్తిగతంగా, ఆత్మీయంగా అభివృద్ధి జెందడానికి ప్రయత్నించావా? లేక గాలికి కొట్టుకొనుపోవు పొట్టువలె యున్నావా? ఈ రోజు దేవుని కొరకు జీవించుటకు ప్రయత్నించావా? లేక ఆయన నుండి దూరంగా పోయావా? "ప్రభువా మా జీవితంలో ప్రతి దినము ఆఖరి దినమువలె గడుపుటకు సహాయము చేయమని" ప్రార్థించుటకు మనం నేర్చుకోవాలి. జయ జీవితం యొక్క నిజరహస్యమిది.

ఈ రోజు నీ జీవితంలో ఆఖరి రోజని నీవెరిగి యుంటే నీ జీవితంలో మార్పు అవుసరమని తలంచెదవా? నీ ఆత్మాభివృద్ధి కొరకు దేవుడు నీకు ఈ రోజునను గ్రహించాడు. దాన్ని జ్ఞానయుక్తంగా వినియోగించు.

– బాబీ డోక్రి

# ఈనాడు

(To day)

హెబ్రీ 13:8

- *J.C. Choate*

**పరిచయము :**

1. నిన్న యేమి జరిగినదో, లేదా రేపేమి జరుగునై యున్నదో దానిని గూర్చిన ఆసక్తి కాదు. గాని ఈ రోజును గూర్చిన ఆసక్తి.
2. ఈ రోజేమి చేసామో దానిపై రేపు ఆధారపడి యుంటాది.
3. లేఖనములు ఈ యంశమును గూర్చి యేమి చెప్పుచున్నవో గమనించుదాం.

**I. సువార్తను ఈ రోజే వినుము** : హెబ్రీ 3:7-9.

1. మనము దేవుని కుమారుని మాటలను వినాలని దేవుడు చెప్పారు. (మత్తయి 17:5)
2. విశ్వాసం కలుగు నిమిత్తం ఒకడు సత్యాన్ని వినాలి. (రోమా 10:17).

**II. దేవునికి ఈనాడే లోబడుము** :

2 కొరింథీ 6:2

1. నీకు సమయము, తరుణము ఉండగానే సువార్తకులోబడుము. (మార్కు 16:16)
2. నపుంసకునివలే తక్షణమే సువార్తకు లోబడుము (అపో.కా. 8:26-39).

**III. ఇతరులను ఈనాడే హెచ్చరించుము** : హెబ్రీ 3:12,13.

1. నశించి పోకుండు నిమిత్తం దీనిని చేయాలి (2 తిమో 4:2).
2. ఇతరులు రక్షింపబడు నిమిత్తం దీనిని చేయాలి (1 తిమో 4:16).

**IV. క్రైస్తవుడు ఈనాడే పనిచేయాలి** : మత్తయి 21:28

1. ప్రభువు కార్యాభివృద్ధియందు ఎల్లప్పుడు ఆసక్తులై యుండాలి.
2. సొంత రక్షణను కొనసాగించు నిమిత్తం కృషి చేయాలి (ఫిలిప్పీ 2:12).

**V. ఈ నాటిని గూర్చి అతిశయపడవద్దు** : యాకోబు : 4:13,14.

1. ఈ జీవితం త్వరలో అంతమౌతాది (హెబ్రీ 9:27).
2. వెడలిపోడానికి ఎల్లప్పుడు సిద్ధంగా యుండాలి (ప్రకటన 2:10).

**VI. క్రీస్తు నిన్న నేడు కూడ ఒకేలాగున్నారు:**

హెబ్రీ **13:8.**

1. ఆయన ఇప్పుడు కూడ మార్గము సత్యము జీవమై యున్నారు (యోహా 14:6)
2. ఆయన ఇంకా ప్రజలను ఆహ్వానించు చున్నారు (మత్త 11:28,30).

**ముగింపు :**

1. మిత్రులారా, ప్రార్థించ డానికి, పఠించడానికి, ప్రేమించడానికి, సహాయం చేయడానికి, పవిత్రమైన భక్తి కలిగి యుండడానికి మనకున్నదంతా ఈ రోజు మాత్రమే.
2. ఈ రోజు త్వరలోనే అంతమై పోతాది. అది మరెన్నడు తిరిగి రాదు. గనుక త్వరపడవలసింది ఈ రోజే.
3. ఈనాడు నీవు ఏమి చేయుదువో, దానిని బట్టి నీవు నిత్యత్వము నెక్కడ గడుపుదువో ఆధారపడి యుంటాది.

– జె.సి. ఛోట్.

## What Christ Said

I said, "Let me walk in the fields."
He said, "No, walk in the town."
I said, "There are no flowers there."
He said, "No flowers, but a crown."

I Said, "But the skies are black;
There is nothing but noise and din."
And He wept as He sent me back-
"There is more," He said, "there is sin."

I said, "But the air is thick,
And bogs are veiling the sun."
He answered, "Yet souls are sick,
And souls in the dark undone!"

I said, "I shall miss the light,
And friends will miss me, they say."
He answered, "Choose tonight
If I am to miss you, or they."

I Pleaded for time to be given,
He said, "Is it hard to decide?
It will not seem hard in heaven
To have followed the steps of
Your Guide!"

I cast one look at the fields,
And set my face to the town:
He said, "My child, do you yield?
Will you give up the flowers for
the Crown?

Then into His hand went mine,
And into my heart came He,
And I walked in a light divine,
The paths I had feared to see.

- George McDonald

# దేవుని రాజ్యము

## (కీర్తన 145 : 8-13)

- Ed. Kirkpatrick

**పరిచయము :**

రాజ్యము అనుమాట "బేసిలేయాయా" అను గ్రీకు పదమునుండి వచ్చినది. రాజరిము, రాజాధికారము ప్రభుత్వము అను అర్థము దానికి కలదు. దైవ పరిపాలనయే దేవుని రాజ్యము. తరతరములకు మానవ హృదయాల్లో ఈ పాలన జరుగును. (కీర్త 145:13). రాజ్యము యొక్క కొన్ని లక్షణములను గమనిద్దాం :


1. **దానిలో ప్రవేశించుట కష్టము :**
   - ఎ. అపో.కా. 14:21,22
   - బి. అంతకుముందు సంభవించిన సంఘటనలను బట్టి పౌలు అట్లు చెప్పాడు. అపో.కా. 14:19.
   - సి. దేవుడు మన హృదయాలను ఏలునప్పుడు కష్టములు సంభవింప వచ్చు. యోహాను 15:18-20.
2. **అద్భుత విమోచన :**
   - ఎ. గలతీ 1:3,4. కొలస్స : 1:13, 14
   - బి. మత్తయి : 9:35
   - సి. యేసు మనలను భౌతికంగానే కాదు, ఆత్మీయంగా విమోదించారు.
3. **మనమే ఆ రాజ్యము :**
   - ఎ. ప్రకటన : 1:6-9
   - బి. మన కీయబడిన గొప్ప విశ్వాసమును, ఘనతను కొన్నిసార్లు మరతుము.
   - సి. మనము దేవుని ప్రజలము! దేవుని రాజ్యమైన వారము! దేవుడు స్థాపించిన రాజ్యము, క్రీస్తు దానికొరకై తన ప్రాణము పెట్టిన రాజ్యము.
4. **దానిని తప్పించుకొనలేము :**
   - ఎ. ఫిలిప్పీ 2:9-11
   - బి. చివరకు ప్రతివాడు యేసును ఒప్పుకొనును. అయితే దానిని బట్టి రాజ్యములో యున్నవారు సంతోషింతురు. ప్రక 7:11-17.
5. **అది అదృశ్యమైనది :**
   - ఎ. యోహాను, 18:36
   - బి. మానవుని హృదయమే దేవుని రాజ్య స్థలము.
   - సి. లూకా 17:20,21. దేవుడు మాత్రమే హృదయ తలంపుల నెరుగును. అదే నిజమైన రాజ్య స్థలము.

**ముగింపు :**

మానవ హృదయాల్లో తరతరములకు జరుగు పరిపాలన దేవుని రాజ్యము. దానిలో ప్రవేశించుట కష్టము. ఆయన సంఘమైన మనమే ఆ రాజ్యము. దానిని తప్పించుకొన లేము. అది అదృశ్యమైనది. *- ఎడ్ కర్క్ పేట్రిక్.*

# దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు?

- Robert L. Moss



దేవుడు ఎవరిని అంగీకరిస్తాడు? ఈ ప్రశ్న చాలా ప్రాముఖ్యమైనది. ఇది ఒకని ఆత్మ రక్షణను గూర్చిన ప్రాముఖ్యత కలిగి వున్నది. ఒకని ఆత్మ నిత్యజీవంలో ప్రవేశించాలంటే మొదటి అతడు దేవుని అంగీకరించి వుండాలి. పేతురు పరిశుద్ధాత్మ ప్రేరేపితుడై మన ప్రశ్నకు జవాబు ఇస్తున్నాడు. "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించి

యున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడచుకొను వానిని ఆయన అంగీకరించును" (అపో.కా. 10:34,35). దేవుడు పక్షపాతి కాడని పేతురు మాత్రమే కాదు గాని పౌలు కూడా దీనిని గుర్తించినట్లు మనం గమనించగలము.

"యూదుడని హెల్లేనీయుడని భేదము లేదు. ఒక్క ప్రభువే అందరికీ ప్రభువై యుండి తనకు ప్రార్థన చేయు వారందరి ఎడల కృప చూపుటకు ఐశ్వర్యవంతుడై యున్నాడు" (రోమా 10:12).

సువార్త ద్వారా రక్షణ పొందే అవకాశం ప్రజలందరూ కలిగియున్నారని లేఖనాలు తెలియజేస్తున్నాయి....... "ఆయన మనుష్యు లందరూ రక్షణపొంది సత్యమును గూర్చిన అనుభవ జ్ఞానము గలవారై యుండవలెనని యిచ్ఛయించుచున్నారు (1 తిమోతి 2:4) అని పౌలు పేర్కొన్నాడు. 'సమస్త' జనులను తన యొద్దకు రమ్మని యేసుపిలుచుచున్నారు (మత్తయి 11:28). దప్పి గొనువాడు రావచ్చును. ఇచ్ఛయించు వాడు జీవ జలమును ఉచితముగా పొందవచ్చును (ప్రకటన 22:17). దేవుని చేత పిలువబడి తనకు విధేయులైన వారికందరికీ నిత్యరక్షణ యేసు కలుగజేయును (హెబ్రీ 5:10). దేవుడు అంగీకరించుటకు ఆయన యందు భయభక్తులు కలిగి యుండవలసిన ఆవశ్యకతను పేతురు బోధిస్తున్నాడు. రోమా 1:18లో దేవుని ఔన్నత్యమును అంగీకరింపని వారికి దేవుని ఉగ్రత బయలు పరచబడునని వ్రాయబడి వున్నది.

ఒకడు దేవునిచే అంగీకరింపబడి వుండాలంటే అతడు నీతిమంతుడై యుండాలని పేతురు పేర్కొన్నాడు. నీతిగా జీవించడం అనేది ధర్మశాస్త్రానికి (పాత నిబంధనకు) లోబడి వుండటం కాదుగాని, విశ్వాసం, మారుమనస్సుల ద్వారా రక్షణ కలుగుతుంది (ప్రకటన 3:22, 4:13 ఫిలిప్పీ 3:9).


క్రీస్తులో నీతిని కనుగొనగలమని 2 కొరింధి 5:21, 1 యోహాను 2:22ను బట్టి తెలుస్తోంది. కాబట్టి ఒకడు విశ్వాసము ద్వారా క్రీస్తులోనికి రాగలడు. "క్రీస్తులోనికి బాప్తిస్మము పొందిన మీరందరూ క్రీస్తును ధరించుకొన్నారు" (గలతీ 3:27). రోమా 6:3,4 లలో చెప్పబడినట్లు క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణ పునరుత్థానములలో పాలు పొందుచున్నాము. రక్షణ అనగా నిరంతరం జీవింపచేసే విశ్వాసక్రియ. పని చేస్తున్న నీతి సత్యము దేవునికి ఎల్లప్పుడు నీతిమంతులుగా వుండాలని క్రొత్తనిబంధన బోధిస్తున్నది.

కాబట్టి ఎవరైతే దేవునికి భయపడుచూ నీతిగా జీవిస్తారో వారిని ఆయన అంగీకరిస్తాడని తెలుసుకొంటూ ఈ అంశం ముగించుకుందాం.

– రాబర్ట్ ఎల్. మాస్

# విగ్రహారాధన
## (IDOLATRY)

*- Paul Cantrell*



"ఆదియందు దేవుడు" అను మాటలతో పరిశుద్ధాత్మావేశ లేఖకుడైన మోషే తన వ్రాతల నారంభిస్తూ దేవుని సర్వోన్నతునిగా కనుబరచాడు. తరువాత ఏదెను వనంలో మానవుని జీవితాన్ని వర్ణిస్తూ దానికి కేంద్రంగా దేవుడే యున్నాడని తెలియబరచాడు; ఏలయనగా దేవుని సన్నిధి అక్కడ యుండెను (ఆది 3:3).

కాలము గడుచుసరికి లోకంలో పాపం ప్రవేశించింది. మానవుడు దేవుని నుండి వేరైపోయాడు. మానవుడు దుష్టత్వంలో ముదిరే కొలదీ దేవుని నుండి దూరమై పోయాడు. మానవుని దుష్టత్వం ఎంత ఘోరంగా తయారయ్యిందంటే భూమిమీద లేకుండ మానవుని నాశనం చేయాలని దేవుడనుకొన్నాడు. ఆనాటి లోకమంతా దేవుని నుండి దూరమై పోయినను తన జీవితంలో దేవునికి ముఖ్యస్థానాన్నిచ్చిన వాడొకడున్నాడు. "నోవహు యెహోవా దృష్టియందు కృప పొందిన వాడాయెను (ఆది 6:8).

దేవుని ప్రజలు దేవుని నుండి వేరై తమచుట్టూ యున్న అన్యజనుల దేవుండ్ల

దగ్గరకు తరలిపోయిన ఉదంతములతో పాత నిబంధన నిండియున్నది.

## దేవుని నుండి వేరైన ప్రజలు


నిర్గమ కాండములో చూస్తే ఇశ్రాయేలీయులు విగ్రహారాధన చేయు ప్రజలకు బానిసలుగా యున్నారు. అయితే దేవుడు జోక్యం చేసుకొని మోషే ద్వారా తన ప్రజలను బానిసత్వము నుండి విడిపించాడు (నిర్గమ 3:18). మానవుని మనోభావాలకు కేంద్రంగా దేవుడే యుండాలని కోరుచున్నట్లు ఆయన చూపించాడు. అయినను ఇశ్రాయేలీయులు బానిసత్వము నుండి విడుదల పొందగానే, ఐగుప్తీయుల దేవుండ్లను కాంక్షించుచున్న వారిగా కనబడుచున్నారు. నిర్గమ 32:1,4 వచనాల్లో ఇట్లు వ్రాయబడి యున్నది : "మోషే కొండ దిగకుండ తడవు చేయుట ప్రజలు చూచినప్పుడు ఆ ప్రజలు అహరోను నొద్దకు కూడివచ్చి – లెమ్ము, మా ముందర నడచుటకు ఒక దేవతను మా కొరకు చేయుము అని చెప్పిరి. అతడు వారి యొద్ద వాటిని తీసికొని పొగరుతో రూపమును ఏర్పరచి దానిని పోతపోసిన దూడగా చేసెను. అప్పుడు వారు ఓ ఇశ్రాయేలూ, ఐగుప్తుదేశములో నుండి నిన్ను రప్పించిన నీ దేవుడు ఇదే అనిరి". వారెంత తొందరగా మర్చిపోయారో! కొండమీద మోషేకు ఇయ్యబడిన మొదటి ఆజ్ఞను, "నేను తప్ప వేరే దేవుడు నీకు ఉండకూడదు" అను ఆజ్ఞను వారు మర్చిపోకుంటే ఎంత బావుండునో! (నిర్గమ 20:3).

ఇదంతా ఈనాడు మనకెలా వర్తిస్తుంది యని మీరడుగ వచ్చు. గలతీ 5:19–21లో పౌలు ఇట్లు హెచ్చరిక చేసాడు : "శరీర కార్యములు స్పష్టమై యున్నవి; అవేవనగా, జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన మొదలైనవి. వీటిని గూర్చి నేను మునుపు చెప్పిన ప్రకారము ఇట్టివాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వంతంత్రించుకొనరని మీతో స్పష్టముగా చెప్పుచున్నాను". నేను విగ్రహాలకు మ్రొక్కను, గనుక ఇది నాకెలా వర్తిస్తుంది యని మరల మీరడుగవచ్చు. కొలస్స 3:5లో పౌలు ఇట్లు వ్రాసాడు : "కావున భూమి మీద నున్న మీ అవయవములను అనగా జారత్వమును, అపవిత్రతను, కామాతురతను, దురాశను, విగ్రహారాధనయైన ధనాపేక్షను చంపి వేయుడి".

## ఆస్తిపరుని విగ్రహం

యేసు ప్రభువు ఈ లోకంలో యున్నప్పుడు ఒక యౌవనస్థుడు వచ్చి, "నిత్య జీవము పొందుటకు నేను ఏ మంచి కార్యము చేయవలెనని ఆయనను అడిగెను" (మత్తయి 19:16). నీవు ఆజ్ఞలను గైకొనవలెనని క్రీస్తు అతనితో చెప్పగా ఆజ్ఞలు గైకొనుచున్నానని అతడు జవాబిచ్చాడు. "అందుకు యేసు – నీవు పరిపూర్ణుడగుటకు కోరిన యెడల,

పోయి నీ ఆస్తిని అమ్మి బీదలకిమ్ము, అప్పుడు పరలోకమందు నీకు ధనము కలుగును, నీవు వచ్చి నన్ను వెంబడింపుమని అతనితో చెప్పెను. అయితే ఆ యౌవనుడు మిగుల ఆస్తిగలవాడు గనుక ఆ మాట విని వ్యసనపడుచు వెళ్ళిపోయెను" (మత్తయి 19:21-22).



## దేవుని మెప్పుకోరాలి

దేవునికంటే ఘనమైనదిగా దేనిని ఎంచరాదని క్రీస్తు విపులంగా బోధించారు. "తండ్రినైనను తల్లినైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడుకాడు; కుమారునినైనను కుమార్తెనైనను నాకంటె ఎక్కువగా ప్రేమించువాడు నాకు పాత్రుడు కాడు" అని ఆయన హెచ్చరిక చేసారు (మత్తయి 10:37). దేవుని మెప్పుకంటే మనుష్యుల మెప్పును కోరిన వారిని గూర్చి యోహాను 12:42, 43లో మనం చదువుగలం : "అయినను అధికారులలో కూడ అనేకులు ఆయన యందు విశ్వాస ముంచిరి గాని, సమాజములో నుండి వెలివేయబడుదు మేమోయని పరిసయ్యులకు భయపడి వారు ఒప్పుకొనలేదు. వారు దేవుని మెప్పుకంటె మనుష్యుల మెప్పును ఎక్కువగా ఆపేక్షించిరి".

దీని నంతటి నుండి మనం గ్రహించ వలసింది యేమంటే, దేనికైనా దేవునికంటే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చిన యెడల మనం విగ్రహారాధన చేసినట్లగును. ఏలయనగా అది మనకొక విగ్రహమగును. అట్టి వాటిని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకొనరు. అయితే, "మీరు ఆయన రాజ్యమును నీతిని మొదట వెదకుడి" యని మన ప్రభువు చెప్పిన హెచ్చరికను జ్ఞాపకముంచు కొందము (మత్తయి 6:33). మనమట్లు చేసిన యెడల విగ్రహారాధన పాపము వలన అపరాధులము కాకుందము.

*- పాల్ కేంట్రల్*

# క్రైస్తవులు కాని కొందరు
## (SOME WHO ARE NOT CHRISTIANS)

*- J.C. Choate*



అనేకులు క్రైస్తవులమని చెప్పుకొందురు. అయితే ఆలాగున చెప్పుకొను వారందరు క్రైస్తవులు కారు. ఇది నీకు ఆశ్చర్యముగా యుండవచ్చును గాని ఇది నిజమే.

1. క్రైస్తవులమని చెప్పుకొను తల్లిదండ్రులకు ఒకడు పుట్టిన యెడల అతడు క్రైస్తవుడు కానేరడు. మానవమతములు కొన్నింటిలో ఒకడు జన్మముతోనే బౌద్ధుడని, హిందువుడని, ముస్లిముడని చెప్పబడునని నే నెరుగుదును. ఒక విధంగా చూచిన ఈ సంగతి కేథలిక్కులకు కూడా వర్తించుచున్నది. అయితే పవిత్రమైన క్రొత్త నిబంధన క్రైస్తవ్యములో ఇది వర్తించదు. క్రైస్తవ కుటుంబములో జన్మించిన మాత్రముననే ఎవడును క్రైస్తవుడు కానేరడు. ఒకడు క్రీస్తునందు విశ్వసించి ఆయనకు విధేయుడై, తిరిగి జన్మించుటద్వారా దేవుని కుటుంబములో ప్రవేశించినప్పుడే అతడు

నిజముగా క్రైస్తవుడని చెప్పుకొన వచ్చును (యోహాను 3:3-6).

2. పుట్టినప్పుడే ఎవడైనను చిలకరింపు పొందితే దానిని బట్టి అతడు క్రైస్తవుడు కానేరడు. మొదటిగా బాప్తిస్మము చిలకరింపు కాదుగాని అది నీటి సమాధి (కొలస్స 2:12; రోమా 6:3, 4; అపొ.కా. 8). రెండదిగా బాప్తిస్మము పొందుచున్న వాడు ముందు దేవుని వాక్యమును విని (రోమా 10:17), దానిని నమ్మి (రోమా 10:10), తన పాపముల విషయమై మారుమనస్సు పొంది (లూకా 13:3) యేసు దేవుని కుమారుడని ఒప్పుకొనిన మీదటనే బాప్తిస్మము పొందవలెను. బాప్తిస్మము పొందబోవుచున్న వానికొరకు ఈ క్రియలను మరియొకడు చేయలేడు. మూడవదిగా, చిన్నపిల్లలు బాధ్యత యుక్తవయస్సు వచ్చువరకు వారు అమాయకులే (మత్తయి 18:1-3). గనుక పుట్టినప్పుడే చిలకరింపు పొందినను, మరింకెప్పుడు చిలకరింపు పొందినను, పొందినయతడు క్రైస్తవుడు కానేరడు. క్రీస్తుకు లోబడినప్పుడే ఒకడు క్రైస్తవుడు కాగలడు. చిలకరింపు దేవుని ఆజ్ఞ కాదుగాని మానవ కల్పితమైనది.

3. క్రీస్తు దేవుని కుమారుడని ఎవరైనను నమ్ముచున్న యెడల ఆ నమ్మికనుబట్టి మాత్రమే వారు క్రైస్తవులు కానేరరు. క్రీస్తు దేవుని కుమారుడని మనము తప్పక నమ్మవలయును. అయితే యిది మాత్రమే చాలదు. నమ్మికయుంచిన మాత్రముననే ఒకడు క్రైస్తవుడు కానేరడు. అట్లయితే నిజానికి దయ్యములు కూడ క్రైస్తవులగును ఏలయనగా దయ్యములను నమ్మి వణుకుచున్నవని బైబిలు చెప్పుచున్నది (యాకోబు 2:19). ఒకడు క్రైస్తవుడు కావలెననిన అతడు క్రీస్తునందు విశ్వాసముంచవలెను. ఆ విశ్వాసమును బట్టి యేసు దేవుని కుమారుడని నమ్ముట మాత్రమేకాక, ఆయన బోధనలన్నిటికి లోబడ గల్గునట్టి విశ్వాసము అతడు కలిగియుండవలెను. (హెబ్రీ 5:8, 9:1 పేతురు 2:21). అంతేకాదు అతడు మరణపర్యంతము నమ్మకముగా యుండవలెను (ప్రకటన 2:10).


4. ఒకడు ఏమైనా డినామినేషన్‌కు చెందిన సంఘసభ్యుడైనంత మాత్రమున క్రైస్తవుడు కానేరడు. ఈనాడు అనేక సంఘములన్నవి గనుక క్రైస్తవులమని చెప్పుకొనువారనేకులు గలరు. అయితే వారు మోసపోయిరి. క్రీస్తు ననుసరించు వాడెవడును డినామినేషన్ సంఘసభ్యుడు కానేరడు. బైబిలు ఒక్కటి మాత్రమే క్రైస్తవులను చేయగలదు (అపొ.కా. 11:26). లేఖనములు మనలను వేరుపరచవు గాని క్రీస్తునందు మనలను ఏకము చేయును (1 కొరింథీ 1:10). గనుక ఎవడైనను మానవకల్పిత సంఘ సభ్యుడయిన యెడల అతడు క్రైస్తవుడు

కాడని యర్థము. అతడన్నిరకముల సాకులను, వాదనలను చేయవచ్చునుగాని, అతడు బైబిలు బోధించునట్టి నిజక్రైస్తవుడు కాదనునది యధార్థమై నిలుచును. అతడు నిజంగా క్రైస్తవుడయితే డినామినేషన్ సంఘములో యుండక నిజంగా క్రీస్తు సంఘసభ్యుడై క్రైస్తవునిగా మాత్రమే యుండును (అపొ.కా. 2:47; 1 పేతురు 4:16). బైబిలును బాగుగా చదివి నీవే గమనించుము.

5. క్రైస్తవుడని చెప్పుకొనునంత మాత్రముననే ఎవడును క్రైస్తవుడు కానేరడు. ఈ లోకములో అనేకులు అనేకరకమైన ఆరోపణలను చేసికొనవచ్చును. అయితే వాటిని నిరూపించిన యెడల వారు అబద్ధికులు, మోసగాండ్రు అగుదురు. ఇది యిట్లుండగా అనేకులు క్రైస్తవులమని సులభముగా చెబుతూ యుంటారు. ఆలాగున చెప్పుకొనుచుండువారు క్రైస్తవులే యని చాలామంది కూడ భావించెదరు, అది అట్లుకాదు. ఒకడు దేవుని వాక్యము మూలముగను, తన జీవితమూలముగను క్రైస్తవుడయినట్లు నిరూపించలేనియెడల అతడెన్ని ఆరోపణలు చేసికొనుచున్నను క్రైస్తవుడు కానేరడు (మత్తయి 7:21-23).

నీ స్థితిని నీవే పరీక్షించుకొనుమని నీకు మనవి చేయుచున్నాను. నీవు క్రైస్తవుడవా? నీవు బైబిలు బోధనల ప్రకారము ఉన్న వాని? దానిని ఋజువు పర్చగలవా? నీవు ప్రభువునకు లోబడితివా? నీవు ఆయన యెడల నమ్మకముగా నున్నావా? లేనియెడల నీవు ఆయనయందు విశ్వసించి, పాపముల విషయమై మారుమనస్సు పొంది, క్రీస్తు దేవుని కుమారుడని ఒప్పుకొని నీ పాపక్షమాపణ కొరకు బాప్తిస్మము పొందుటద్వారా క్రైస్తవుడవుకమ్ము( మార్కు 16:15,16; అపొ.కా. 2:47). అప్పుడు నీవు క్రైస్తవుడవు మాత్రమే కాగలవు (అపొ.కా. 11:26). నీవు నమ్మకముగా నున్నయెడల నిత్యరక్షణ నీదగును (రోమా 6:23; యోహాను 14:1-3).

– జె.సి. ఛోట్



# ఇది నీకు తెలుసా?

## (DO YOU KNOW THIS?)

*- Mary Ann Davis*

నీకు తెలుసో లేదో గాని పేదవానిగా నుండుట చాల మంచిది. నీవు ఐశ్వర్యవంతుడవా? కొన్నిటిలో నీవు ధనవంతుడవు కావచ్చును. నీవు పుష్టిగా శరీరారోగ్యము గలిగియుండినను అనేక మందిచే గౌరవింపబడుచుండినను నీవు ధనవంతుడవని చెప్పవచ్చును. నివసించుటకు చక్కటి యిల్లు, తినుటకు కావలసినంత ఆహారము సమృద్ధిగా వుండిననూ నిన్ను ధనవంతుడనే పిలువ వచ్చును.

అధిక ధనము కలిగియుండుట లేక భాగ్యవంతునిగా యుండుట మంచిదని నీవనుకొనుచున్నావా? అట్లనుకొనుట సహజమే! అయితే ఇది చాల అనర్థాలకు సమస్యలకు దారితీయునని బైబిలు చెప్పుచున్నది. ముఖ్యముగా మత్తయి 19:24లో "ధనవంతుడు పరలోక రాజ్యములో ప్రవేశించుట కంటె సూది బెజ్జములో ఒంటె దూరుట సులభమని" యేసు చెప్పెను. అనగా ధనవంతుడు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో కష్టమని ఒక్కోసారి అసాధ్యమని కూడ అర్థమిచ్చుచున్నది గదా! ఇదే సందేహమును శిష్యులు క్రీస్తును ఆశ్చర్యముతో అడిగినట్లు ఈ క్రింది వచనములో చదువగలము (19:25). "ఆలాగయితే ఎవడు రక్షణ పొందగలడని?..." (మత్తయి 19:25).

అయితే యేసుక్రీస్తు దానికి జవాబుగా 26వ వచనములో ఈ విధముగా చెప్పెను : "ఇది మనుష్యులకు అసాధ్యమే గాని దేవునికి సమస్తమును సాధ్యమని చెప్పెను". అయితే దేవునియందు విశ్వాసముతో ఆయనపై భారముంచినట్లయితే నీకు అసాధ్యమయినది ఏదీ ఉండదని అర్థమగుచున్నది. మార్కు 10:24లో యేసుక్రీస్తు యిట్లు చెప్పెను : "తమ ఆస్థియందు నమ్మకముంచువారు దేవుని రాజ్యములో ప్రవేశించుట ఎంతో దుర్లభము".

ధనవంతుడై యుండుట చాల హానికరమని, చెడ్డదని, కష్టతరమైనదని బైబిలు గ్రంథము చాల స్పష్టముగా చెప్పుచున్నది. నీకు భోగభాగ్యములు లేకున్న విచారింపకుము. దేవునియందు విశ్వాసముంచుము, మంచి వాటిని గూర్చి యోచించి సమకూర్చుకొనుము. పరలోకమందు నీ ధనసమధికము చేసుకొనుము.

**- మేరి ఎన్ డేవిస్**

# మీరు ఎవరి సంబంధులు?


| | | |
|---|---|---|
| ఆత్మ సంబంధులు | - | 1 కొరి 2 : 15, 3:1 |
| క్రీస్తు సంబంధులు | - | గలతీ 3:29, 5:24 |
| దేవుని సంబంధులు | - | 1 యోహాను 4:6 |
| వాగ్దాన సంబంధులు | - | రోమా 9:8 |
| వెలుగు సంబంధులు | - | 1 థెస్స 5:5 |
| పగటి సంబంధులు | - | 1 థెస్స 5:5 |
| శరీర సంబంధులు | - | 1 కొరింధి 3:3 |
| ప్రకృతి సంబంధులు | - | 1 కొరింధి 3:4 |
| లోక సంబంధులు | - | యోహాను 15:19 |
| అపవాది సంబంధులు | - | యోహాను 8:44 |
| దేహ సంబంధులు | - | రోమా 9:3 |
| ధర్మశాస్త్ర సంబంధులు | - | రోమా 4:14, గలతీ 5:10 |
| ఇశ్రాయేలు సంబంధులు | - | రోమా 9:6 |
| సున్నతి సంబంధులు | - | తీతు 1:10 |

మీరు బైబిలు చదువుచున్నారా? అది నమ్ముచున్నారా? అయితే మీరు దేని సంబంధులు? ఇట్లు వివిధ సంబంధులు ఉన్నారని బైబిలు చెప్పుచున్నందున అది ఇప్పటికి నిజమే.

# నీవు వినుచున్నావా?

## (ARE YOU LISTENING?)

*- Bill Williams*



నీవు హాజరైన బైబిలు తరగతులు ఎన్ని? వినిన ప్రసంగాలు ఎన్ని? వాటి నుండి ఏమైనా నేర్చుకొన్నావా? 2 పేతురు 3:18లో చెప్పబడినట్లు మన ప్రభువైన యేసు కృపయందును జ్ఞానమందును నీవు పెరుగుచున్నావా? ఇదొక గొప్ప సవాలు! నీవు వినేది గ్రహించుకొనే లాగున దిగువ సంగతులను దయచేసి గమనించుము.

## నీ వేలాగు వినుచున్నావో

### గమనించుము

యేసు క్రీస్తు విత్తువాని ఉపమానము చెప్పిన తరువాత "మీరేలాగు వినుచున్నారో జాగ్రత్తగా చూచుకొనుడి" యని చెప్పారు (లూకా 8:18). మనమెట్లు వినుచున్నామో దానిపై మనం ఏరకమైన నేలయో నిర్ధారించ వచ్చును. ఎజ్రాయను శాస్త్రి మోషే ధర్మ శాస్త్రమును చదువుటకు మొదలిడగా ఇశ్రాయేలీయులందరు లేచి నిలువబడిరి

(నెహెమ్యా 8:5). ఆ రీతిగా వారు ఏకాభిప్రాయమును, దేవుని యెడల తమ భక్తిని ప్రదర్శించిరి. మనం కూడా ఈ లోకసంగతులను ఒక ప్రక్కన పెట్టి దేవుని వాక్యం కోసం వినుటయందు ఏకాగ్రత కలిగియుండాలి.

## సహృదయం కలిగి వినాలి

థెస్సలోనికయులు వారికి దేవుని వాక్యం బోధింపబడగా అపొస్తలులు చెప్పు దానిని దేవుని వాక్యం వలెనే అంగీకరించి నందున పౌలు వారిని అభినందించాడు (1 థెస్స 2:13). యిది బోధకులకు కూడ ఒక సవాలే. సమయమందును అసమయ మందును వారు వాక్యాన్ని ప్రకటించాలి. వాక్యమును బట్టి ఖండించాలి. తప్పు దిద్దాలి. నీతియందు శిక్ష చేయాలి (2 తిమో 4:2). అట్లు జరిగినప్పుడు వినేవాడు దేవుని వాక్యమని దానిని వినాలి. బెరెయవారు ఒక మంచిమాదిరి. వారు వాక్యాన్ని శ్రద్ధాసక్తులతో విన్నారని అపొ.కా. 17:11 చెప్పుచున్నది.

## విశ్లేషించే మనస్సుతో వినాలి

బెరెయవారు పౌలు చెప్పుచున్న మాటలు ఆలాగున ఉన్నవో లేవోయని లేఖనములను పరిశోధించుచు వచ్చిరి యని అపొ.కా. 17:11 చెప్పుచున్నది. గనుక నీవు కూడ పరీక్షించు. నోట్సు వ్రాసుకో. యింటికి వెళ్లి బైబిలులో ఆలాగున ఉన్నదో లేదో పరీక్షించు. వచనాలను చూడు. అలాచేయుటలో రెండు సాధించవచ్చు. మొదటిగా ఆ వచనములో అట్లున్నదో లేదో తెలిసికోవచ్చు. రెండు, దేవుని వాక్య పఠనము వలన నీ విశ్వాసము బలపరచబడ్తాది.

## విధేయత స్వభావంతో వినాలి

దేవుని వాక్యసత్యాన్ని నీ జీవితంలో అలవర్చుకొనుటకు సిద్ధపడు. దైవలేఖనము దైవావేశము వలన కలిగి తప్పు దిద్దుటకును, ఖండించుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది. నీవు వాక్యమును వినిత తరువాత నిన్ను నీవే పరిక్షించుకోవాలి.

## నిత్యత్వాన్ని గుర్తుంచుకొని వినాలి

మనం ఎల్లప్పుడు నిత్య జీవితాన్ని మనసు నందుంచుకొనాలి. రాబోవు వాటిని గూర్చి ఏలాగు సిద్ధపడాలో దేవుని వాక్యం మనకు చెబుతున్నది. ఆయన వాక్యము వలననే మనకు తీర్పు జరుగును (యోహాను 12:48). అందువలన మన నిత్య జీవితాన్ని గూర్చి ఎల్లవేళల జాగ్రత్తగా యుండాలి!

*- బిల్ విలియమ్స్*



సంక్షిప్త ప్రసంగము :

# విధవరాలి కానుక

## (WIDOW'S MITE)

- E.W. Clevenger

**పరిచయము :**

1. బైబిలులో పేర్కొనబడిన విధవరాండ్ర పరిశోధన ఆసక్తిగా యుండును సారెపతు (1 రాజులు 17:8-24) అన్న లూకా 2:36-38; నాయీను (లూకా 7:1-15); గ్రీకు భాష మాట్లాడు వారు (అ.కా. 6:1-6); తొందర పెట్టు విధవరాలు (లూకా 18:1-8); అనాధులు (1 తిమోతి 5:8).

2. ఈమె ఒక బీదవిధవరాలు. రెండు మాటలు గలవు. "PTOCHOS" ఏమి లేనిది; "PENES" సరిపోని సంపాదన కలది. ఇందు PTOCHOS అను పదము వాడబడినది.

3. ఈ పాఠము జరిగిన సమయము: క్రీస్తు మరణమునకు ముందు మంగళ వారము నాడు యేసు దేవాలయములో రూకలు మార్చువారి యెదుట స్త్రీల ఆవరణలో జరిగినది. అక్కడ కానుకలకొరకు 13 పెట్టెలు కలవు. అందులో నాలుగు పెట్టెలు తమకు తావే ఇచ్చు కానుకల పెట్టెలుగా సూచించబడినవి.

4. విధవరాలి రెండు కాసులు చాలా తప్పుగా అర్ధము చేసి కొనబడినది, తప్పుగా వర్తింపజేయబడినది.

**ముఖ్యాంశములు :**

**1. క్రీస్తు మన అర్పణలను చూస్తున్నారు.**

**ఎ. దేవుడు క్రీస్తు సర్వాంతర్యాములు మనము చేయు ప్రతీవని వారు చూచుచున్నారు.**

1. కీర్తనలు 139:7-10; 1 పేతురు 3:12. మన ఆరాధనకును యిచ్చుటకును వర్తించును.

2. మన కానుకలను సహోదరుల నుండి దాచవచ్చును. ప్రభుత్వము వారికి కనబడకుండ కూడా దాచవచ్చును. కాని క్రీస్తుకు కనబడకుండ దాచలేము.

3. దేవుడు కొర్నేలి దాతృత్వమును చూచినాడు (అ.కా. 10:2). అననీయ సప్పీరాల దురాశకూడ ఆయన చూచినాడు (అ.కా. 5:11).

**బి. మన యిచ్చుటను గురించి ప్రభువు ఏమి చూస్తున్నారు?**

1. మనమిచ్చు సొమ్మును ఆయన

చూచును, మన మిచ్చిన ప్రతిపైసా ఆయనకు తెలియును.

(ఎ) క్రీస్తు ధనికులు యిచ్చిన పెద్ద కానుకలను విధవరాలు యిచ్చిన రెండు కాసులను చూచెను.

(బి) యిచ్చిన కానుకలు అలవాటు ప్రకారము గాను, సమృద్ధిలో నుండియును లేక త్యాగముతోను యిచ్చినవై యున్నవి.

2. ఆయన హృదయం వైఖరిని చూస్తున్నాడు. అపొ.కా. 1:24; యోహాను 2:24

(ఎ) మనుష్యులు చూచుటకొరకు యియ్యబడినవి ఆయనకు తెలియును. మత్తయి 6:2-4.

(బి) యిచ్చిన కానుకలు ఆలవాటు ప్రకారము గాను, సమృద్ధిలో నుండియును లేక త్యాగముతోను ఇచ్చినవై యున్నవి.

2. ఆయన హృదయంవైఖరిని చూస్తున్నాడు. అపొ.కా. 1:24; యోహాను 2:24.

(ఎ) మనుష్యులు చూచుటకొరకు యియ్యబడినవి ఆయనకు తెలియును. మత్తయి 6:2-4.

(బి) తమపైనున్న వత్తిడిని తప్పించుకొనుటకు ఈయబడినవి ఆయనకు తెలియును, 11 కొరింథీ 9:7.

(సి) దేవుని యెడలను, మనుష్యుల యెడలను ప్రేమను వ్యక్తపరచుట కిచ్చినవి ఆయనకు తెలియును. పేద విధవరాలి కానుక.

**సి. మనం యిచ్చుటను దేవుడు చూచుటకు కారణములు.**

1. మనపై వేగు చూచుటకు కాదు. నిందించుటకు కాదు. ఆయన సమ్మతి తెలియజేయుటకు.

2. సంపన్నత నధికము చేసుకొనుటకు కాదు. కీర్తనలు 24:1

3. ఇవి ఎందుకనగా యిచ్చుట మనకు ధన్యత. ఆయన మనయందు శ్రద్ధ కలిగియున్నారు.

## 2. క్రీస్తు మన యిచ్చుటకు విలువ కట్టుచున్నారు.

**ఎ. ఆయన మన కానుకలను పర్యవేక్షించుటలో వాటి విలువను అంచనా వేస్తున్నారు.**

1. కానుకలు యిచ్చు వారిలోను వారి కానుకలలోను తారతమ్యములున్నవని ఆయన గుర్తించినారు. ధనికులు - పేదవారు : పైసలు - లక్షలకొద్ది ధనము : ఎక్కువ - తక్కువ : లేమి - కలిమి : సంపూర్ణముగా - కొద్దిగా.

2. కొన్ని కానుకలు మిగతా

కానుకలకంటే మంచివి అని ఆయన గుర్తించెను. విధవరాలి కానుక తతిమ్మా వాటికంటె శ్రేష్ఠమైనది.

**బి. ప్రభువు ఆయన బిడ్డల కానుకలకు విలువను కడుతున్నారు.**

1. కయీను - హేబెలు. ఆది 4:1-5; హెబ్రీ 11:4.

2. ఆమోసు కాలములోని యూదులు. ఆమోసు 5:21.

3. మలాకీ కాలములోని యూదులు. మలాకీ 1:7.

**సి. కానుక విలువ కట్టుట**

1. ఇవి ఆధారములు కావు :

(ఎ) మనమిచ్చు కానుకలు సద్వినియోగపరచబడుట, శాస్త్రులు, పరిసయ్యులు చందా డబ్బును దుర్వినియోగ పర్చెడి వారు- (మార్కు 12:40). పెద్దలు కొన్నిసార్లు చందా ధనమును సద్వినియోగ పర్చలేక పోవచ్చును. కాని మనము యివ్వకపోవుటకు యిది కారణము కాకూడదు.

(బి) కానుక యొక్క విలువ, ఒక పైస అది ఎక్కువ కాదు.

2. విలువ కట్టుటకు ఆధారములు :

**(ఎ) ఉద్దేశము :** నిష్కపటమై యుండవలెను (11 కొరింథి 8:8). దేవుని యెడలను మనుష్యుల యెడలను ప్రేమ.

**(బి) ఇవ్వబడిన విధము :** ఇష్టముతోను సంతోషముతోను ఈయలెను 11 కొరింథీ 9:7.

**(సి) కొలత :** ఆది ధారళముగా (రోమా 12:8) త్యాగముతో కూడినదై యుండవలెను.

3. ఇచ్చిన ధనముకన్న యిచ్చువాని శక్తి దేవునికి ముఖ్యము. చిన్న బహుమానమే దేవుని దృష్టిలో ఎక్కువ విలువ కలిగి యుండును. మత్తయి 10:43 (చిన్న పాత్రతో నీరు).

**3) మన ఇస్తే దేవుడు ప్రతి ఫలమిచ్చును.**

**ఎ) మన యిచ్చుటలో దేవుడు, క్రీస్తు కదలింపబడుదురు.**

1. మంచివి, చెడ్డవియునైన మన కార్యములు పరలోకమును కదలించును - లూకా 15:7; ఎఫెసీ 4:30.

2. ఎందుచేత మన యిచ్చుట దేవుని కదలించును?

(ఎ) ఇది మన హృదయమునకు సూచికగా యున్నది. మత్తయి 6:21.

(బి) ఇది మన కృతజ్ఞతను లేక మన కృతఘ్నుతను తెలియ జేయును. కృతజ్ఞులు అర్పణలర్పించుదురు.

(సి) దేవుని ఎంతమట్టుకు అంచనా వేస్తిమో తెలియజేస్తుంది. మనము యెక్కువగా యిచ్చిన ఆయనను ఎక్కువగా ప్రేమించుట

తెలియజేయుచున్నది.

3. మన యిచ్చుటలు ప్రభువును రెండు విధములుగా కదలించును. సంతోషించుట - దుఃఖించుట; అంగీకరించుట - తృణీకరించుట; ఆశీర్వదించుట - నాశన మొనర్చుట.

**బి. మన యిచ్చుటలు మనలను నాశనము చేయును.**

1. యిచ్చుట కయీనుకు, యూదులకు, అననీయకు దుఃఖమును, నాశనమును కలుగజేసెను.

2. ధనము యెడల నున్న తప్పుడు ఉద్దేశము వీరి నాశనమునకు హేతువాయెను; ఆకాను, నాబాలు ఇస్కరి యోతుయూదా, గారడీవాడైన సీమోను, లవొదికయవారు.

**సి. మన యిచ్చుట మనలను అనేక విధములుగ ఆశీర్వదించును.**

1. అంగీకారమైన అర్పణలకు ప్రతిఫలముగా దేవుడు అభినందనలు. ప్రేమ ఆశీర్వాదములు కురిపించును.

2. ఇహలోక జీవితములోను, రాబోవు జీవితములోను ఆయన మనలను ఆశీర్వదించును. మత్తయి 6:33; మార్కు 10:29; మలాకీ 3:10.


**ముగింపు :**

1. పేద విధవ రాలిని ఆమె కానుక విషయములో పనికి మాలిన కానుకగాను, ముందు ఆలోచన లేకుండ చేసినట్లుగాను, కొందరు మందలించుదురు. రెండు కాసులలో ఒక కాసును ఉంచుకొనవలసినదందరు. యేసు ఆమెను మందలించక ఆమెను ఆశీర్వదించినాడు.

2. మరియం - అత్తరుబుడ్డి యుదంతము (యోహాను 12:1-8) ఈ పాఠమునే బోధించుచున్నది. ఆమె యొక్క ధారాళత విమర్శించబడినది గాని ప్రభువు ఆమెను దీవించెను.

3. మనలను మనమే ప్రభువుకు సమర్పించుకొనిన మన అర్పణలు అంగీకారమైన వగును. గొప్ప ధారాళత గురించియే మన హృదయవాంఛలును, దేవునికి చేయు ప్రార్థనలునై యుండవలెను.

***- యూజీన్ దబ్ల్యు. క్లెవెంజర్***



# "ఏ అధికారము వలన నీవు ఈ కార్యములు చేయుచున్నావు?"

**(By what authority dust Thou doeth these Things?)**

*- Leroy Brownlow*

**ఉపోద్ఘాతము :** యేసు ప్రభువు దేవాలయములో బోధించుచుండగా ప్రధాన యాజకులు, పెద్దలు ఆయనను ఈ ప్రశ్న అడిగిరి.

ఆయన దేవాలయ పనులలో మార్పులు తెచ్చుచున్నారు (మార్కు 21:12-13). మరియు బోధలో కూడ మార్పులు తెచ్చు చున్నారు (మత్తయి 5:38-45). ఒక యూదుని వలె ఆయనకు రాజకీయముగా గాని, మత పరంగా గాని యేమీ అధికారం లేదు. అందువలన వారి అనుమతి లేకుండా ఆ పనులు ఎందుకు ఆయన చేయుచున్నారో తెలిసికొనగోరారు.

యేసు చేసింది, చెప్పింది మానవాతీతమైన స్థావరం నుండి వచ్చినది. అది దైవాధికారము బడసినది (మత్త 17:5; 28:18; హెబ్రీ 1:1,2).

**అధికారము యొక్క ఆవశ్యకతను ఆ ప్రశ్న వక్కాణించుచున్నది :**

అధికారమును మనం గుర్తించకపోతే మానవ జీవనంలో ఎక్కడా సమైక్యత వుండదు. సజావుగా సాగదు. ఆర్థిక స్థాయిని గుర్తించకపోతే వ్యాపారము, వర్తకము బంద్ అయిపోతాయి. ప్రతివాడు తనకిష్టమొచ్చినట్లుగా డబ్బుకు విలువకడితే ఎట్లుంటాది? అలాగే తూనికలు, కొలమానముల విషయంలో మనకొకస్థాయి లేకపోతే గొప్ప గందరగోళం ఈ లోకంలో యుంటాది. ఒక అడుగుకు ఎన్ని అంగుళాలు? ఎన్ని అడుగులైతే ఒక గజము? ఒక పౌండులో ఎన్ని ఔన్సులు? ఒక టన్నులో ఎన్ని కేజీలు? అలాగే ప్రతివాడు తన వాచీలోని టైమే కరక్టను కొంటే ఇంకెంత గందరగోళం?

## సాంప్రదాయక పద్ధతులను అధికారముగా అంగీకరించెదమా?

'అవును' అని రోమన్ కేథలిక్కులంటారు. పాత క్రొత్త నిబంధనలలోని దేవుని వాక్యముతో సమానముగా నోటి ద్వారా చెప్పబడిన సాంప్రదాయ సంగతులను అంగీకరించాలని వారంటారు.

రికార్డు చేయబడని సంగతులనేక

ములను క్రీస్తు బోధించారని వారు చెబుతారు. యోహాను 21:25ను బట్టి వారట్లు చెబుతారు. అయితే అది ఆయన చేసిన బోధలను గాక, చేసిన క్రియలను గూర్చి చెబుతుంది. రోమన్ కేథలిక్కులు చేయు అదనపు బోధ అంతా మానవ పారం పర్యముల వలన కలిగింది. ఆ పారం పర్యములు దైవికమయితే అవి బైబిలులో ఎందుకు చేర్చబడలేదు? బైబిలు పరిపూర్ణ మార్గదర్శి కాకపోతే దేవుడు దానిని ఎందుకిచ్చారు? మనలను పరిపూర్ణంగా ఏదైనా నడిపించకపోతే, దాని ఆయన ఎందుకు యిచ్చినట్లు?

ఈ ఆరోపణలకు అనుగుణంగా కొందరు మత్తయి 28:20ని వాడుకొంటారు. క్రీస్తు మనతో యుంటానని అక్కడ ఆయన వాగ్దానం చేసారు. గాని మనం ఆయన మాటకు కలపాలనికాదు.

మనం చరిత్రలో వెనుకకు వెళ్లు కొలదీ మానవ పారంపర్యాచారము పవిత్రంగా యుండాలి. అయితే కేథలిక్కుల పారంపర్యములు విషయములో యిది సత్యం కాదు. ఉదాహరణకు సంవత్సరాల తరబడి మరియు ఆశ్చర్యంగా గర్భంలో పడడం, శరీరముతో పైకెత్తబడడం అనునవి కేథలిక్కులకు తెలియదు. అయితే యివి క్రొత్తగా ప్రవేశపెట్టబడిన సూత్రాలు. అట్టివి నమ్మదగిన పారంపర్యములు కావు. వాటికి దైవిక బలం యేమీలేదు.

## మన పితరుల మతాన్ని అధికారంగా అంగీకరించుదమా?

1. అనేకులు అట్టి దానిని అంగీకరించారు. తమ పూర్వీకులు కొన్ని శతాబ్దముల క్రితము పామరులైనను వారి మతాన్నే వెంబడించే వారున్నారు.

2. దీనివలన ఒక సమస్య ఉద్భవించును. ప్రతివ్యక్తి తన తరములను వెనుకకు వెళ్లిన అతడు 128 తరములను కలిగిన వాడగును. అయితే ఈ తరాలన్నిటిలో ఏకత్వము లేదు. మనపూర్వీకులను వెంబడిస్తే, ఈ 128 మందిలో ఎవరిని వెంబడించాలి?

3. పౌలు తన పితరులను కొంత మట్టుకు వెంబడించారు (గలతీ 1:14). గాని దానిలో మార్పు అవుసరమని గుర్తించాడు (ఫిలి 3:4-8; అపొ.కా. 9:1:18).

## కొందరు తమ భావాలనే అధికార పూర్వకంగా అంగీకరిస్తారు :

1. మనిషికీ, మనిషికీ వ్యక్తిగత భావాలు వేరుగా ఉంటాయి. ఒకే సంగతిని ఇద్దరు అనుభవించిరా, వారి భావాలు వేర్వేరుగా ఉంటాయి. ఉదా : ఇద్దరు మనుష్యులు మద్యం మస్తుగా సేవించారను కొందాం. అందులో ఒకడు దుఃఖవదనుడగును, రెండోవాడు సంతోషంగా యుండును.

2. మనం నమ్మేది సత్యమైనా

అసత్యమైనా మన భావాలు దానిపైనే ఆధారపడి యుంటాయి. యాకోబు తన కుమారుడైన యోసేపు మృతిజెందాడని నిజంగా నమ్మాడు (ఆది.కా. 37:26-36). యదార్థంగా దుఃఖించాడు.

**నీ మనసే మార్గదర్శిగా యుండనిమ్ము అనునది మరి కొందరి వాదన:**

1. అయితే ఒక వ్యక్తి యొక్క మనస్సాక్షే అధికారస్థావరంగా యుండనిస్తే లోకంలో ఎంతమంది జనులున్నారో అన్ని అధికార స్థావరములుంటాయి. యిది ఫిలిప్పీ 3:16ను ఉల్లంఘించును.

2. నిజమే అనాగరికులు చాల మట్టుకు మనస్సాక్షిగలవారేగాని, వారు మనస్ఫూర్తిగా తప్పు. వారు భక్తిపరులే గాని తప్పులో యున్న భక్తిపరులు.

3. పౌలు మనస్సాక్షిని బట్టియే దూషకుడు, హింసకుడును (1 తిమో 1:13; అపొ.కా. 26:9; 23:1). అయితే అతని మనస్సాక్షి తప్పును రైటుగాను, రైటును తప్పుగాను చిత్రీకరించలేదు.

**మెజారిటీ ఎట్లుంటే అదే రైటనే వారుంటారు :**

1. ఎక్కడ మెజారిటీ? ఆసియాలో బౌద్ధులు; ఆఫ్రికాలో ముస్లిములు, ఇండియాలో హిందువులు, ఇటలీలో కేథలిక్కులు.

2. ఒక గుంపును వెంబడించడాన్ని దేవుడు ఖండించారు (నిర్గ 23:2).

3. నోవహు కాలమందు మెజారిటీయే నశించారు (ఆది 6:5-13). తీర్పునాడు యిది కూడ వాస్తవం.

**బైబిలు ఒక్కటియే మనం ఆధారపడ తగిన అధికారం :**

1. అది మనలను ప్రతి సత్కార్యమునకు సంపూర్ణునిగా చేయును (2 తిమో 3:16-17).

2. అది మన వెలుగు స్థావరం (కీర్త 119:105).

3. తీర్పునాడు దేవుని వాక్యం మనలను కొలుస్తాది (యోహాను 12:48; ప్రక 20:12).

4. మోషే ధర్మ శాస్త్రముగాక, క్రీస్తు యొక్క నిబంధనయే మన అధికార స్థావరం (హెబ్రీ 8:6-10; కొల 2:14). "ఈ దినముల అంతమందు దేవుడు కుమారుని ద్వారా మాటలాడెను" (హెబ్రీ 1:1,2; మత్త 17:1-5).

*- లీరోయ్ బ్రౌన్లో*



# దేవుని కృప

## (The Grace of God)

*- Leon Barnes*



దేవుని కృప ఎంతో గొప్పది. ఆయన అందరి యెడల కృప కలిగి యున్నారు. నాకు తప్ప నా కంటే ఎంతో తక్కువ చేయుచున్న వారి యెడల ఆయన కృప ఎక్కువగా ఉన్నదని తలంచుట సహజము ఒక్కోసారి మన బలహీనతలు అత్యధికంగా కనబడ్తాయి. దేవుడు వాటిని క్షమించడని తలస్తాం.

అందువల్లనే కృప వర్తమానమును తరచు మనము వినవలెను. అనేకులు నిరాశతో జీవించుచున్న లోకంలో మనం వున్నాం. రక్షించబడి, క్షమించబడి తమ జీవితాన్ని నూతనంగా ఆరంభించు కోవచ్చునే తలంపు వారికి వింతగా అగుపడును.

## కృప అందరికీ

"సమస్త మనుష్యులకు రక్షణ కరమైన దేవుని కృప ప్రత్యక్షమాయెను" (తీతు 2:11). గాని అందరు రక్షింపబడరు. "ఇరుకు ద్వారమున ప్రవేశించుడి, నాశనమునకు పోవు ద్వారము వెడల్పును, ఆ దారి విశాలమునై యున్నది, దాని ద్వారా ప్రవేశించు వారు అనేకులు. జీవమునకు పోవు ద్వారము ఇరుకును ఆ దారి సంకుచితమునై యున్నది, దాని కనుగొను వారు కొందరే" (మత్త 7:13-14). కృప అందరికీ ప్రత్యక్ష మయ్యింది. అది రక్షణను అందరికీ సాధ్యపరచింది. అయితే దేవుడను గ్రహించు ఈ గొప్ప వరమును అందరు ఉపయోగించుకొనరు.

దేవుని మహోచిత కృపవలన క్రీస్తు అందరికొరకు మరణించెను గనుక కృప అందికీ లభించును (హెబ్రీ 2:9). పౌలు తిమోతికి వ్రాయుచు తాను పాపులలో

ప్రధానుడనని చెప్పుకొనెను. పూర్వము దూషకుడు, హింసకుడు క్రీస్తు నామమునకు కీడు తలపెట్టినవాడు. అయితే తన అపారమైన కృపను చూపుచు దేవుడు పౌలును రక్షించెను. మనుష్యులు తమ విపరీతమైన పాపములకు క్షమాపణ క్రీస్తు కృపవలన పొందగలరని దీనివలన వ్యక్త మగుచున్నది.

## రక్షింపబడినప్పుడు మనం మారాలి

కృప వలన రక్షింపబడడం అంటే ఏదో చవకబారు కృపయని బేషరతుగా లభించేదని తలంచవద్దు. పాపులందరు రక్షింపబడ వచ్చును. అయితే వారు తమ జీవితాలను మార్చుకొనకపోతే రక్షింపబడలేరు.

మనము భక్తిహీనతను ఇహలోక సంబంధమగు దురాశలను విసర్జించాలని కృప మనకు బోధించు చున్నది. కృప ద్వారా రక్షింపబడుట అంటే అర్ధరహితమగు దురాశలను విసర్జించి జీవించాలి. దేవుని సహాయము వలన మనం మారగలము. మనం మారాలని ఆయన కోరుచున్నారు.

మనం తప్పు చేయడం మానివేయుట మాత్రమే కాదు గాని మార్పుజెందిన జీవితాన్ని జీవించాలని కృప కోరుచున్నది. మనము స్వస్థ బుద్ధితోను, నీతితోను భక్తితోను బ్రదుకుచుండవలెనని కృప కోరుచున్నది.

## ఎదురు చూడడానికి కృప వీలు కలిగించును

క్రీస్తు యొక్క రాక కొరకు మనము భయముతో గాక సంతోషముతో ఎదురు చూడాలని దేవుడు కోరుచున్నాడు.

క్రీస్తు రాకడ శుభప్రదమైన నిరీక్షణ యని, మహాదేవుడును మన రక్షకుడునైన యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత కొరకు మనము ఎదురుచూచు చుండవలెనని పౌలు చెప్పాడు.

కృప యొక్క వీక్షణతో మన జీవితాలను మనమే చూచుకొనుట కష్టతరంగా యున్నది. ఆయన వచ్చినప్పుడు తీర్పు దృక్కోణంతో మనలను చూచి పరలోకమునకు అనర్హులమని ప్రకటిస్తాడేమోననే భయంతో వున్నాం. అయితే మనం పది లక్షల సంవత్సరాలు బ్రతికినా పరలోకానికి అర్హులం కాలేము. మనం ఎంత చేసినా మన నీతి క్రియలన్నీ మురికి గుడ్డలే. అయితే ఆయన మరల వచ్చినప్పుడు పవిత్రపరచు యేసు రక్తమును బట్టి, దేవుని కృప వలననే మనం రక్షింపబడుదుము, పరలోకం చేరుకొందుము.

అనుదినం ఆయనకు సన్నిహితంగా మనం జీవించుట ఆశ్చర్యం కాదా? ఆయన రాక కొరకు వీక్షిస్తు యోహానువలె "ప్రభువైన యేసూ రమ్ము" అని పలుక గలిగితే మంచిది కాదా? ఆయన రాకను మనం సంతోషంతో ఎదురు చూడాలని ఆయన కోరుచున్నారు.

## మనం ప్రత్యేకుల మని కృప యొక్క అర్థం

మనలను కొనడానికి క్రీస్తు తన్ను తాను

అప్పగించుకొన్నారు. ఆయన మనలను విమోచించారు. అంటే ఘోరమైన పాప బానినత్వం నుండి ఆయన మనల్ని విడిపించారు. ఇప్పుడు ఆయన కొరకు స్వతంత్రులుగా మనం జీవించ నెంచుకోవాలి. లేదా సాతాను సంకెళ్లను మరల తగిలించుకొని స్వేచ్ఛాయుతంగా వానికి దాసత్వము చేయాలి.

క్రీస్తు మనలను తన కోసరము పవిత్ర పరచుకొని తన సొత్తుగా చేసికొనుటకు తన్నుతానే మనకొరకు అర్పించుకొనెను. ఈ లోకమంతా దేవునికి చెందినదే. గాని ఒక ప్రత్యేక రీతిగా క్రైస్తవులు దేవునికి చెందినవారు. మనం ఆయన ప్రత్యేకమైన సొత్తు. అయితే మనలను ప్రత్యేక పరచునదేదో గమనించు : మనము సత్ క్రియల యందాసక్తి గలవారమై యుంటే ప్రత్యేకంగా యున్నవారమగుదుము. దేవుని యొక్క ప్రత్యేక ప్రజలం అనే తలంపు ఎంత గొప్పదో!

కృప యొక్క వర్తమానమును మించిన మనోహర వర్తమానం ఇంకోటి యుండదు. దాని ద్వారానే మనందరం రక్షింపబడుదుము. అయితే రక్షింపబడిన వారి నుండి యేమీ కోరనిదని కృపా మార్గమును గూర్చి పొరబడవద్దు. ఒక్కోసారి మన రక్షణలో కృప యొక్క పాత్రను అపార్థం చేసికొంటాము. అట్లు కారాదు.

**- లియోన్ బార్న్స్**

"యెహోవా దయాళుడు
ఆయనకు కృతజ్ఞతా స్తుతులు
చెల్లించుడి

దేవ దేవునికి కృతజ్ఞతాస్తుతులు
చెల్లించుడి ఆయన కృప
నిరంతరముండును.

ప్రభువుల ప్రభువునకు
కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి
ఆయన కృప నిరంతరముండును.

ఆయన ఒక్కడే
మహాశ్చర్యకార్యములు చేయువాడు
ఆయన కృప నిరంతరముండును.

తన జ్ఞానముచేత ఆయన
ఆకాశమును కలుగజేసెను ఆయన
కృప నిరంతరముండును.

ఆయన భూమిని నీళ్లమీద
పరచినవాడు ఆయన కృప
నిరంతరముండును.

ఆయన గొప్ప జ్యోతులను
నిర్మించినవాడు ఆయన కృప
నిరంతరముండును.

పగటి నేలుటకు ఆయన
సూర్యుని చేసెను ఆయన కృప
నిరంతరముండును.

రాత్రి నేలుటకు ఆయన
చంద్రుని నక్షత్రములను చేసెను.
ఆయన కృప నిరంతరముండును."

(కీర్తన 136:1-9)

# సంఘమును ఎప్పుడు కించపరచవద్దు

**(Don't Ever Make Fun of the Church)**

*- J.C. Choate*

సంఘమును ఒక మానవ కల్పిత సంస్థగా, ప్రాధాన్యత లేని సంస్థగా చూచేవారు 'క్రైస్తవలోకంలో' నేడు అనేకులున్నారు. పరలోకానికి వెళ్లాలంటే దానిలో సభ్యులవనక్కర లేదని వారు చెబుతారు. నేడు అనేక మతశాఖల సంఘాలున్నాయి. గనుక అన్ని సంఘాలు మంచివేయని వారు చెబుతారు. ఈ మతశాఖలను సమర్థించుటకు గాను, వారు అవన్నీ కలసి బైబిలులో మనకు కనబడే సంఘంమవుతాయంటారు. మరికొందరు యోహాను సువార్త 15వ అధ్యాయములోనికి వెళ్లి క్రీస్తు ద్రాక్షవల్లియని వివిధ మతశాఖలన్నీ తీగెలని చెబుతారు.

అయితే విచారింపదగిన సంగతి యేమంటే కొందరు క్రీస్తు సంఘాన్ని కించపరుస్తారు, దాన్ని గూర్చి వేళాకోళం ఆడతారు, దానికేమీ ప్రాముఖ్యత లేనట్లు ప్రవర్తిస్తారు. ఒకేఒక్క సంఘమున్నదని, అది రక్షింపబడిన వారితో సమకూడినదని, పరలోకమునకు వెళ్లాలంటే ఒకడు దానిలో సభ్యుడై యుండాలని బోధించు వారిలో తప్పు పట్టుకొనుటకు చాల ప్రయత్నిస్తారు.

వివిధ మానవులనే స్థాపించబడిన వందలాది సంఘాలు నేడున్నాయి. వాటిలో చాలా సంఘాలు 200 సంవత్సరములు క్రితము ఆరంభింప బడినట్టివి. ఈ సంఘాలు కొన్ని వాటి సంస్థాపకుల పేరును ధరిస్తాయి. మరికొన్ని వారి ఆరాధన దినము యొక్క పేరును పెట్టుకొంటాయి. లేదా వారి విశ్వాసాచరణ పద్ధతి ప్రకారము అవి పిలువబడతాయి. వాటిలో సభ్యులగుటకు వివిధ షరతులుంటాయి. వారి ఆరాధన పలువిధాలుగా ఉంటాది; వారి కిష్టమొచ్చిన రీతిగా వారి బోధ ఉంటాది. ఆశ్చర్యమేమంటే యిదంతయు క్రీస్తు నామమున చేయుచున్నామని వారు చెబుతారు. ఒకరికొకరు పొసగని ఈ సిద్ధాంతాచరణ పద్ధతులను క్రీస్తు అంగీకరిస్తాడని వారనుకొంటారు.

క్రైస్తవలోకము ఈ విధముగా గజిబిజి అయిపోయి విభాగింపబడి యుండుట ఎంత విచారము! యిదంతయు ఆయన మార్గాన్ని హేళన చేయడం, ఆయన బోధను, త్యాగాన్ని కించపరచడంగాక మరేమవుతాది? అయితే

దేవుని మాటలకు కొంతకలపడమో, తీసవేయడమో, చేసిన వీరంతా నాశనమవుతారని గ్రహించేసరికి యిందులో నమ్మతగినది యేదీలేదు (ప్రక 22:18, 19). వారు నాశనమవుటయేగాక, వారి అబద్ధ బోధలవలనమోసగించబడిన వారందరు నాశనమవుతారు (మత్తయి 7:21-23).

క్రీస్తు సంఘమును ఎన్నడు దయచేసి హేళన చేయవద్దు. సంఘాన్ని కించపరచవద్దు. అది ప్రాముఖ్యము కాదని చెప్పవద్దు. బైబిలును చదువుము, దానిని ధ్యానించుము. సంఘమును గూర్చి తెలిసి కొనుము. సంఘము రక్షకుడుకాదు, నిజమే; గాని క్రీస్తు దాని రక్షకుడు. రక్షింపబడిన వారందరినీ ఆయనే దానితో చేర్చుకొంటాడు (ఎఫెసీ 5:23). సంఘాన్ని రక్షించేవాడు క్రీస్తు. అయితే రక్షింపబడాలంటే పరలోకానికి వెళ్లాలంటే మనము సంఘములో యుండాలి. నిజానికి నేను క్రీస్తు యొక్క ఏకైక సంఘాన్ని గూర్చి మాట్లాడు చున్నాను. బైబిలులో మనకు కనబడేది అదొక్కటే.

సంఘము ప్రాముఖ్యము కాదని చెప్పువానికి ఎంత ధైర్యము! ఎంత బుద్ధి హీనత! క్రీస్తు సంఘమును స్థాపించారు (మత్తయి 16:18). ప్రాముఖ్యత లేనిదానిని, అనవసరమైన దానిని ఆయన స్థాపించారా? సంఘము కొరకు క్రీస్తు సిలువలో చనిపోయారు (ఎఫెసీ 5:25). సంఘమును సంపాదించుట కొరకు ఆయన తన రక్తాన్ని చిందించాడు (అపొ.కా. 20:28). ఆయన మరణం వ్యర్థమా? అనవసరంగా ఆయన తన రక్తాన్ని చిందించారా? మిత్రులారా, ఆలోచించండి, బైబిలులో మనకు కనబడుసంఘము యొక్క శిరస్సు ఎవరో, అది ఎవరి పేరు ధరించాలో, అసలు క్రీస్తు ఎన్ని సంఘములను స్థాపించారో తెలిసికొనండి (కొలస్స 1:18; రోమా 16:16; ఎఫెసీ 4:4-6). ఈ సంగతులను గూర్చి నీవాలోచిస్తే సంఘము మానవ కల్పిత సంస్థ కాదని, అతి ప్రాముఖ్యమైనదనీ, పరలోకానికి వెళ్లడానికి దానిలో సభ్యులై యుండుట అత్యవసరమని నీవు గమనించగలవు.

మనము ప్రభువును, ఆయన మార్గమును, బోధను, సంఘాన్ని, నామాన్ని ప్రేమించాలి మరియు మన ఆత్మల రక్షణార్థము లేఖనములు బోధించే ప్రతి దానిని మనము గౌరవించాలి. మన రక్షణ, ఆరాధన, క్రైస్తవ జీవనము, నిత్యజీవ వాగ్దానములు మొదలగు వాటిని మనం తెలిసి కోవాలి; గౌరవించాలి. యివన్నీ తీవ్రమైన సంగతులే. ప్రభువు సంఘాన్ని, ఆయన బోధను కించపరచువారు ఒకానొక దినమందు కించపరచబడుదురు. అక్కడ హేళన కాదుగాని ఏడ్పును పండ్లు కొరకుటయును ఉండును.

– జె.సి. ఛోట్

# విశ్వాసము ద్వారా కృప

## (Grace Through Faith)

- *Ray Hawk*

నేను క్రీస్తు సంఘస్తుడను కాక ముందు ఒక స్త్రీ భర్తను సందర్శించాను. అతను క్రీస్తు సంఘ సభ్యుడు. అతను కేన్సర్ సోకి మరణించుటను సిద్ధంగా వున్నాడు. అతను మాట్లాడుతూ 'బోధకుడా! క్రీస్తు సంఘము బ్రతకడానికి మంచిది చావడానికి చెడ్డది' అన్నాడు. అతనే కాదు అనేక మంది అలాంటి సందిగ్ధా వస్థలోనే వున్నారు. విషయ మేంటంటే 'నేను పాపంలేని పరిపూర్ణ జీవితం జీవించనందున నేనెలా రక్షింపబడతాను' అని అంటారు.

ఇలా ఆలోచించేవారు పాతనిబంధనలోని రక్షణ ఉద్దేశంలో ఆలోచిస్తున్నారు. మోషే ధర్మశాస్త్రము పాపరహిత సంపూర్ణత్వాన్ని శాసిస్తోంది. పౌలు దానికి తగ్గట్లుగా జీవించుట సాధ్యము కాదని చెప్పాడు (రోమా 7:10,15). అలా పరిపూర్ణత కలిగిన వాడు యేసు తప్ప మరెవరూ లేరు. మనము జీవించగలిగిన పరిపూర్ణ స్థితికంటే తక్కువగా జీవించుట క్రొత్త నిబంధనా క్రైస్తవ్యపు ఆలోచన కాదు. మనం చేసిన మంచి పనులవల్ల కానీ ధర్మశాస్త్రము వల్లకానీ మనం రక్షింపబడలేము. గాని మీరు విశ్వాసము ద్వారా దేవుని కృప వల్ల రక్షింపబడి యున్నాము (ఎఫెసీ 2:8,9).

మోషే ధర్మశాస్త్రమును బట్టి కూడ తన నుండి వేరైన వారికి రక్షణలేదని దేవుడు చూపించారు. ఒకడు మొదటిసారి ఏదైనా పాపము చేసినా అతడు ఆజ్ఞలన్నిటిని మీరినట్లే. 'ఎవడైనను ధర్మశాస్త్ర మంతయూ గైకొని ఒక ఆజ్ఞ విషయములో తప్పిపోయిన ఎడల ఆజ్ఞలన్నిటి విషయములో అపరాధి యగును (యాకోబు 2:10).

ధర్మశాస్త్రము నందు దాని దాని క్రియల యందు దాని, ఎడ్ల యొక్కయు, మేకల యొక్కయు రక్తము పాపముల తీసివేసినట్లు నిదర్శనము లేదు (హెబ్రీ 10:1-4) (గలతీ 2:16). అయితే అబ్రహాము, ఇస్సాకు, యాకోబు, మోషే, దావీదు మున్నగు పితరులు ఎలా రక్షించబడ్డారు? కేవలం వారి విశ్వాసము దేవునికృప మాత్రమే. నీతిమంతుడు విశ్వాసమూలము గానే జీవించును (హబక్కూకు 2:4, రోమా 1:17, గలతీ 3:11, హెబ్రీ 10:38). కొందరు క్రొత్త నిబంధనలో కృప మాత్రమే చాలదని తలస్తారు. అది సరికాదు. 'నోవహు యెహోవా

దృష్టిలో కృప పొందిన వాడాయెను' (ఆది 6:8). పాతనిబంధనలో దేవుని కృప ద్వారా విశ్వాసములో జీవించిన వారు మంచి సాక్ష్యము పొందారు.అయితే దేవుడు మన కొరకు మరి శ్రేష్ఠమైన దానిని ముందుగా సిద్ధపరచెను (హెబ్రీ 11:39, 40). పురాతనము నుండి మోషే నియమించినట్లు విశ్వాసములో జీవించిన వారిని కూడ క్రీస్తు మనలో ఒకనిగా చేర్చుకొని యున్నాడు (ఎఫెసీ 1:10). ఒకడు పూర్వము ఏమి చేసి యున్నప్పటికీ అతడు క్రీస్తు సువార్తను విశ్వసించి తన గత పాపముల నిమిత్తము పశ్చాత్తాపపడి క్రీస్తు ప్రశస్థ నామమును ఒప్పుకొని క్రీస్తుతో కూడా పాతిపెట్టుబడ్డట్టు బాప్తిస్మం పొందితే దేవుడు వానిని రక్షిస్తాడు (మార్కు 16:15 అపొ.కా. 2:38, రోమా 10:9, 10 రోమా 6:3,4). విశ్వాసము ద్వారా రక్షణ అనగా ఇదే. క్రైస్తవులు పాపము లేకుండా జీవించినందున రక్షణపొందలేము. గాని వారు వెలుగులో నడచినందున రక్షణ పొందారు. ఆదాము నుండి క్రీస్తు వరకు మనుష్యులు దేవుని కృప, వారి విశ్వాసముల ద్వారానే రక్షింపబడ్డారు. క్రీస్తు శిలువ వేయుబడినప్పటి నుండి నేటివరకూ మానవులు విశ్వాసము ద్వారా దేవుని కృపవల్ల రక్షింపబడ్డారు. విశ్వాసము కలుగునని పౌలు చెప్పుచున్నాడు (రోమా 1:17). అబ్రహాము పాపరహితుడు కాకపోయినను 'దేవుని స్నేహితునిగా' పిలవబడ్డాడు (యాకోబు 2:23). పాపరహితుడు కాని అబ్రహాము రక్షింపబడినట్లుగానే మనము కూడా రక్షింపబడుటకు అర్హులము.


అయ్యో నేను అపవిత్రమైన పెదవులు గలవాడను. అపవిత్రమైన పెదవులుగల ప్రజల మధ్య నివసించుచున్నాడు. నేను నశించితిని (యెషయా 6:5) అని యెషయా విలపించినట్లు మనము కూడా మనమె లాంటి వారమని కాకుండా తన మహిమ ఘనతను బట్టి దేవుడు మనలను రక్షిస్తారు. మనం నశించిన వారము కాదు. మన నిరీక్షణ ఏమనగా మన విశ్వాసము ద్వారా ఆయన కృపమనలను రక్షించును. మనం దేవుని ప్రేమ, దయ, కృప పొందిన వారమైతే 1956లో మరణశయ్యపై ఉన్న వ్యక్తి యిచ్చిన స్టేట్‌మెంటును మనం ఇవ్వవలసిన అవసరం లేదు.

– రే హాక్



# క్రీస్తు రక్తము
## (The Blood of Christ)

*- Basil Overton*



'అందరూ పాపులే' (రోమా 3:23) అని బైబిల్ చెబుతోంది. శిశువులు, చిన్న బిడ్డలు తప్ప మిగతా అందరూ దేవునికి లెక్క అప్పగించవలసి ఉన్నది. మానసిక స్థితి సరిగా లేనివారు కూడా దేవునికి లెక్క అప్పగించవలసి వున్నది. పాపులు యేసు క్రీస్తు రక్తం వల్ల రక్షింపబడతారని కూడా బైబిల్ చెబుతుంది. ప్రతి ఒక్కరూ దీని భావం తెలుసుకోవలసి వుంది.

క్రీస్తు రక్తము అక్షయము, నిష్కళంకమైనది.

"పితృపారం పర్యమైన మీ వ్యర్థ ప్రవర్తనను విడిచిపెట్టునట్లుగా వెండి బంగారముల వంటి క్షయ వస్తువుల చేత మీరు విమోచింపబడలేదు గాని, అమూల్యమైన రక్తము చేత అనగా నిర్దోషమును, నిష్కళంకమునగు

గొర్రెపిల్లవంటి క్రీస్తు రక్తము చేత విమోచింపబడితిరని మీరెరుగుదురు గదా (1 పేతురు 1:18,19) అని క్రైస్తవులకు ఆత్మ ప్రబోధిస్తోంది.

క్రీస్తు రక్తము అక్షరార్ధంలో కల్మషము లేనిదని పేతురు ఉద్దేశం కాదు. కానీ రక్తము 'దేహమునకు ప్రాణము' (లేవీ 17:11). అని బైబిల్ ప్రబోధిస్తోంది. బైబిల్‌లో తరచుగా 'రక్తము అనే పదము 'ప్రాణము'నకు సంబంధించినదిగా ఉపయోగించబడింది (యోహేజ్కేలు 13:16-21, మత్తయి 27:4, 24,25 అపొ.కా. 5:28).

## క్రీస్తు రక్తపు అవసరత

క్రీస్తు రక్తము ఆయన పరిపూర్ణ మానత్వమునకు గుర్తుగా ఉన్నది (1 పేతురు 2:22-25). ఆయన రక్తము అందరిని పాపమునుండి ఎందుకు రక్షించుననగా ఆయనచే రక్షింపబడు వారందరికంటే ఆయన జీవితము ఉన్నతమైనది.

"నిత్యుడగు ఆత్మద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషిగా అర్పించుకొనిన క్రీస్తుయొక్క రక్తము నిర్జీవ క్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మనసాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధి చేయును" (హెబ్రీ 9:14). అని హెబ్రీ గ్రంధకర్త జంతువుల, క్రీస్తు రక్తములకు గల భేదమును తెలియ జేస్తున్నాడు.

ఒకప్పుడు తన పాపముల వల్ల దేవునికి దూరమైన వారు క్రీస్తు రక్తము ద్వారా దేవునికి దగ్గరైనారని పౌలు ఎఫెస్సీలోని సహోదరులకు తెలియపరిచాడు (ఎఫెసీ 2:12-13). క్రీస్తు రక్తము ద్వారా పాపక్షమాపణ మాత్రమే గాక విమోచన కూడా కలుగుతుందని (కొలస్స 1:14) పౌలు వివరించాడు.

క్రీస్తు రక్తము విలువైన దనడానికి ఎలాంటి సందేహము లేదు. మన పాపక్షమాపణ కొరకు క్రీస్తు తన రక్తము చిందించి మనకోసం మరణించారు. అయితే ఆ రక్తం ద్వారా శుద్ధీకరింప బడటానికి కొన్ని నియమాలు పాటించాలి. ఈ నియమాలు లేకపోతే అందరూ రక్షింపబడి ఉండేవారు. సర్వమానవాళి నిమిత్తం క్రీస్తు మరణించారని దేవుని వాక్యం చెబుతోంది (యోహాను 3:16, 1 యోహాను 2:22, హెబ్రీ 2:9).

## క్రీస్తు రక్తము ఎక్కడ రక్షిస్తుంది?

ఆయన ఆజ్ఞలకు శిరసావహిస్తే దేవుని కుమారుడైన క్రీస్తు మన కొరకు తన రక్తం చిందించి పొందిన మరణం మన పాపములకు ప్రాయశ్చిత్తముగా అనుభవించిన శ్రమలుగా దేవుడు అంగీకరించాడు. "మన అతిక్రమములను బట్టి అతడు గాయపరచబడెను. మన దోషములను బట్టి నలుగ గొట్టబడెను. మన సమాధానార్థమైన శిక్ష అతని మీద పడెను. అతడు పొందిన దెబ్బల చేత మనకు స్వస్థత కలుగుచున్నది" (యెషయా 53:5). యేసు

చిందించిన రక్తము వల్ల దేవుడు ఆయన చిత్తమును నెరవేర్చి విధేయత చూపువారి పాపములు క్షమించును (హెబ్రీ 5:8,9). అయితే రక్షించు శక్తి గల క్రీస్తు రక్తము పాపిని ఎక్కడకు చేరుస్తుంది?

క్రీస్తు రక్తం ద్వారా లభించే విమోచన క్రీస్తులోనే వున్నదని బైబిలు చెబుతుంది (ఎఫెసీ 1:7, కొలస్స 1:14). గనుక క్రీస్తులో లేకుండా ఏ ఒక్కడు క్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడడు. క్రీస్తు రక్తం మానవులను రక్షిస్తుందనే విషయంతోపాటు అది ఎక్కడ రక్షణనిస్తుందనేది, ఆ చోటకు చేరడం ఎలా అనే విషయాలను కూడా మనం స్పష్టంగా చెప్పాల్సివుంది. క్రీస్తులోనికి రావాలంటే క్రీస్తు రక్తం ఎక్కడ రక్షిస్తుందో తెలుసుకోవాలి. యేసు రక్షకుడని అతడు విశ్వసించాలి (యోహాను 8:24). అలా విశ్వసించినవాడు తన పాపాల విషయమై పశ్చాత్తాపపడాలి. అప్పుడు క్రీస్తులోనికి బాప్తిస్మం పొందాలి. అప్పుడు వారు క్రీస్తు రక్తం ద్వారా రక్షింపబడతారు.

మీరు మారుమనస్సుపొంది, పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరమును పొందుదురు (అపో.కా. 2:38). క్రీస్తు యేసులోనికి బాప్తిస్మము పొందిన మనమందరము ఆయన మరణము లోనికి బాప్తిస్మము పొందితిమని మీరెరుగరా! కాబట్టి తండ్రి మహిమ వలన క్రీస్తు మృతులలో నుండి ఏలాగు లేపబడెనో ఆలాగే మనము నూతన జీవము పొందినవారమై నడుచుకొనునట్లు మనము బాప్తిస్మము వలన మరణములో (పాలు పొందుటకై) ఆయనతో కూడా పాతిపెట్టబడితిమి (రోమా 6:34).

ఒకడు క్రీస్తు మరణములోనికి బాప్తిస్మము పొందేవరకూ క్రీస్తు మరణం వల్ల కలిగే లాభాన్ని పొందలేదు. అందుచేతనే ప్రజలను సువార్తకు లోబడవలసినదిగా మనం వారిని ఒప్పించవలసి వున్నది. మనము క్రీస్తులోనికి ఆయన మరణంలోనికి బాప్తిస్మం పొందాలి.


**– బేసిల్ ఓవర్టన్**



# రాజ్యము యొక్క విలువ

## (The value of the Kingdon)

*- Garry C. Hampton*




### దేవుని రాజ్యమును కనుగొనువారు గొప్ప విలువైన ముత్యమును కనుగొందురు

యేసు చెప్పిన దిగువ ఉపమానములు సూక్ష్మమైనవే అయినను శక్తివంతమైనవి. "పరలోక రాజ్యము పొలములో దాచబడిన ధనమును పోలి యున్నది. ఒక మనుష్యుడు దాని కనుగొని దాచిపెట్టి అది దొరికిన సంతోషముతో వెళ్లి తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమునుకొనును. మరియు పరలోక రాజ్యము మంచి ముత్యములను కొన వెదకుచున్న వర్తకుని పోలి యున్నది. అతడు అమూల్యమైన ముత్యమును కనుగొనిపోయి తనకు కలిగిన దంతయు అమ్మి దానిని కొనును" (మత్త 13:44-46).

### దాచబడిన ధనము మరియు అమూల్యమైన ముత్యము

మొదటి ఉపమానములో ఒక మనుష్యుడు పొలములో దాచబడిన ధనమును కనుగొన్నాడు. అతడు దానిని దాచిపెట్టి వెళ్లి తనకు కలిగిన దంతటితోను

ఆ పొలమునుకొన్నాడు. ఆ రీతిగా ఆ ధనాన్ని పొలాన్ని స్వాధీనం చేసుకొన్నాడు. పూర్వకాలంలో ప్రజలు తమ ధనాన్ని పొలములో రహస్యంగా దాచుకొనేవారు. ఆ ధనాన్ని దాచినవాడు చనిపోతే దాని ఆచూకీ ఎవరికీ తెలిసేదికాదు. ధనాన్ని భూమిలో పాతి పెట్టడం అనైతికం అని కొందరంటారు. గాని ఎడెర్షీమ్ అను గ్రంధకర్త "Life and Times of Jesus the Messiah" అను పుస్తకంలో ఈలాగు వ్రాసాడు : "అది యూదుల చట్ట ప్రకారమున్న చర్యయే. పొలమును కొన్నవానికి ఆ పొలములోపల యున్నదంతటిని అనుభవించుటకు హక్కున్నది".

రెండవ ఉపమానములో వర్తకుడొకడు అందమైన ముత్యముల కొరకు వెదకుచున్నాడు. అతడు అమూల్యమైన ముత్యమును కనుగొనినప్పుడు తనకున్న దంతటిని అమ్మి దానినికొన్నాడు. ధననిధిని పొలములో కనుగొన్నవాడు బహుశ అనుకోకుండగనే దానిని కొనినను, ఈ వర్తకుడైతే తనకు కావలసిన విలువైన ముత్యముల కొరకు వెదుకుచున్నాడు. సత్యం ఒక్కసారి అనుకోకుండగనే మనకు బయలు పడవచ్చు, లేదా దాన్ని వెదకి మనము కనుగొనవచ్చు. సమరయ స్త్రీ మొదటి సందర్భానికి ఉదాహరణగా యున్నది. ఐతియొపీయ ఘనుడు రెండవ దానికి ఉదాహరణగా యున్నాడు (యోహాను 4; అపొ.కా. 8). ఒకడు దాన్ని ఏలాగు కనుగొన్నాడో ముఖ్యంకాదు. కనుగొనిన తరువాత దాని శక్తిని గమనంచి తనకున్న దంతయు వెచ్చించి దానిని సంపాదించు కోవాలి.

### రాజ్యము యొక్క శ్రేష్ఠమైన విలువను బట్టి మనందరం త్యాగం చేయాలి

ఈలోక ధనం అంతటి కంటే దేవుని రాజ్యము విలువైనది. దానిని కొనడానికి యేసు చెల్లించిన మూల్యాన్ని బట్టి దాని విలువను కనుగొనవచ్చును. ఆయన తన స్వంత రక్తంతో దాన్ని కొన్నారు (అపొ.కా. 20:28). ఈ లోకధనం అంతటి కంటే ఒకని ఆత్మ ఎంత విలువైనదో అట్లే దేవుని రాజ్యం కూడాను (మత్తయి 16:24). రాజ్యము యొక్క అసలైన విలువను గ్రహించిన తరువాత ఒకడు దాన్ని కనుగొనుటయే తన జీవిత ముఖ్యోద్దేశముగ చేసుకోవాలి. "మొదట మీరు దేవుని రాజ్యమును ఆయన నీతిని వెదకుడి అప్పుడవన్నియు మీకు అనుగ్రహింప బడును" అని యేసు చెప్పెను (మత్తయి 6:33). దేవుడొక్కడినే మన యజమానిగా ఎంచుకోవాలని ప్రభువు బోధించారు. ఏలయనగా యజమానులు ఎక్కువైతే నమ్మకత్వము కుంటుబడును (24 వచనం).

ఒకడు రాజ్యము యొక్క నిజమైన విలువను గ్రహించిన తరువాత, దాన్ని సంపాదించుకొనడానికి ఎనలేని తృష్ణగొని యుండును. నిజానికి తన జీవితంలో

రాజ్యమును కలిగి యుండడానికి తనకున్న దంతటిని త్యాగం చేయును (మత్తయి 16:24-25). పౌలు తాను యూదులలో నిష్టగలవాడనని చెప్పుకొన్నాడు. అయినను క్రీస్తును సంపాదించు కొనుటకు అతడు అంతటిని నష్టముగా ఎంచుకొన్నాడు (ఫిలిప్పీ 3:7-8). రోమా లోని సహోదరులు ఉత్తమమును దేవునికి అనుకూలమునగు సజీవ యాగముగా తమ శరీరములను సమర్పించుకొనాలని అతడు హెచ్చరించాడు. అట్టి సేవ యుక్తమైనది (రోమా 12:1-2).

## రాజ్య సంపాదనలో ఆనందము

దాచబడిన ధనమును కనుగొనిన వాడు గొప్పగా స్పందించాడు. "అది దొరికిన సంతోషముతో వెళ్లి తనకు కలిగిన దంతయు అమ్మి ఆ పొలమును అతడు కొన్నాడు". క్రీస్తు రాజ్య పౌరుడుగా యుండుటకు పౌలు సమస్తాన్ని వదులుకొన్నాడని చూచాం. అయినను ఫిలిప్పీయులకు వ్రాస్తు, "ఎల్లప్పుడు ప్రభువు నందు ఆనందించుడి, మరల చెప్పుదును ఆనందించుడి" యని అతడు చెప్పగలిగాడు (ఫిలిప్పీ 4:4). కలిమియందును లేమి యందును కూడ సంతృప్తి కలిగి యుండుటకు అతడు నేర్చుకొన్నాడు. లేమిలో యున్నంత మాత్రాన పౌలు యొక్క ఆనందానికి కొరత లేదు. ఏలయనగా తనను బలపరచు క్రీస్తు నందే అతడు సమస్తము చేయగలిగెను (ఫిలిప్పీ 4:10-13). ఒకడు అమూల్యమైన దానిని కనుగొన్నప్పుడు, మిగతావన్నీ వదలి పెట్టగలడు.

ముత్యముల వర్తకుని ఉపమానంలో అతని సంతోష స్థావరాన్ని గూర్చి మనం ఆలోచించవచ్చును. అతడు ఏకాగ్రత గలవాడు. అతనికి కావలసిన విలువైన ముత్యం దొరికినప్పుడు దానికొరకు అన్నీ వదిలిపెట్టాడు (ఫిలిప్పీ 3:13-14 చూడుము). మనం కూడ గొప్ప సంతోషాన్ని పొందాలంటే, మనం పరలోకానందంపై ఏకాగ్రత కలిగి యుండాలి. ఐతియొపీయుని వలె దేవునికి లోబడుటకు దేనిని అభ్యంతరముగా ఎంచకూడదు. దేవునికి లోబడుట సంపూర్తికాగానే అందరు సంతోషముతో తమత్రోవను వెళ్లవచ్చును!

*- గేరీ సి. హాంప్టన్*



# మార్పులేని సంఘము

## (The Changeless Church)

*- Douglas Harris*

సంఘములో వున్న అనేకులు మార్పు కావాలంటున్నారు. సంఘము నేటి కాలానికి అనుగుణంగా మార్పు జెందకపోతే అది మన్నడం కష్టమని వారంటారు. ఇట్టి భావం స్వయం విరుద్ధం. ఏలయనగా మానవుడు ఎల్లప్పుడు స్థిరమైన దానిని, మార్పులేని దానిని కోరుకొంటాడు. మార్పు లేని సంగతులలో క్రీస్తు సంఘమొకటి. దాని ప్రాముఖ్య లక్షణాలలో సంఘము మార్పు లేనిది. అది పనిచేయుట కుపకరించు పద్ధతులు మారవచ్చును గాని దాని దైవిక నిర్మాణములో ఏ విధమైన మార్పు కనబడదు.

## దైవావేశ అంశము

సంఘము మార్పులేనిదను అంశము దైవావేశముతో ముడివడి యున్నది. అది ఎన్నటికిని నాశనము గాక యుగయుగములు నిలుచునని దానియేలు ప్రవచించాడు (దానియేలు 2:44). హెబ్రీ పత్రిక లేఖకుడు ఆ పత్రికను చదువువారొక స్థిరమైన, నిశ్చలమైన రాజ్యమును పొంది యున్నారని తెలియజేసెను (హెబ్రీ 12:28). యిది క్రొత్త నిబంధన సంఘ నిర్మాణికుడైన మన ప్రభువు బోధకు సమన్వయించి యున్నది (మత్తయి 16:18).

## సంఘము ఏల మార్పు లేనిది?

1. **అది దేవుని నిత్య సంకల్పము యొక్క నెరవేర్పు** : ఎఫెసులో యున్న క్రీస్తు సంఘమునకు పౌలు ఇట్లు వ్రాసెను : "దేవుడు మన ప్రభువైన క్రీస్తు యేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున, పరలోకములో ప్రధానులకును, అధికారులకును సంఘము ద్వారా తన యొక్క నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియజేయబడవలెనని'' ఉద్దేశించెను (ఎఫెసీ 3:8-11). సంఘమును గూర్చి దేవుడు ఏదో ఒక దానిని బదులుగా తలంచలేదు. రాజ్యమునకు బదులుగా తలంచలేదు. రాజ్యమునకు బదులుగా ఆయన సంఘమును స్థాపించలేదు. నిజానికి రాజ్యము, సంఘము ఒక్కటేయని లేఖనములు బోధించు చున్నవి (మత్తయి 16:18, 19; కొలస్స 1:13). దేవుడు ఆదిలోనే సంఘమును సంకల్పించెను. దేవుడు సంకల్పించిన దానికి మార్పు యేమీ అక్కరలేదు. ఆయన ప్రయోగాలు చేసి ఒక ముగింపునకు రాలేదు. ఆయన దేనినైనా ఆరంభించకముందు అదెట్లు పని చేయునో ఎరుగును. సంఘ నిర్మాణికుడు దానిని పరిపూర్ణముగా నిర్మించెను గనుక అది మార్పు లేనిది.

**2. సంఘము యొక్క అవుసరతను కల్పించిన పాపము మార్పు లేనిది :** పాపపు అభ్యాసము నుండి రక్షింపబడిన వారిచే సంఘము సమకూడి యున్నది (అపొ.కా. 2:47;1 యోహాను 5:19). పాపి దేవుని యొద్దకు చేరే మార్గము సంఘమై యున్నది



(ఎఫెసీ 2:16-18; 3:12). పాపం వున్నంత కాలము సంఘము యొక్క అవుసరత యుండును. పాపులు రక్షింపబడుటకు ఒక మార్గముగా సంఘము నిర్మించబడి యున్నది. ఆ అవుసరం ఇంకా అలాగే యున్నది. అందులో మార్పులేదు.

**3. దాని ఉనికిని సాధ్యపరచిన రక్తము మార్పులేనిది :** సంఘము క్రీస్తు యొక్క ప్రశస్త రక్తముచే కొనబడినది (అపొ.కా. 20:28; 1 పేతురు 1:18,19). క్రీస్తు రక్తముచే కొనబడని సంఘముల ఆకారములో మార్పులు సంభవించును గాని ఆయన రక్తమువలె క్రీస్తు సంఘము కూడ మార్పులేనిది (హెబ్రీ 10:11,12,14).


**4. దాని శిరస్సైన క్రీస్తు మార్పు లేనివాడు :** సంఘమైన ఆయన శరీరమునకు క్రీస్తు శిరస్సయి యున్నాడు (ఎఫెసీ 1:22, 23; కొలస్స 1:18). "యేసుక్రీస్తు నిన్న నేడు ఒకటే రీతిగా యున్నాడు; అవును యుగ యుగములకును ఒక్కటే రీతిగా యుండును" (హెబ్రీ 13:8). క్రీస్తు సంఘమునకు శిరస్సు ఎవరని? ఎవరైనా అడిగితే, శతాబ్దముల తరబడి ఆ ప్రశ్నకున్న జవాబు ఒక్కటే - క్రీస్తు!! సంఘమునకున్న ఏకైక శిరస్సు క్రీస్తే. రెండు వేల సంవత్సరములకు పైగా ఆ శిరస్సులో మార్పులేదు. దేవునిచే నిర్మించబడిన సంఘమునకున్న శిరస్సు సజీవుడైన వాడు. ఆయన సమాధిలోనే యుండిపోక తిరిగి లేచి సజీవుడై యున్నవాడు. మిగతా మతాలకు క్రైస్తవ్యమునకు వున్న గొప్ప వ్యత్యాసము యిదే. మార్పులేని శిరస్సయిన క్రీస్తు సర్వాధికారము కలిగి యున్నాడు.

- డగ్లస్ హేరిస్

# సత్యము స్వాతంత్ర్యము

## (Truth and Freedom)

*- Cecil May Jr.*



"మీరు సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులునుగా చేయును" (యోహాను 8:32). పైన చెప్పబడిన మాటలు సర్వ సత్యములు. జీవితంలో అనేక విషయాల్లో స్వాతంత్ర్యానికి నిదర్శనములు.

రాజకీయముగా అది సత్యము. బాగా చదువుకొన్న, ఎరిగియున్న ప్రజలను బానిసలుగా చేయడం అసాధ్యం. నిరంకుశ శక్తులు వార్తాపత్రికలకు స్వేచ్ఛను నిరాకరిస్తారు. నిశితంగా పరీక్షిస్తారు. నిరంకుశ పాలకుల నిదర్శనం యిది.

అది ఆర్థిక విషయాల్లో సత్యం. తెలివి వుంటే స్వల్ప జీతాలిచ్చే ఉద్యోగాల నుండి స్వాతంత్ర్యము లభిస్తాది.

ఆత్మీయ విషయాల్లో యిది సత్యం.

యేసు పై చెప్పిన మాటలను ఈ సందర్భంలోనే చెప్పారు : ఆయన మాటలు విన్నవారు మేమెవనికి బానిసలు కామన్నారు. యేసు పాపము చేయు ప్రతి వాడును పాపమునకు దాసుడని చెప్పారు. తాను చేసిన పాపానికి క్షమాపణ నొందని వాడు, పాపము చేస్తూనే యుండేవాడు, పాపానికి నిజంగా దాసుడు (యోహాను 8:34-36).

పైన జెప్పిన సందర్భములన్నియు సత్యము; అవి మానవునికి వర్తిస్తాయి. గాని యేసు చెప్పిన ఆ మాటలలోని అసలైన భావమును ఎవరు పూర్తిగా తెలిసికొన లేకపోయారు. ఈ వచనము షరతుతో కూడిన ఒక వాగ్ధానమై యున్నది. ఒక షరతు, ఒక ప్రతిఫలం అందులో యున్నది.

షరతు : సత్యమును తెలిసికొనుడి. ప్రతిఫలం : స్వతంత్రులుగా యుండుడి. యిది అందరు అంగీకరించిన వాస్తవమే గాని అది అట్లులేదు. అంటే, ఈ వచనం షరతులతో కూడిన ఒక వాగ్దానం. ఒకే షరతు గాని మూడు ప్రతిఫలాలు. యేసు ఇట్లు చెప్పెను: "మీరు నా వాక్యంలో నిలిచిన వారైతే నిజముగా నాకు శిష్యులై యుండి సత్యమును గ్రహించెదరు; అప్పుడు సత్యము మిమ్మును స్వతంత్రులుగా చేయును."

షరతు : యేసు మాటల యందు నిలిచి యుండాలి.

ప్రతిఫలం : 1. ఆయన శిష్యులగుట

2. సత్యమును తెలిసికొనుట


3. స్వతంత్రులగుట

సత్యమును తెలిసికొనుటలో కలిగే లాభాన్ని గూర్చి గాక, సత్యమును తెలిసికొనుట యెట్లో యేసు బోధించారు. అది ఎక్కడ లభించునో బోధించారు.

తండ్రియైన దేవునికి ప్రార్థించుచు, "సత్యమునందు వారిని ప్రతిష్టచేయుము; నీ వాక్యమే సత్యమని" ఆయన పలికారు (యోహాను 17:17). సువార్త సత్యవాక్యమై యున్నది (ఎఫెసీ 1:13). మనం సత్యమునకు లోబడితే పరిశుదులమవుతాము (1 పేతురు 1:22).

ఆయన వాక్యమందు నిలిచి యుండుము. నీవాయన శిష్యుడవగుదువు. నీవు సత్యాన్ని తెలిసికొంటావు, స్వతంత్రుడవగుతావు.

**– సిసెల్ మే *Jr.***



# క్రీస్తు సృష్టింపబడెనా?

## (Was Christ Created?)

"ఆయన అదృశ్య దేవుడు స్వరూపియై సర్వ సృష్టికి ఆది సంభూతుడై యున్నాడు" (కొలస్స 1:15).

క్రీస్తు సృష్టింపబడిన వ్యక్తియని ఈ లేఖనము బోధించుటలేదు. ఆయన సృషింపబడిన వ్యక్తియని యెహోవా సాక్షులు అనే గుంపు తప్పుగా బోధిస్తారు. ఆది సంభూతుడు (First Born) అను మాట Protokos అను గ్రీకు పదమున కనువాదము. హోదాలో లేక స్థాయిలో (వరుసలో) ప్రధముడు లేక ముఖ్యుడు అని దాని భావము (It simply denotes that which is first in chief or rank). పాత నిబంధనలో ఇశ్రాయేలు రాజ్యమును గూర్చి చెబుతు "ఎఫ్రాయిము నా జ్యేష్ట కుమారుడు కాడా?" యని యెహోవా దేవుడు పలికెను (యిర్మియా 31:9) గాని నిజానికి యోసేపు కుమారుడైన ఎఫ్రాయిము మనష్షేకంటే చిన్నవాడు (ఆది.కా. 48:14). అయినను ఎఫ్రాయిము మనష్షే కంటే గొప్పవాడగును గనుక అతడు జ్యేష్ఠుడని పిలువబడెను (ఆది.కా. 48:19).

మెస్సీయను గూర్చి చెప్పబడిన కీర్తన 89:27లో యున్న ప్రవచనము కొలస్స 1:15కు మూలమైయున్నది. "కావున నేను అతని నా జ్యేష్ట కుమారునిగా చేయుదును, భూరాజులలో అత్యున్నతునిగా నుంచెదను" అని అక్కడ యున్నది. యూదులు తండ్రియైన దేవుని ఈ లోకానికంతటికి జ్యేష్టుడని సంబోధించేవారు. ఏలయనగా ఆయన సర్వసృష్టికి కారకుడు. అందువలన కొలస్స 1:15లో అపొ.పౌలు దేవత్వములో రెండో వ్యక్తి అయిన క్రీస్తును కూడ అట్లే వర్ణించుట జరిగినది. క్రీస్తు నిత్యుడు, సృజింపబడిన వ్యక్తికాదు (మీకా 5:2; యోహాను 1:1).

– వేయిన్ జేక్సన్



# Scientific Red Faces

As almost everyone knows, the earth is supposed to be almost 5 billion years old, while man has been around only some 3 or 4 million years. These estimates are pure speculation, based upon dating methods that are grounded in evolutionary assumptions. There is NO hard-core test that can determine the age of the earth. Most people believe this simply because they accept what is presented in the media.

Several years ago some scientists discovered human bones buried under thick deposits of mud in California. The bones were submitted to "competent" authorities who declared them to be about 75,000 years old. Unfortunately, however, as they dug deeper, they found an old United States Army button. Now, maybe the United States had an army 75,000 years ago - or just maybe the scientific dating methods are not all that reliable!

Recently an archaeological excavation team, led by professor Mitsuo Kawaga of Beppu University, discovered drawings on the wall of a cave on the Japanese island of Kyushu. The excited scientists announced that the drawings were from 10,000 to 30,000 years old. Alas, a lifelong resident of the area came forward to confess that he had often scribbled on the walls of the cave with charcoal when he was a boy. The "scientists" had only missed it by about 99.99%!

Why is it when "scientists" say that something is billions of years old, the average person believes it as if the object had a date carved upon it?

When Christians accept the dates which are a part of the evolutionary system, they are playing right into the hands of infidelity.

Wayne Jackson

# HEAR THE VOICE OF TRUTH ON RADIO SRILANKA

TELUGU : Sunday, Monday, Wednesday & Thursday,
**2:00 p.m. - 2.15 p.m.**

T.V. : Every Saturday 6:30 a.m. on Teja Channel.
Every Tuesday at 6:30 a.m. on MAA Channel.
Every Thursday at 7:00 a.m. on Vissa Channel.
Speakers: **Joshua Gootam & Ricky Gootam.**
P.O. Box. 80, **Kakinada-533 001.**

HINDI : Sunday 6:45 p.m. 7.00 p.m. and
Thursday, 6:45 p.m. 7.00 p.m.

Speaker: **Sunny David,**
P.O. Box 3815. New Delhi - 110049.

TAMIL : Monday, Tuesday, Wednesday, Thursday and
Friday 5:30 p.m. to 5:45 p.m.
Speaker: **P.R. Swamy.**
P.O. Box 8405, Bangalore - 560084.

MALAYALAM : Friday, 3.45 p.m. - 4.00 p.m.
Speaker: **P.K. Varghese,** P.O. Box 5540,
Thrivandrum - 695043 (Kerala).

Please write to these addresses for Bible correspondence courses,
Magazines, and other Christian literature in your language.

All of these Programmes are sponsored by

**Churches of Christ**